ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

10-1-2023 మంగళవారం సంపుటి : 28 సంచిక : 341, పేజీలు : 10+4 వెల : 6.50

లూథియానా పేలుడులో ఐదుగురిపై ఛార్జిషీటు

రూ. 32 వేల కోట్లతో అయోధ్య సమగ్రాభివృద్ధి 5లో

## ఎనిమిది నెలల్లో రానున్న ఎన్నికలు!



### తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చకు రావాలి

### 19న రానున్న ప్రధాని: బండి సంజయ్

**హైదరాబాద్, జనవరి 9 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు నిధులను మంజూరు చేస్తే ఆయా నిధులను తస్కరించారని బిజెపి రాష్ట్రఅధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. సోమవారం సాయంత్రం పార్టీ కేంద్ర కార్యాలయంలో హైదరాబాద్, రంగారెడ్డి ఉమ్మడి జిల్లాల నేతలో మోడి పర్యటన ఏర్పాట్లపై ప్రిపరేటరీ మీటింగ్‌ను ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బండి సంజయ్‌కుమార్‌తో పాటు పార్లమెంటరీ బోర్డు సభ్యులు డా.లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్యేలు ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్, చింతల రామచంద్రారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శులు డా.ప్రకాశ్‌రెడ్డి, ఉమారాణి, హైదరాబాద్ సెంట్రల్, రంగారెడ్డి జిల్లాల అధ్యక్షులు గౌతంరావు, బొక్కనర్సింహారెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ నిధుల విషయంలో సిఎం కెసిఆర్‌తో పాటు, సంబంధిత మంత్రి, అధికారులపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామి, కంపా, నిధులు సహా కేంద్రం తెలంగాణాకు ఇస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి తెలంగాణ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులిచ్చేందుకు సిద్దంగా ఉన్నప్పటికీ ≫2



## ప్రవాస భారతీయులే బ్రాండ్ అంబాసిడర్లు

### ప్రవాసీ భారతీయ దివస్ సమ్మేళనంలో ప్రధాని మోడీ

**ఇండోర్, జనవరి 9:** విదేశాల్లో ఉండే ప్రవాస భారతీయులు మనదేశ 'బ్రాండ్ అంబాసిడర్లు' అని ప్రధానమంత్రి నరేంద్రమోడీ సోమవారం అభివర్ణించారు. వచ్చే 25 యేళ్లలో మన దేశం 'అమృతకాల్'లోకిప్రవేశించే తరుణంలో వారు దేశ ప్రయాణంలో ముఖ్య భూమిక పోషిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరంలో 17వ ప్రవాసీ భారతీయ దివస్ సదస్సును ప్రారంభించిన తర్వాత ప్రధాని వారినుద్దేశించి మాట్లాడారు. విదేశీ గడ్డపై ఉన్న తమతమ ప్రాధాన్యాలను ≫2

## బిఆర్‌ఎస్ దూకుడు!

### 18న ఐదు లక్షల మందితో ఖమ్మంలో భారీ బహిరంగ సభ

### హాజరుకానున్న కేజ్రీవాల్,విజయన్, భగవంత్ మాన్, అఖిలేశ్‌లు

### మంత్రులు, ఖమ్మంజిల్లా నేతలతో ప్రగతి భవన్‌లో సిఎం కెసిఆర్ భేటీ



సోమవారం సిఎం కెసిఆర్‌ను కలుసుకొన్న ఖమ్మంజిల్లా నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి9:** టిఆర్‌ఎస్... బిఆర్‌ఎస్‌గా మారిన తర్వాత తొలిసారిగా ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహణకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈనెల 18న సిఎం కెసిఆర్ నగరంలో నూతన కలెక్టరేట్‌కు ప్రారంభోత్సవం చేయనున్నారు. ఆ తర్వాత కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసే బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ బహిరంగ సభకు ఢిల్లీ సిఎం కేజ్రీవాల్, పంజాబ్ సిఎం భగవంత్ మాన్, కేరళ సిఎం పినరయి విజయన్,ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఃలేశ్ యాదవ్, జనతాదళ్ ఎస్ కీలక నేత, కర్ణాటక మాజీ సిఎం కుమారస్వామిలను సిఎం కెసిఆర్ ఆహ్వానిస్తున్నట్లు సమాచారం. 5 లక్షల మందితో ఈ సభను విజయవంతం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మండలాలు, నియోజకవర్గాల వారీగా జన సమీకరణ చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు ఖమ్మం సభ నిర్వహణ బాధ్యతలను మంత్రి పువ్వాడ అజయ్‌తో పాటు మంత్రులు హరీశ్‌రావు,వేముల ప్రశాంత్‌రెడ్డిలకు అప్పగించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచే 3 లక్షలకు పైగా జనసమీకరణ చేయాలని సిఎం కెసిఆర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సభకు నల్లగొండ,మహబూబాబాద్‌తో పాటు ఏపీ బార్డర్ ప్రజలు రానున్నట్లు పార్టీ వర్గాలు భావిస్తున్నాయి, ఎమ్మెల్యేలకు, స్థానిక నేతలకు లక్ష్యాన్ని నిర్దేశించారు. సభ విజయం కోసం చేయాల్సిన ఏర్పాట్లపై సిఎం కెసిఆర్ ప్రగతి భవన్‌లో ఖమ్మం జిల్లా ప్రజాప్రతినిధులతో సోమవారం సాయంత్రం భేటీ నిర్వహించారు. సుమారు మూడు గంటల పాటు సమావేశం సాగింది. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యవహారం కూడా చర్చించినట్లు తెలిసింది. పొంగులేటి పార్టీ వీడినా నియోజకవర్గంలో క్యాడర్ చేజారకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యేలకు కెసిఆర్ సూచించారు. ఖమ్మం జిల్లాలో పార్టీ బలోపేతానికి నేతలంతా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో జరగనున్న మొదటి బిఆర్‌ఎస్ సభను విజయవంతం చేసేందుకు సిఎం కెసిఆర్ ఖమ్మం జిల్లా నేతలకు పలు సూచనలు చేశారు. ఖమ్మం సభలో బిఆర్‌ఎస్ అజెండా,పలు విధివిధానాలపై సిఎం కెసిఆర్ కీలక ప్రకటన చేయనున్నారని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఇటీవలే టిడిపి అధినేత చంద్రబాబు భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయగా విశేష స్పందన లభించింది. దీనికి మించి ఖమ్మంలో బిఆర్‌ఎస్ సభ ఉండాలని పార్టీ వర్గాల ప్లాన్ చేస్తున్నాయి.

**కంటెంట్ ఉంటే ఎవరైనా పాన్ ఇండియా లీడరే: మంత్రి కెటిఆర్**

సృజనాత్మక కంటెంట్ అంటే తనకు చాలా ఇష్టమని మంత్రి కల్వకుంట్ల తారక రమారావు తెలిపారు. అమెరికాలో ఉన్నప్పుడు కూడా పుస్తకాలు,రోజుకు 12 దినపత్రికలు చదివేవాడినని చెప్పారు. సోమవారం ≫7

## కందుకూరు దుర్ఘటనపై ఎపి సర్కార్ న్యాయ విచారణ 2లో

## ఐటిలో మనమే మేటి



### దేశంలో 20% ఐటి ఉద్యోగులు హైదరాబాద్‌లోనే

### పెట్టుబడులకు అనువైన రాజధాని

### సుస్థిర ప్రభుత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యం

### ఐటిశాఖ మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, జనవరి 9 ప్రభాతవార్త:** తెలంగాణ వచ్చిన తరువాత రాష్ట్రంలో ఐటి అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని ఐటి శాఖ మంత్రి కె.తారకరామారావు అన్నారు. దేశంలోని ఐటి ఉద్యోగులలో 20శాతం మంది హైదరాబాద్‌లోనే ఉన్నారని తెలిపారు. సోమవారం నెక్లెస్ రోడ్డులోని థ్రిల్ సిటీలో ఐటి పరిశ్రమల ప్రతినిధులు ముఖాముఖి సమావేశానికి మంత్రి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఐటి పరిశ్రమల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని 2014లోనే చెప్పామన్నారు. గతఎనిమిది సంవత్సరాలుగా పరిశ్రమల అభివృద్ధి కోసం పాటుపడుతున్నామని అన్నారు. తొలినాళ్లలోనే ఐటి పరిశ్రమ బలోపేతానికి అవసరమైన చర్యలను తీసుకోవడంపైన దృష్టి సారించామన్నారు. అందుకే ప్రణాళిక బద్దంగా హైదరాబాద్‌లో పెట్టుబడుల అనుకూల వాతావరణాన్ని ఏర్పాటు చేయడం, శాంతి భద్రతల బలోపేతం పాటు ఇన్నోవేషన్ ఈకో సిస్టం మరింత అభివృద్ధి చేశామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ హబ్ టిహబ్‌ను ఏర్పాటు చేశామన్నారు. తరువాత హైదరాబాద్ ఇన్నోవేషన్ ఈకో సిస్టం అనేక మార్పులు వచ్చాయన్నారు. ముఖ్యంగా మహిళల కోసం ప్రత్యేకంగా వి హబ్‌ని ఏర్పాటు చేశాం అన్నారు. దానితో పాటు తెలంగాణ ఇన్నోవేషన్ సెల్‌ని ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణలో ప్రత్యేకంగా శానిటేషన్ హబ్‌ని ఏర్పాటు చేశామన్నారు. దానితో పాటు తెలంగాణ ఇన్నోవేషన్ సెల్‌ని ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణలో ప్రత్యేకంగా శానిటేషన్ హబ్ కూడా ఏర్పాటు చేశామన్నారు. త్వరలో దేశంలో అతిపెద్ద ప్రోటోటైప్ సెంటర్ టివర్క్స్ ప్రారంభం చేయనున్నాం. దేశానికిగర్వకారణమైన అంతరిక్ష పరిశోదనలతో పనిచేస్తున్న స్కై రూట్, ధృవ వంటి స్టార్టప్‌లు హైదరాబాద్ నుంచే ప్రారంభమయ్యాయి. విజయవంతంగా వృద్ధి పథంలో దూసుకెళ్తున్నాయన్నారు. హైదరాబాద్‌లో ప్రస్తుతం ఇన్నోవేషన్ సిస్టం బలంగా ఉందన్నారు. త్వరలో మరిన్ని స్టార్టప్ విజయం సాధిస్తాయన్న నమ్మకం ఉందన్నారు. భారతదేశంలో ఐటి రంగంలో వచ్చిన ఉద్యోగాలు సంఖ్యలో మొదటిసారి బెంగుళూరు నగరాన్ని హైదరాబాద్ దాటింది. హైదరాబాద్ సాధించిన ఈ ఘటన నాకు అత్యంత సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఆఫీస్ స్పేస్ వినియోగం విషయంలో బెంగుళూరుని అనేక పర్యాయాలు హైదరాబాద్ దాటినా అత్యధికంగా ఉద్యోగాలు కల్పించిన నగరంగా నిలవడం గర్వకారణం అన్నారు. ఎనిమిది సంవత్సరాల కింద మేము ప్రారంభించిన ద్వారా ఏడు లక్షల మందికిపైగా యువకులకు నైపుణ్య అభివృద్ధిలో శిక్షణ అందించాం. ఈ శిక్షణ కేవలం ఐటి రంగంలోనే కాకుండా లైఫ్‌సైన్సెస్, ఎలక్ట్రానిక్స్ వంటి అనేక రంగాల్లోనూ ఈ శిక్షణ కొనసాగింది. రాష్ట్రంలో పది లక్షల గృహాలను ఇంటర్నెట్‌ని అందించే టి ఫైబర్ ఈ ≫2

## సర్పంచ్‌ల హక్కుల కోసం ఆగని పోరాటం

### ధర్నాలో పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి



సోమవారం హైదరాబాద్‌లోని ధర్నా చౌక్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న పిసిసి చీఫ్ రేవంత్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జనవరి 9, ప్రభాతవార్త:** సర్పంచుల హక్కులు సాధించే వరకు పోరాడుదామని, సర్పంచులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ అండగా ఉంటుందని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో రాజీవ్‌గాంధీ పంచాయితీ రాజ్ సంఘటన్ ఆధ్వర్యంలో నిధులు, విధులపై సర్పంచుల శంఖారావం పేరుతో తెలంగాణ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై రేవంత్‌రెడ్డి మాట్లాడతూ సర్పంచుల నిధులను రాష్ట్ర ప్రభుత్వం దొంగిలిస్తోందని ఆరోపించారు. 35 వేల కోట్లు సర్పంచ్‌ల నిధులను కేసీఆర్ ప్రభుత్వం దారి మళ్లించిందని ధ్వజమెత్తారు. పంచాయితీల అభివృద్ధి కోసం ≫2

## సునీల్ విచారణ

### కాంగ్రెస్ వార్ రూం కేసు

### 12న విచారణకు రావాలని మల్లు రవికి సైబర్‌క్రైం ఆదేశం

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన కాంగ్రెస్ వార్ రూం కేసులో ఆ పార్టీ వ్యూహకర్త సునీల్ కనుగోలును సిటీ సైబర్ క్రైం పోలీసులు సోమవారం రెండు గంటల పాటు విచారించారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా సిఎం కెసిఆర్, ఆయన కుమారుడు మంత్రి కెటిఆర్, ఎంఎల్‌సిగా వున్న కుమార్తె కవితలపై సామాజిక మాధ్యమాల్లో ఇష్టానుసారం పోస్టులు పెడుతున్నారన్న ఆరోపణలపై ఆయనకు సైబర్ క్రైం పోలీసులు నోటీసులు ఇవ్వడం తెలిసిందే. అంతకు ముందు గత నవంబర్ నెల 24 తేదీన మాదాపూర్‌లోని సునీల్ కార్యాలయంపై పోలీసులు దాడిచేసి అక్కడ వున్న కంప్యూటర్ల సహా పలు వస్తువులను జప్తు చేయడం విదితమే. పోలీసులు దాడిచేసిన సమయంలో సునీల్ లేకపోవడంతో అక్కడ వున్న మెండా శ్రీ ప్రశాంత్, శశాంక్, ఇషాంత్‌లను అదుపులోకి తీసుకుని కొంత సమాచారం సేకరించి వారికి నోటీసులు ఇచ్చారు. దీని తరువాత ఈ ముగ్గురు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా కాంగ్రెస్ వార్ రూం కేసులో సునీల్ కనుగోలు ప్రధాన నిందితుడుగా చేర్చారు. దీని తరువాత సునీల్ అజ్ఞాతంలో వెళ్లగా ఆయన తరపున మల్లు రవి నోటీసులు అందుకున్నారు. ఇదే సమయంలో తనకు సైబర్ క్రైం పోలీసులు నోటీసులు ఇవ్వడాన్ని కొట్టివేయాలని సునీల్ హైకోర్టును ఆశ్రయించగా ఈ పిటిషన్‌ను ఈ నెల మూడవ తేదీన విచారించిన న్యాయస్థానం దీనిని కొట్టివేసింది. సునీల్ పోలీసుల విచారణకు హాజరు కావాల్సిందేనని ఆదేశించిన హైకోర్టు ఇదే సమయంలో అతన్ని విచారించడం మినహా అరెస్టు చేయ రాదని పేర్కొంది. దీని తరువాత సునీల్ సోమవారం నాడు సిసిఎస్ ప్రాంగణంలో గల సైబర్ క్రైం పోలీ సుల ఎదుట హాజరయ్యారు. సైబర్ క్రైం ఎసిపి ప్రసాద్ నేతృత్వంలోని పోలీసు బృందం సునీల్‌ను రెండు గంటల పాటు విచారించింది. సునీల్‌ను విచారించిన సైబర్ క్రైం పోలీసులు కాంగ్రెస్ వార్ రూంలో జరిగిన వ్యవహారాల గురించి సమాచారం సేకరించారని తెలిసింది. దీని వెనుక ఇంకా ఎవరెవరున్నారనే దానిపైనా విచారించినట్లు సమాచారం. సోషల్ మీడియాలో పెట్టిన పోస్టుల వెనుక కారణం ఏమిటీ...? ఇలా చేయడం వల్ల కలిగిన ప్రయోజనం ఏమిటీ...? అనే విషయాలను కూడా సునీల్ నుంచి రాబట్టినట్లు తెలిసింది. మరోసారి విచారణకు హాజరు కావాల్సి వుంటుందని సైబర్ క్రైం పోలీ సులు సునీల్‌కు చెప్పి పంపించి వేశారు. కాగా విచారణ అనంతరం బయటకు వచ్చిన సునీల్ మీడియాతో మాట్లాడేందుకు నిరాకరించాడు.

కాగా ఇదే కేసుకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లు రవికి సైబర్ క్రైం పోలీసులు తాఖీదులు జారీ చేశారు. ఈ నెల 12వ తేదీన విచారణకు రావాలని అందులో పేర్కొన్నారు.



## ఉమ్మడి ఆస్తుల విభజనపై 'సుప్రీం' నోటీసులు

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆస్తుల విభజన విషయంలో ఆంధ్రప్రదేశ్ వేసిన పిటీషన్‌పై అత్యున్నత న్యాయస్థానం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. రాష్ట్ర విభజన తర్వాత ఆస్తుల పంపిణీపై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం దాఖలుచేసిన పిటీషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ విచారణకు తెలంగాణ రాష్ట్రం, కేంద్రం నుండి ప్రభుత్వ న్యాయవాదులు ఎవరూ హాజరు కాలేదు. ఈ విచారణలో సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ పిటీషన్‌లో ప్రతివాదులుగా పేర్కొన్న కేంద్రం, తెలంగాణ ప్రభుత్వాలకు సోమవారం నోటీసులు జారీ చేసింది. కౌంటరు దాఖలుచేయాలని ఆదేశించింది. ఈ అంశంపై తెలంగాణ ప్రభుత్వం స్పందించకపోవడం ప్రాథమిక హక్కుల ఉల్లంఘన ≫2

## కాళేశ్వరంపై 'సుప్రీం'లో సర్కార్‌కు ఊరట

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి9:** కాళేశ్వరం ప్రాజెక్టు మూడో టిఎంసి తరలింపుపై సుప్రీం కోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి సోమవారంనాడు ఊరట లభించింది. మూడో టిఎంసిపై గతంలో ఇచ్చిన స్టేటస్ కో ఉత్తర్వులను జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ బివి నాగరత్నం నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మా సనం సవరించింది. మూడో టిఎంసీ కోసం తెలంగాణ ప్రభుత్వం అనుమతుల కోసం దాఖలు చేసిన విజ్ఞప్తులను పరిశీలించవచ్చని గోదావరిబోర్డు,సిడబ్ల్యుసీలకు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తుది ఉత్తర్వులమేరకు అనుమతులు లోబడిఉంటాయనికూడా తేల్చిచెప్పిన ధర్మాసనం... పరిహారం తీసుకొని భూములు ఇవ్వదలచుకున్న రైతులకు కూడా అనుమతిచ్చింది. కాళేశ్వరం మూడో టిఎంసీ కోసం భూ సేకరణను వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో చెరుకు శ్రీనివాస్‌రెడ్డి సహా కొందరు పిటిషన్ దాఖలు చేశారు. రాజకీయ పరమైన కారాణాలతో కాళేశ్వరం పనులకు అడ్డుపడుతున్నారని ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ వాదనలు వినిపించారు. తుది తీర్పు వచ్చేలోగా అనుమతులపై గోదావరి బోర్డు,సిడబ్ల్యుసీ నిర్ణయం తీసుకునేలా స్టేటస్ కో ఆర్డర్‌లో సవరణ చేయాలనికోరారు. తుది తీర్పునకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. తుదితీర్పు వచ్చే లోపు అనుమతులపై నిర్ణయం తీసుకునేలా సుప్రీంకోర్టు స్టేటస్ కో ఆర్డర్‌లో సవరణలు చేసింది.

## బ్రెజిల్ రాజధానిలో బీభత్సం

### అధ్యక్ష భవనంసహా కీలక ప్రాంతాలపై అల్లరిమూకల దాడి

### మాజీఅధ్యక్షుడు బోల్సోనారోకు అధికారం అప్పజెప్పాలని డిమాండ్

### పోలీసులు, జర్నలిస్టులపైనా దాడులకు తెగబడ్డ అల్లరిమూక

### ఆందోళనకారులపై బాష్పవాయు ప్రయోగం, 300మంది అరెస్ట్

### బ్రెసిలియా గవర్నర్‌ను సస్పెండ్ చేసిన సుప్రీంకోర్టు



**బ్రెసిలియా, జనవరి 9:** బ్రెజిల్ రాజధాని బ్రెసిలియా రణరంగాన్ని తలపిస్తోంది. మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారో మద్దతుదారులు వందల సంఖ్యలో నగరంలో చేరి బీభత్సం సృష్టించారు. పార్లమెంట్, సుప్రీంకోర్టు, అధ్యక్ష భవనాల్లోకి చొచ్చుకెళ్లారు. గత వారమే దేశాధ్యక్షుడిగా లూయిజ్ ఇనాసియో లూలా ద సిల్వా అధికారం చేపట్టారు. దానికి నిరసనగా ఆదివారం వేలమంది బోల్సోనారో మద్దతుదారులు భద్రతా వలయాలను ఛేదించుకొని కీలక అధికార భవనాల్లోకి దూసుకెళ్లారు. ఆ సమయంలో ఆ భవనాల్లో ఎవరూ లేరు. దాంతో అక్కడి కిటికీలు విలువైన సామాన్లను ఆందోళనకారులు ధ్వంసం చేశారు. జెండాలు చేతబట్టి తలుపులు బద్దలుకొట్టి పార్లమెంట్ భవనంలోకి దూసుకెళ్లారు. స్పీకర్ పోడియం దగ్గర విధ్వంసం సృష్టించారు. రాజధానిలో భద్రతా వైఫల్యాలకు బాధ్యులుగా బ్రెసిలియా గవర్నర్‌ను మూడు నెలలపాటు సస్పెండ్ చేస్తున్నట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది. బ్రెజిల్‌లో పార్లమెంట్(నేషనల్ ≫7

# గంగావిలాస్ క్రూయిజ్:13న ప్రారంభిస్తున్న ప్రధాని

**న్యూఢిల్లీ, జనవరి 9:** గంగానదిపై నిర్వహించతలపెట్టిన సుదూర జలవనరుల యాత్రను ప్రధానిమోడీ ఈనెల 13వ తేదీ వారణాశిలో ప్రారంబించనున్నారు. ఇందుకోసం సిద్దంచేసిన పర్యాటకనౌకను సుందరంగా తీర్చిదిద్దారు. మొత్తం దేశంలోని ఐదుర్రాష్టాల్లో ఉన్న 27 నదీజలాల పరిధిఒల 3200 కిలోమీటర్ల ప్రయాణిస్తుంది. భారత్ బంగ్లాదేశ్ మధ్య జలనవరుల్లోనే ఈనౌక పర్యాటకరంగానికి అత్యంత కీలకంగా మారుతోంది. కేంద్ర మంత్రి శరబానందసోనోవాల్ మాట్లాడు తూ దేశ పర్యాటకరంగానికి ఈరివర్‌క్రూయిజ్ అత్యంత ప్రయోజనకారి అవుతుందని వివరించారు. ఎంవి గంగావిలాస్ క్రూయిజ్ మొట్టమొదటి నౌకగా సేవల్లోకి వస్తోంది. ఇన్‌లాండ్ వాటర్‌వేస్ అతారిటీ, షిప్పింగ్ ఓడరేవులు, జలవనరులశాఖల సంయుక్త సహకారంతో ఈ నౌకను ప్రవేశపెట్టారు. మొత్తం 62 మీటర్ల పొడవు, 12 మీటర్ల వెడల్పుతో ఈ నౌక ఉంటుంది. మూడు డెక్‌లున్నాయి. 18 స్యూట్‌లు 36 మంది పర్యాటకులు బసచేసే వీలుంటుంది. కాలుష్యరహిత యంత్రాంగంతో శబ్దకాలుష్యంలేనివిధంగా టెక్నాలజీ అమలుచేసారు. వారణాశినుంచి దిబ్రూఘర్‌కు వచ్చే ఈనౌకలో స్విట్జర్లాండ్‌నుంచే 32 మందిపర్యాటకులు ప్రయాణిస్తున్నారు. మార్చి ఒకటవ తేదీనాటికి ఈ గంగావిలాస్ దిబ్రూఘర్‌చేరుకుంటుంది. మొత్తం 51రోజులపాటు ఈ నౌఐక ప్రయాణిస్తుంది. ప్రపంచ వారసత్వ సంపదగా ఉన్న స్థలాలు, నేషనల్ పార్కులు, నదీఘాట్‌లు, పాట్నా, సాహిబ్‌గంజ్, కోల్‌కత్తా, అస్సాంలోని గువాహతి, బంగ్లాదేశ్‌లోని ఢాకా వంటివాటిని కూడా కలుపుకుని వెళుతుంది. వారణాశిలోని గంగా ఆర్తి ప్రాంతంనుంచి బీహార్‌లోని సార్‌నాథ్ బౌద్ధప్రాంతం, అస్సాంలోని మాజులిద్వీపం, మేయోంగ్ వంటిప్రాంతాలమీదుగా వెళుతుంది.



## ఆస్తుల విభజనపై 'సుప్రీం' నోటీసులు

>> కింద వస్తుందని ధర్మాసనం తెలిపింది. కాగా విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10 సంస్థలను తక్షణమే విభజించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 ప్రకారం ఉమ్మడి ఆస్తుల విభజన ఇప్పటికీ పూర్తి కాలేదు. దీంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంను ఆశ్రయించింది. ఈ రెండు షెడ్యూళ్లకు సంబంధించి దాదాపు 91శాతం సంస్థలు తెలంగాణలోనే ఉన్నాయని ఎపి ప్రభుత్వం సుప్రీంకు నివేదించింది. విభజన అంశంలో తెలంగాణ నుండి సహకారం లేదని కోర్టుకు విన్నవించింది. దీంతోవిభజన వ్యవహారంలో తీవ్రజాప్యం జరుగుతోందని పేర్కొంది. రెండు రాష్ట్రాల మధ్య ఆస్తుల విభజన సరిగా జరగకపోవడంతో ఆర్థికంగా నష్టపోయామని సుప్రీంకోర్టుకు తెలిపింది.

## కందుకూరు దుర్ఘటనపై ఎపి సర్కార్ న్యాయ విచారణ

**కందుకూరు(నెల్లూరు), జనవరి9, ప్రభాతవార్త:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరు ఘటనకు సంబంధించి ప్రభుత్వం రిటైర్ జడ్జితో విచారణకు పూనుకుంది. గత నెల 28న టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు పర్యటన కోసం ఆ పార్టీ నేతలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 8మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గాయాలతో బయటపడి ఇంటికి చేరుకున్నారు. ఇది జరిగి మూడు రోజులు తిరగక మునుపే గుంటూరులో ఓ ఎన్ఆర్ఐ సంక్రాంతి కానుకల పేరుతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కూడా తొక్కిసలాట జరిగి ముగ్గురు చనిపోవడం జరిగింది.

# సర్పంచ్‌ల హక్కుల కోసం ఆగని పోరాటం

>> ఆస్తులు అమ్మి, అప్పులు చేసి సర్పంచ్‌లు పనులు చేస్తే, సకాలంలో ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవటంతో కొందరు సర్పంచులు, ఉప సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో సర్పంచ్‌లకు ఆత్మగౌరవం లేకుండా పోయిందని, సీఎం కేసీఆర్ భస్మాసురుడిగా మారిపోయారని మండిపడ్డారు. ఈ రాష్ట్రం, దేశం బాగుండాలంటే సర్పంచ్‌ల వ్యవస్థ బలంగా ఉండాలని అన్నారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని, గ్రామాభివృద్ధి గ్రామ పంచాయితీలతోనే సాధ్యమవుతుందని, 1959లో అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మొట్ట మొదట గ్రామ పంచాయితీని షాద్‌నగర్‌లో ప్రారంభించారని గుర్తు చేశారు. ఈ సంవత్సరం జీతాల కోసమే 28 వేల కోట్ల రూపాయలు అప్పు తెచ్చిన కేసీఆర్ ఐదు లక్షల కోట్ల రూపాయల అప్పుల్లో రాష్ట్రాన్ని ముంచాడని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పుట్టబోయే ప్రతిబిడ్డ మీద కూడా లక్షా యాభైవేల రూపాయల అప్పుమోపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. గతంలో జీహెచ్ఎంసీ బ్యాంకుల్లో 600 కోట్లు ఫిక్సెడ్ డిపాజిల్లు ఉండేవని, కేసీఆర్ పాలనలో జీహెచ్ఎంసీకి అప్పు పుట్టని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. తెలంగాణ మోడల్ అంటూ గొంతు చించుకుంటున్న కేసీఆర్ రాష్ట్రానికి చేసిందేమిటని ప్రశ్నించారు. తెదేపా అధికారంలో ఉన్నా, కాంగ్రెస్ అధికారంలో ఉన్నా సర్పంచులకు గౌరవం ఉండేదని, ఎంఆర్ఓ కార్యాలయానికి వెళ్లినా, ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లినా సముచిత గౌరవం దక్కేదని, సమస్యలు చెబితే పిలిచి పరిష్కరించే పరిస్థితి ఉండేదని, ప్రస్తుత పరిస్థితులు పూర్తిగా తారుమరయ్యాయని, సర్పంచులను ప్రభుత్వం దళారులుగా చూస్తోందని ఆరోపించారు. తక్షణమే ముఖ్యమంత్రి కేసీఆర్ తన వైఖరి మార్చుకోవాలని హితవు పలికారు. సర్పంచుల నిధులను కేసీఆర్ ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యంతోనే రాష్ట్రం, దేశం అభివృద్ధి జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీలకు నిధులు విడుదల చేయకపోగా, కేంద్రం విడుదల చేసిన నిదులను కూడా అడ్డుకుంటోందని ఆరోపించారు. మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ చెట్టు పెరగకపోతే సర్పంచులను సస్పెండ్ చేస్తున్నారని ఆరోపించారు. 73,74 సవరణ వల్ల గ్రామ పంచాయితీలకు ఇచ్చిన హక్కులు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే వస్తాయని అన్నారు. సీనియర్ నేత మల్లు రవి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సర్పంచులకు నిధులు నేరుగా విడుదల చేసి, గ్రామాభివృద్ధికి ఎంతో సహకారం అందించేవారని గుర్తుచేశారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ధర్నాకు అనుమతి ఇస్తే ప్రభుత్వ బండారం బయట పడుతుందని ధర్నాకు అనుమతి ఇవ్వలేదని ఆరోపించారు. ధర్నా చేసే హక్కు ప్రతిపక్షాలకు, వ్యక్తులకు ఉంటుందని కోర్టు ధర్నాకు అనుమతి ఇచ్చిందని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఇద్దరూ తోడుదొంగలని, ఇద్దరూ కలసి దేశాన్ని, రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రాచరిక పాలన నడుస్తోందని, ఎమ్మెల్యేలకు అధికారాలు లేవని, కేసీఆర్ పాలనలో మంత్రులు మాత్రమే బాగుపడ్డారని అన్నారు. కాంగ్రెసన పార్టీ సర్పంచులకు అండగా ఉంటుందని, హక్కులు సాధించే వరకు పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, కాంగ్రెస్ నేతలు ఉజ్మా షకీర్, కైలాష్‌నేత, మల్‌రెడ్డి రాంరెడ్డి, తోటకూర జంగయ్య, రవళి రెడ్డి, నర్సారెడ్డి భూపతి రెడ్డి, టి.కుమార్‌రావు, శోభారాణి, సుధీర్‌రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి మరియు వివిధ గ్రామాల నుండి వచ్చిన సర్పంచులు పాల్గొన్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:09/01/23

DAY - SINGAM SERIES Dr No:169
1st Prize Rs.100000/- 478453
2nd Prize Rs.7000/- 22888
3rd Prize Rs.3500/-
24171 27885 29979 34912 52258
56846 64838 68139 70553 72726
4th Prize Rs.200/-
1280 1447 2003 4376 4691 4874 7046
7998 8290 9563
5th Prize Rs.100/-
2779 3245 3524 4164 4801 4888 7374
7692 8969 9592
6th Prize Rs.50/-
0080 1675 3434 4574 6241 7676 9185
0523 1688 3477 4588 6282 7689 9217
0571 1782 3582 4597 6297 7741 9384
0657 1945 3586 4815 6617 7748 9490
0784 2616 3650 4903 6705 7868 9553
0795 2771 3854 4973 6755 7930 9576
1020 2839 4037 5130 6757 8008 9597
1021 3015 4120 5236 6782 8216 9614
1137 3102 4257 5292 6804 8277 9885
1185 3109 4304 5501 7001 8386 9905
1201 3144 4332 5670 7313 8578
1239 3171 4335 6089 7328 8782
1405 3328 4358 6205 7346 8886
1662 3354 4432 6214 7428 8963
1665 3424 4564 6221 7600 9168

DAY - KUIL SERIES Dr No:169
1st Prize Rs.100000/- 756942
2nd Prize Rs.7000/- 91427
3rd Prize Rs.3500/-
04339 28379 34359 36957 40709
43807 50441 77411 80908 84497
4th Prize Rs.200/-
0920 2078 2276 3228 5790 6944 7502
9087 9513 9720
5th Prize Rs.100/-
1251 1553 1881 3660 4080 4336 6611
8218 8684 8836
6th Prize Rs.50/-
0037 1682 2986 4634 6076 7013 8846
0202 1699 3139 4757 6118 7123 9122
0243 1732 3287 4800 6242 7157 9249
0248 1766 3314 5029 6398 7512 9455
0508 1835 3340 5316 6458 7531 9509
0564 1878 3341 5445 6483 7584 9569
0732 1922 3400 5510 6497 7615 9639
0919 1964 3589 5525 6678 7704 9666
0990 2073 3647 5557 6682 7784 9683
1034 2392 3845 5606 6717 8014 9888
1270 2471 4135 5715 6731 8052
1338 2643 4267 5770 6738 8145
1499 2797 4319 5810 6809 8283
1602 2875 4346 6018 6920 8585
1638 2944 4347 6075 6976 8639

ROSA DEER ROYAL MONDAY
DrawDate on:09/01/23

DAY - ROSA SERIES Dr No:169
1st Prize Rs.100000/- 193328
2nd Prize Rs.7000/- 41933
3rd Prize Rs.3500/-
01922 15421 50727 63021 67572
70716 80562 82266 84157 86485
4th Prize Rs.200/-
1381 1792 1987 2054 2524 3910 6434
6901 7791 8683
5th Prize Rs.100/-
0348 0971 1966 2662 3153 4251 5850
8859 9391 9426
6th Prize Rs.50/-
0032 1423 3041 4297 5395 7447 8951
0061 1497 3104 4537 5462 7554 9076
0244 1582 3129 4615 5626 7804 9188
0261 1641 3170 4642 5645 7871 9330
0398 1796 3483 4662 5779 7890 9438
0515 1989 3490 4781 5927 8029 9604
0666 2077 3633 4782 6061 8032 9792
0668 2092 3712 4857 6089 8216 9871
0686 2138 3754 4989 6345 8279 9914
0742 2210 3846 5131 6412 8383 9931
0769 2531 4013 5264 6975 8452
0813 2567 4039 5267 7095 8604
0951 2613 4178 5305 7153 8623
0976 2716 4238 5360 7297 8697
1342 2740 4254 5370 7401 8945

DAY - DEER SERIES Dr No:169
1st Prize Rs.100000/- 967835
2nd Prize Rs.7000/- 97947
3rd Prize Rs.3500/-
04996 24900 51482 51575 56972
57684 62586 65635 82349 98353
4th Prize Rs.200/-
0067 2595 2714 3064 4375 4666 4964
5815 6324 7268
5th Prize Rs.100/-
0692 0702 2703 3124 3961 3987 6619
7705 7761 9820
6th Prize Rs.50/-
0147 1882 3221 4653 6364 7812 8920
0149 1920 3408 4784 6591 7969 9202
0247 1921 3536 4847 6705 8041 9290
0274 2041 3635 4979 6814 8130 9337
0353 2119 3715 5230 6963 8132 9453
0376 2150 3744 5250 7113 8147 9480
0561 2176 3853 5269 7375 8157 9509
1054 2195 3854 5410 7395 8215 9516
1080 2269 3881 5417 7401 8298 9524
1127 2451 3967 5591 7725 8358 9606
1168 2512 4070 5886 7726 8490
1317 2621 4103 5976 7728 8565
1437 2636 4319 5993 7732 8706
1451 3002 4457 6117 7746 8746
1490 3105 4469 6291 7751 8912

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:09/01/23

DAY - THANGAM SERIES Dr No:169
1st Prize Rs.100000/- 635681
2nd Prize Rs.7000/- 32102
3rd Prize Rs.3500/-
00223 11081 39226 47890 53781
65057 72364 73367 73619 79523
4th Prize Rs.200/-
0153 1084 2525 4442 5735 6545 7620
8324 9030 9669
5th Prize Rs.100/-
0000 0480 3660 5087 5586 5756 6013
6644 9321 9724
6th Prize Rs.50/-
0149 1628 2756 4412 5774 7602 8598
0151 1703 3169 4454 5987 7617 8828
0281 1805 3248 4466 6035 7663 8837
0299 1825 3518 4541 6044 7688 9019
0622 1839 3537 4594 6210 7690 9043
0950 2009 3783 4630 6374 7785 9323
0989 2127 3805 4766 6468 7865 9373
1006 2133 3831 4860 6507 8071 9784
1139 2258 4063 5166 6606 8115 9856
1159 2499 4142 5173 6898 8143 9932
1188 2563 4172 5193 7086 8266
1197 2566 4183 5237 7149 8275
1325 2609 4266 5460 7369 8362
1609 2649 4347 5715 7385 8367
1625 2707 4377 5728 7441 8471

DAY - VAIRAM SERIES Dr No:28
1st Prize Rs.50000/- 531769
2nd Prize Rs.7000/- 28989
3rd Prize Rs.3500/-
18826 24371 30008 49558 58028
61235 62735 69233 71517 71625
4th Prize Rs.200/-
1960 2345 4413 4535 4852 4864 6255
7207 7507 9200
5th Prize Rs.100/-
0256 0501 2335 3587 6958 7623 8205
8386 8476 8835
6th Prize Rs.50/-
0305 1992 3791 5145 5903 7145 9178
0469 2191 3863 5220 5905 7272 9192
0631 2341 3868 5331 5992 7375 9265
0701 2629 4076 5451 6097 7389 9379
1107 2808 4364 5483 6128 7809 9532
1162 3048 4502 5484 6170 8019 9533
1189 3063 4515 5507 6220 8184 9616
1325 3185 4595 5586 6258 8208 9714
1359 3354 4644 5642 6297 8450 9750
1450 3375 4694 5645 6412 8475 9799
1452 3439 4698 5647 6458 8936
1506 3488 4780 5659 6863 8949
1558 3532 4804 5660 6927 9050
1765 3541 4809 5671 7048 9108
1790 3652 5092 5745 7056 9144

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:09/01/23

DAY - NALLANERAM SERIES Dr No:169
1st Prize Rs.50000/- 226715
2nd Prize Rs.7000/- 50516
3rd Prize Rs.3500/-
09011 16114 17029 20110 41482
41672 47568 59804 74130 98441
4th Prize Rs.200/-
0090 1950 2983 3541 4156 4561 5100
7826 9496 9716
5th Prize Rs.100/-
2894 2898 4060 4305 6556 6576 6763
7980 8006 8206
6th Prize Rs.50/-
0056 2110 3417 4930 6415 7969 8983
0188 2140 3750 5033 6507 7987 9017
0244 2204 3828 5298 6552 8013 9102
0590 2330 4085 5449 6889 8033 9141
0759 2335 4120 5573 7065 8112 9200
0773 2371 4322 5593 7173 8249 9321
0903 2489 4351 5638 7281 8430 9355
1046 2575 4379 5741 7488 8576 9386
1210 2706 4408 5864 7550 8660 9412
1315 2757 4582 5888 7577 8732 9738
1478 2802 4621 5900 7696 8767
1715 2975 4637 6128 7717 8779
1722 3362 4788 6360 7822 8790
1728 3369 4871 6363 7864 8817
1801 3377 4875 6390 7929 8891

DAY - MANI SERIES Dr No:28
1st Prize Rs.50000/- 439479
2nd Prize Rs.7000/- 54277
3rd Prize Rs.3500/-
01652 06818 08383 16403 42679
48614 54567 59417 60118 67926
4th Prize Rs.200/-
0068 0919 2487 2814 4070 5829 6302
8456 9433 9556
5th Prize Rs.100/-
1354 2452 2707 3125 6294 6365 7054
7379 7841 8687
6th Prize Rs.50/-
0109 1202 3179 4213 5735 7506 8716
0180 1205 3258 4218 5775 7523 8780
0242 1215 3302 4298 5798 7557 8800
0408 1290 3369 4323 5981 7567 8923
0591 1331 3386 4520 5983 7596 9119
0709 1620 3580 4667 6283 7692 9355
0730 1852 3604 4690 6591 7701 9528
0771 2364 3727 4750 6859 7810 9712
0778 2509 3805 4776 6928 7815 9795
0783 2611 3826 4856 6953 7938 9924
0828 2683 3892 4910 6959 8191
0842 2967 3962 5285 6975 8360
0929 3000 4127 5370 7069 8496
0955 3049 4138 5500 7203 8570
1197 3148 4141 5626 7474 8714

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:09/01/23

DAY - KUMARAN SERIES Dr No:169
1st Prize Rs.50000/- 245648
2nd Prize Rs.7000/- 27363
3rd Prize Rs.3500/-
08759 23875 46352 49062 55355
61137 65654 67328 77787 80489
4th Prize Rs.200/-
0282 1311 1605 1910 3141 3287 3588
6331 8143 9801
5th Prize Rs.100/-
0043 0727 0924 1521 2777 3842 6050
6097 6281 8787
6th Prize Rs.50/-
0035 2368 3840 5089 6096 7556 9505
0041 2396 3869 5121 6203 7757 9584
0080 2444 4103 5161 6234 7886 9627
0199 2470 4121 5273 6268 8065 9635
0526 2649 4229 5345 6346 8069 9856
0623 2872 4279 5495 6387 8139 9935
0799 2956 4406 5505 6727 8207 9949
1082 2994 4532 5572 6810 8475 9969
1396 3044 4575 5617 6833 8611 9978
1452 3195 4605 5635 6882 8764 9988
1616 3244 4619 5810 6955 9000
1625 3254 4790 5991 7128 9004
1876 3578 4791 5999 7146 9063
2215 3679 4813 6027 7403 9167
2256 3798 4967 6094 7453 9392

DAY - VISHNU SERIES Dr No:169
1st Prize Rs.50000/- 734113
2nd Prize Rs.7000/- 57696
3rd Prize Rs.3500/-
12297 18943 41063 58804 64425
68540 72153 76781 81902 97654
4th Prize Rs.200/-
0292 1423 1703 2594 6026 7735 8761
8909 9473 9947
5th Prize Rs.100/-
0382 1849 2075 3402 5787 7090 8289
9110 9384 9985
6th Prize Rs.50/-
0088 1607 3241 4648 6181 7279 8149
0430 1640 3262 4821 6190 7386 8192
0517 1665 3334 4900 6203 7463 8259
0526 2013 3344 5075 6332 7494 8368
0629 2076 3584 5196 6476 7502 8462
0635 2155 3690 5213 6617 7558 9035
0689 2166 3773 5345 6667 7578 9253
1043 2214 3888 5365 6717 7590 9449
1116 2262 3930 5393 6746 7629 9560
1133 2318 4023 5405 6938 7750 9970
1219 2366 4276 5561 6971 7780
1231 2458 4333 5677 7051 7807
1334 2708 4496 6036 7095 7895
1341 2736 4551 6074 7162 8008
1424 3159 4640 6076 7239 8063

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:09/01/23

DAY - SWARNALAXMI SERIES Dr No:169
1st Prize Rs.50000/- 913103
2nd Prize Rs.7000/- 68934
3rd Prize Rs.3500/-
13779 24854 35530 46134 46600
57831 68516 79555 81210 92702
4th Prize Rs.200/-
0021 0486 3404 4297 4395 5152 5423
9221 9310 9417
5th Prize Rs.100/-
0054 1676 2159 4099 4897 5659 6354
6631 7011 9758
6th Prize Rs.50/-
0203 1683 3237 4497 6020 7984 9472
0218 1749 3554 4499 6068 8079 9545
0270 1896 3692 4665 6156 8207 9610
0327 2028 3746 4668 6174 8360 9690
0526 2135 3769 4681 6195 8584 9692
0794 2298 3833 4951 6334 8812 9763
0884 2341 3850 5041 6624 8844 9810
0886 2352 3954 5222 6674 8871 9837
0952 2766 4199 5283 6760 8930 9873
1216 2799 4274 5521 7416 8951 9876
1434 2874 4342 5562 7594 9044
1506 3087 4432 5607 7665 9130
1529 3114 4433 5699 7694 9155
1542 3130 4451 5907 7927 9290
1604 3204 4488 5981 7979 9364

DAY - LION SERIES Dr No:28
1st Prize Rs.50000/- 434744
2nd Prize Rs.7000/- 56211
3rd Prize Rs.3500/-
12343 12953 23202 34161 45849
67617 78747 89410 89928 91688
4th Prize Rs.200/-
0808 1525 2815 3579 7137 7444 7713
8538 8716 9266
5th Prize Rs.100/-
1520 1561 2649 3502 4920 5208 6135
8711 9278 9995
6th Prize Rs.50/-
0115 1163 2689 4188 5648 6871 9056
0117 1384 2898 4242 5679 7021 9134
0266 1476 2910 4255 6045 7090 9411
0336 1528 2913 4422 6053 7109 9466
0374 1668 2988 4523 6162 7265 9513
0429 1765 3204 4647 6199 7314 9562
0441 1822 3488 4902 6247 7405 9594
0454 1868 3657 4937 6303 7649 9663
0506 1937 3808 4938 6313 8045 9686
0515 1939 3826 5046 6506 8309 9909
0671 1954 3847 5333 6616 8319
0780 2035 3936 5342 6628 8453
0969 2201 3993 5387 6771 8487
0971 2216 4060 5448 6797 8801
1050 2615 4149 5490 6860 9004

# 8 నెలల్లో రానున్న ఎన్నికలు

>> రాష్ట్ర ప్రభుత్వం మాత్రం సహకరించడం లేదన్నారు. తెలంగాణలో ఉద్యోగులకు జీతాలు సక్రమంగా ఇవ్వని దుస్థితిలో ఉందన్నారు. ఇలాంటి పరిస్థితులలో తెలంగాణాను ఏవిధంగా అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు. ఈ విషయంపై జరుగుతున్న చర్చను దారి మళ్లించేందుకు పదేపదే కేంద్రం తెలంగాణాకు నిధులు ఇవ్వడం లేదని అబద్దాలను ప్రచారంచేస్తున్నారన్నారు. సిఎం కెసిఆర్‌కు దమ్ముంటే తెలంగాణాకు కేంద్రం ఏయే పథకానికి ఎన్ని నిధులిచ్చిందనే అంశంపై బహిరంగ చర్చకు సిద్దం కావాలని సవాల్ విసిరారు. ఈ నెల 19న ప్రధానంత్రి నరేంద్రమోడి హైదరాబాద్ వస్తున్న నేపథ్యంలో ఈ పర్యటనను విజయవంతం చేయాలని బిజెపి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రి కెసిఆర్ పట్ల ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత నెలకొందన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ చేసిన అభివృద్ధి ఏమీలేదన్నారు. అందుకే ప్రధానిని, కేంద్రాన్ని తిడుతూ చర్చను దారి మళ్లిస్తున్నారు. దమ్ముంటే కెసిఆర్ తెలంగాణ జరిగిన అభివృద్ధి చర్చకు సిద్దమా? కేంద్ర సహకారం లేకుండా భాగ్యనగర్‌కు ఎన్ని నిధులు వెచ్చించారో చెప్పే దమ్ముందా? అట్లాగే రాష్ట్రంలోని ఇతర కార్పోరేషన్లు, మున్సిపాలిటీలకు ఇచ్చినా నిధులపై చర్చకు సిద్దమా? అంటూ ప్రశ్నించారు. గ్రామపంచాయతీలకు కేంద్రం పెద్ద ఎత్తున నిధులిస్తే, ఆ నిదులను ఎత్తుకుపోయారన్నారు. సర్పంచ్ అకౌంట్‌లో వేసిన నిధులను తొంగిలించాలన్నారు. అలాంటి సిఎం సహా సంబంఒధిత శాఖ మంత్రి అధికారులపై చీటింగ్ కేసులు నమోదు చేయాలన్నారు. భాగ్యనగర్ కార్యకర్తలు రాబోయే తరానికి కాబోయే నాయకులు, కేంద్రం తెలంగాణాకు, భాగ్యనగర్‌కు ఎన్ని నిధులిచ్చిందనే విషయంపై ఇంటింటికి వెళ్లి ప్రచారంచేయాలన్నారు. ప్రధానమంత్రి ఏ నాడు అభివృద్ధి గురించి, నిధుల గురించి అడగని కెసిఆర్ ఇయాల కేంద్రాన్ని బదనాం చేసేందుకు అబద్దాలు వల్లిస్తున్నారన్నారు.

ఈనెల 19న ప్రధానమంత్రి మోడి హైదరాబాద్ వస్తున్నందున ఈ పర్యటనను విజయవంతం చేయాలన్నారు. ప్రతి ఒక్కరు హాజరు కావాలని, అదేవిధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రచారం చేయాలన్నారు. ఎనిమిది నెలలో ఎప్పుడైనా ఎన్నికలు రావోచ్చునని, మనం అన్ని విధాల సిద్దంగా ఉండాలన్నారు. బెంగాల్ మాదిరిగా బిజెపి కార్యకర్తలను ఇబ్బంది పెట్టేందుకు కెసిఆర్ కుట్రచేస్తున్నాడన్నారు. ఇక్కడున్నది తెలంగాణ కార్యకర్తలు, తరిమికొడతారనే సంగతి తెలుసుకునేలా చేయాలన్నారు. నాపైన 11 నాన్‌బెయిలబుల్ కేసులు పెట్టారన్నారు. ప్రజల కోసం కేసులు లెక్క లేదన్నారు. జైలుకు పోయేందుకు సిద్దంగా ఉన్నాం, క్రమశిక్షణ ఉన్న పార్టీ కొట్టాడేపార్టీ, టిఆర్ఎస్‌ను ఎదురించే పార్టీ బిజెపి అన్నారు.




సోమవారం ఇండోర్‌లో జరిగిన ప్రవాస భారతీయ దివస్‌లో స్టాంపును విడుదల చేస్తున్న ప్రధాని మోడీ. చిత్రంలో మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్‌సింగ్

# భారతీయులే బ్రాండ్ అంబాసిడర్లు

>> అనుసరించి ఉద్యోగ, వ్యాపార తదితర రంగాల్లో సేవలందిస్తున్న ప్రవాస భారతీయులందరూ భారతదేశ బ్రాండ్ అంబాసిడర్లుగానే తాను పరిగణిస్తానని, దేశాభివృద్ధిలో వారి పాత్ర వైవిధ్యభరితమైందని ప్రధాని మోడీ అన్నారు. ప్రవాస భారతీయులు ఆయుర్వేదం, యోగా, కుటీర పరిశ్రమ, హస్తకళలు, చిరుధాన్యాల విషయంలో వారి వినియోగం, ప్రచారంలో బ్రాండ్ అంబాసిడర్లుగా తమ పాత్ర విదేశాల్లో పోషిస్తారని ఆయన అన్నారు. తమ తల్లిదండ్రుల మూలాలున్న దేశం గురించి ఎంతో ఆసక్తిగా ముందుతరం ప్రవాసీలు తెలుసుకుంటారని ప్రధాని అన్నారు. ఆయా దేశాల్లోని ప్రవాసీలు చేసిన రచనలను విద్యార్థుల ఉపయోగార్థం గ్రంథస్థం చేయాలని భారత్‌లోని విశ్వవిద్యాలయాలకు ప్రధాని మోడీ సూచించారు. మధ్యప్రదేశ్‌లో నర్మదా నది తదితర ప్రకృతి రమణీయ స్థలాలతోపాటు, ఇటీవలే అభివృద్ధి పరిచిన ఉజ్జయినిలోని ప్రఖ్యాత మహాకాళేశ్వర మందిరం వంటి వాటిని ప్రవాసీలు దర్శించాలని ప్రధాని మోడీ అన్నారు. 17వ ప్రవాసీ భారతీయ దివస్ సదస్సుకు ఆతిథ్యం ఇచ్చిన ఇండోర్ నగరాన్ని ప్రధాని ఎంతగానో ప్రశంసించారు. ఇక్కడి వారసత్వ కట్టడాల పరిరక్షణతో పారిశుధ్యానికి ఇండోర్ నగరం ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు. ఇంకా చెప్పాలంటే ఇక్కడి నోరూరించే స్థానిక రుచికరమైన వంటకాలను ఆరగివస్తే ఇంక మరేది వద్దనేలా ఉంటాయని ప్రధాని ప్రస్తుతించారు. కాగా, ఈ కార్యక్రమానికి ప్రత్యేక గౌరవ అతిథిగా హాజరైన సూరినామ్ దేశ అధ్యక్షుడు చంద్రికాప్రసాద్ సంతోకీ మాట్లాడుతూ.. ప్రాంతీయ, అంతర్జాతీయంగా విశ్వసనీయ భాగస్వామిగా భారత్ నిరూపణ చేసుకున్నదన్నారు. మరో ముఖ్యఅతిథి గయానా అధ్యక్షుడు మహ్మద్ ఇర్ఫాన్ అలి మాట్లాడుతూ.. కరోనా మహమ్మారి విలయం తాండవం చేసిన తరుణంలో ప్రపంచీకరణ విఫలమైన తరుణంలో ప్రధాని మోడీ దాని ఉనికిని చూపగలిగాలరని అన్నారు.



# కుంగిపోయిన 603 భవనాలు

## జోషీమఠ్‌ను విపత్తు ప్రాంతంగా ప్రకటించిన జిల్లా కలెక్టర్

**చమోలీ, జనవరి 9:** ఉత్తరాఖండ్‌లోని జోషీమఠ్ ప్రాంతాన్ని విపత్తు ప్రభావిత ప్రాంతంగా ప్రకటించారు. అక్కడ భూమి కుంగుతున్న ప్రాంతం పెరిగిపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చమోలీ జిల్లా కలెక్టర్ హిమాన్షు ఖురానా తెలిపారు. కేంద్రం నుంచి రెండు నిపుణుల బృందాలు అక్కడికి వెళ్లి పరిశీలిస్తాయని ఆయన తెలిపారు. వారిలో జల్‌శక్తి మంత్రిత్వశాఖకు చెందిన నిపుణులు కూడా ఉన్నారని ఖురానా పేర్కొన్నారు.

జోషీమఠ్, దాని సమీప ప్రాంతాల్లో నిర్మాణ పనులపై నిషేధం విధించామని, స్థానిక ప్రజలకు రేషన్ అందజేశామని ఆయన తెలిపారు. అక్కడ 603 భవనాలు కుంగుబాటుకు గురికాగా, 68 కుటుంబాలను తరలించామన్నారు. ఆ కుటుంబాల కోసం 223 గదులను అధికారులు గుర్తించారని ఖురానా తెలిపారు. ప్రమాద పరిస్థితుల్లో ఉన్న మిగతావారిని తరలించాలని ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్‌టిపిసికి చెందిన తపోవన్.. విష్ణుగడ్ ప్రాజెక్ట్ పనులను తక్షణమే నిలిపివేయాలని అధికారులు ఆదేశించారు. ఆ పట్టణానికి నిర్మిస్తున్న బైపాస్ పనులను కూడా నిలిపివేశారు. తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకూ పనులు చేపట్టవద్దని స్పష్టం చేశారు.

## వారం - వర్జ్యం

**10-1-2023 మంగళవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తి ఉత్తరాషాఢ
తదియ ఉ.09-27; ఆశ్లేష ఉ.07-09
వర్జ్యం సా.05-20 ల 07-29
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. ఆకస్మిక ప్రయాణం చేస్తారు.

**వృషభం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రముఖులతో పరిచయం.

**మిథునం:** క్రయ-విక్రయాలు సామాన్యం. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం:** ప్రారంభించిన పనులు పూర్తి. ఊహించని వార్తలు వింటారు.

**సింహం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. శుభ వార్తలు వింటారు.

**కన్య:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభ్యం.

**తుల:** శ్రమకు తగిన ప్రతిఫలం లభించకపోవచ్చు, ఓర్పుతో ఉండండి.

**వృశ్చికం:** అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి. నూతన వ్యక్తులతో పరిచయం.

**ధనుస్సు:** విశేష వస్తువులు లభిస్తాయి. దేవాలయాలు సందర్శిస్తారు.

**మకరం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**కుంభం:** వృథా ఖర్చులుంటాయి. అకారణంగా మానసిక వేదన చెందుతారు.

**మీనం:** భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. ముఖ్యమైన పనులు వాయిదా.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# మనమేమేటి

>> సంవత్సరం పూర్తవుతుందన్నారు. హైదరాబాద్ నగరంలో ఉన్న 3000కు పైగా వైఫై హాట్ స్పాట్‌ల ద్వారా అందిస్తున్న వైఫై విజయవంతం అయింద న్నారు. సమాజాహితం కోసం పనికిరాని సాంకేతిక పరిజ్ఞానం వృధా అనే మా ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచన మేరకు పనిచేస్తున్నా ము అన్నారు. పౌరులకు సేవలు అందించే విషయంలో దేశంలోనే తెలంగాణ మీ సేవా అత్యుత్తమమైందని ఉందని చెప్పవచ్చు. పెన్షన్లు, డ్రైవింగ్ లైసెన్సుల రెన్యువల్, ఈ ఓటింగ్ వంటి అనేక ప్రభుత్వ సేవలలో పెద్ద ఎత్తున నూతన టెక్నాలజీలను ఉపయోగించుకుంటున్న ప్రభుత్వం మాది అన్నారు. హైదరాబాద్ నగరంలో మౌలిక వసతు లతో పాటు సోషల్ ఇన్‌ఫ్రా సైతం బాగా బలోపేతం అయిందన్నారు.

గత ఎనిమిది సంవత్సరాలుగా ఒక నగరంలో అత్యధికంగా మౌలిక వసతులు కల్పించిన నగరంగా హైదరాబాద్ దేశంలోనే మొదటి స్థానంలో ఉంటుందన్నారు. ఇప్పటికే ఎస్ఆర్‌డిపి ద్వారా అనేక ప్రాజెక్టులను పూర్తిచేశామన్నారు. త్వరలోనే హైదరాబాద్ నగరంలో సంపూర్ణ మురుగునీటి శుద్దింద శాతం జరుగుతుందని, ఇంతటి ఘనత దేశంలో ఏ నగరానికి లేదన్నారు. 2050 వరకు హైదరాబాద్ నగర తాగునీటి అవసరాలను సరిపడా మౌలిక వసతులను నిర్మాణం చేస్తున్నామన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ మెట్రోతో పాటు తెలంగాణలోని ఇతర నగరాలకు కూడా ఐటి పరిశ్రమల తీసుకుపోయే విషయంలో ఐటి సంస్థలు ఆలోచన చేయాలన్నారు.

ఇప్పటికే జిల్లా కేంద్రాల్లో ఐటి పరిశ్రమకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన చేసిందని, పలు కేంద్రాలలో ఇప్పటికే ఐటి టవర్లను ఏర్పాటు చేశామన్నారు. ఆదిలాబాద్ లాంటి మారుమూల ప్రాంతాలలో ఐటి కార్యాలయాలను అందుబాటులోకి వస్తున్నాయన్నారు.

వరంగల్‌లో ఇప్పటికే పలు కంపెనీలు విజయవంతంగా తమ కార్యకలపాలను కొనసాగిస్తున్నాయన్నారు. భవిష్యత్తులో భారతదేశంలో మరిన్ని ఐటి ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీ ద్వారా వచ్చే ఉద్యోగాల విషయంలో కంపెనీలు ప్రభుత్వాలతో కలిసిపనిచే యాలన్నారు. తెలంగాణలోని బాసర ట్రిపుల్ ఐటి వంటి విద్యా సంస్థ. అక్కడున్న విద్యార్థులతో ఐటి కంపెనీలు పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంలో ఎక్కడ అభివృద్ధి చేయాలో మాకు తెలుసునన్నారు. ఐటి పరిశ్రమ ఉన్న ప్రాంతంలో మాత్రమే అభివృద్ధి చేస్తున్నామన్నది సరికాదన్నారు. హైదరాబాద్ నగరంలో 300 కిలోమీటర్ల మేర సైక్లింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేసే ప్రయత్నం జిహెచ్ఎంసి చేస్తుందన్నారు.

# ప్రభుత్వ దవఖానాలపై నమ్మకం పెంచాలి

- వైద్యులు సమయపాలన పాటించాలి
- టిఫా స్కానింగ్ సేవలు గర్భిణులకు అందేలా చూడాలి
- నెలవారీ టివివిపి ఆసుపత్రుల సమీక్షలో

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ దవఖానాల్లో మంచి వైద్య సేవలు అందిస్తూ.. ప్రజల్లో నమ్మకం పెంచాలని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అధికారులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే వైద్యులు, సిబ్బంది సమయ పాలనా పాటిస్తూ.. మంచి వైద్య సేవలను అందించాలన్నారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్(టీవీవీపీ) అధ్వర్యంలో కొనసాగుతున్న ఆసుపత్రులపై నెలవారీ సమీక్షను మంత్రి హరీష్ రావు సోమవారం నిర్వహించారు. సమీక్షలో వైద్య, ఆరోగ్య శాఖ కార్య దర్శి రిజ్వీ, టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి, పబ్లిక్‌హెల్త్ డైరక్టర్ శ్రీనివాస రావు, డీఎంఈ రమేశ్‌రెడ్డి, టీఎస్‌ఎంఎస్‌ఐడీసీ ఎండీ చంద్రశేఖరర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత వైద్య, ఆరోగ్య రంగాన్ని సీఎం కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం ఎంతో బలోపేతంచేసిందన్నారు. ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో నమ్మకం పెరిగిందన్నారు. దానిని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ దవఖానాల్లో ప్రసవం చేసుకునేందుకు 66 శాతం మంది వస్తున్నారని తెలిపారు. గత ఏడాది కాలంలో జిల్లా ఆసుపత్రులు, ఎంసీహెచ్‌లు, సీహెచ్‌సీలు, డీపీసీయులు, పాలియేటీవ్ కేర్‌లు ప్రారంభించామని.. అక్కడ పూర్తిస్థాయిలో సేవలు అందేలా చూడాల్సిన బాధ్యత సూపరింటెండెంట్స్‌పై ఉందన్నారు. ఆసుపత్రుల్లో పోస్టింగ్స్ పొందిన సీనియర్ రెసిడెంట్లు, సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ ఆయా విభాగాల వారీగా పూర్తిస్థాయిలో సేవలందించేలా చూసుకోవాలన్నారు. కొత్తగా ఉద్యోగంలో చేరిన వైద్యులు నూతనోత్సాహంతో పని చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉంటూ పేద ప్రజలకోసం పనిచేసే గొప్ప అవకాశం లభించిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రారంభించిన 56 టిఫా స్కానింగ్ సేవలు గర్భిణీలకు అందేలా చూడాలన్నారు. ఉత్తర తెలంగాణలో సీ- సెక్షన్ తగ్గించాలన్నారు. అనవసర సీ – సెక్షన్ల ద్వారా కలిగే నష్టాన్ని కౌన్సిలింగ్ ద్వారా వివరించాలన్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఆసుపత్రుల్లో పేషంట్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

## యుపిలో కాంగ్రెస్ దివంగత ఎమ్మెల్యే మనవడిని కొట్టిచంపిన దుండగులు

**మవు, జనవరి 9:** ఉత్తర్‌ప్రదేశ్‌లో దివంగత కాంగ్రెస్ ఎమ్మెల్యే కేదార్‌సింగ్ మనవడిని కొందరు వ్యక్తులు దారుణంగా కొట్టి చంపారు. మవు జిల్లాలోని కోపాగంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. పాత కక్షలతోనే కేదార్‌సింగ్ మనవడైన హిమాన్షుసింగ్(35)ను కొట్టి చంపారని స్థానిక ఎఎస్‌పి త్రిభువన్‌నాథ్ త్రిపాఠీ తెలిపారు. లైనోడోన్వార్ అనే గ్రామానికి ఓ పంచాయతీ విషయమై మాట్లాడేందుకు వెళ్లినపుడు అక్కడి కొందరితో హిమాన్షుకు వాదోపవాదాలు జరిగాయి. ప్రత్యర్థులు ఆయణ్ని కర్రలతో బలంగా కొట్టారు. స్పృహ కోల్పోయిన ఆయణ్ని మహువార్ అనే గ్రామంలో వదిలేశారు. హిమాన్షును ఆ గ్రామ ప్రజలు కొందరు సమీపంలోని ఆస్పత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ చనిపోయారని పోలీసులు తెలిపారు. ఈ హత్యపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు ఎఎస్‌పి తెలిపారు హిమాన్షు తాత కేదార్‌సింగ్ 1980లో ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఘోసి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.



దగ్ధమైన కారు.. ఇన్‌సెట్- మృతుడు ధర్మ (ఫైల్)

## కారు దగ్ధం.. ఒకరు సజీవదహనం

### వెంకటాపూర్‌లో దారుణం

### సెక్రటేరియేట్ ఉద్యోగి మృతిపై అనుమానం

**టేక్మాల్, జనవరి 9, ప్రభాతవార్త:** కారు దగ్ధం.. అందులో ఓ వ్యక్తి సజీవ దహనమైన దారుణ ఘటన మెదక్ జిల్లా టేక్మాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ శివారులో సోమవారం తెల్లవారుజామున జరిగింది. ఈ విషయం వెంకటాపూర్ గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో హుటాహుటిన ఘటనా స్థలానికి అల్లాదుర్గం సిఐ జార్జ్, టేక్మాల్ ఎస్ఐ లింగం, రేగోడ్ ఎస్ఐ సత్యనారాయణ, పాపన్నపేట ఎస్ఐలు చేరుకున్నారు. డాగ్ స్కాడ్, క్లూస్‌టీం రప్పించి విచారణ జరిపారు. మృతుడు బీమ్లా తండాకు చెందిన పాతులోత్ ధర్మ(48)గా గుర్తించారు. ఈయన ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా చేరి అనంతరం గ్రూపు2 రాసి హైదరాబాద్‌లోని సచివాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నట్లు చెప్పారు. ఎస్పీ రోహిణి ప్రియాదర్శిని ఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు. ఒకరు సజీవదహనం కావడంతోపాటు చెరువుకట్టపై రెండు లీటర్ల పెట్రోల్ బాటిల్, దగ్ధమైన కారు పక్కన బ్యాగు పడిఉన్నాయి. దీంతో అనుమానాలకు తావిస్తున్నందున అనుమానాస్పదస్థితి మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు, కొడుకు ఉన్నారు. భార్య మిలా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఆసుపత్రికి తరలించారు.

## అంగన్‌వాడీ సూపర్‌వైజర్ల పరీక్షకు 62 శాతం హాజరు

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలో అంగనా వ్వాడీ కేంద్రాలకు సంబంధించి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా జరిగిన పరీక్షలకు 62 శాతం అభ్యర్థులు హాజరైనట్లు ఆ శాఖ కమిషనర్ దివ్య తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటనలో రాష్ట్ర వ్యాప్తంగా 181 సూపర్‌వైజర్ పోస్టుల భర్తీకి సంబంధించి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో ఈ పరీక్ష జరిగిందన్నారు. ఈ రాత పరీక్షకు 26,751 మంది దరఖాస్తు చేసుకోగా, 22,921 మంది హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపారు. వీరిలో రాత పరీక్షకు దాదాపు 16,690 మంది హాజరయ్యారని వివరించారు. ఉదయం జరిగిన పేపర్ 1 పరీక్షకు 16,623 మంది, మధ్యాహ్నం నిర్వహించిన పేపర్ 2 పరీక్షకు 16,690 మంది రాశారని పేర్కొన్నారు.

## ఐటీ కారిడార్‌లో ఆర్టీసి సైబర్ లైనర్‌లు

### ప్రారంభించిన సంస్థ ఛైర్మన్ గోవర్ధన్

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్లో పని చేసే ఉద్యోగులకోసం ప్రత్యేకంగా ఆర్టీసీ సైబర్ లైనర్ ఏసీ మినీ బస్సులను అదుబాటులోకి తీసుకొచ్చింది. ఇందుకు ప్రత్యేకంగా డిజైన్ చేసిన ఈ మినీ బస్సులు ఏసీని కూడా కలిగి ఉంటాయి. ఈ బస్సులకు హైదరాబాద్‌లో సోమవారం ఆర్టీసీ ఛైర్మన్ బి గోవర్ధన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టుగా నడిపే ఈ బస్సులు ఐటీ ఉద్యోగులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ బస్సుల్లో ప్రత్యేకంగా ట్రాకింగ్, వైఫై సవేలతో పాటు, మహిళా ఉద్యోగులకు రక్షణగా ఉంటాయని చెప్పారు. 18 సీట్ల సామర్థ్యం కలిగిన ఈ సైబర్ లైనర్ బస్సులు మెట్రోను అనుసంధానం చేస్తూ రాయదుర్గం నుండి డిఎల్ఎఫ్ ప్రదేశాలకు నడుపుతున్నట్లు తెలిపారు. సొంత వాహనాల్లో ట్రాఫిక్ రద్దీ ఇబ్బందుల కంటే సైబర్ లైనర్ బస్సుల్లో ప్రయాణించడం సుఖవంతంగా ఉంటుందని పేర్కొన్నారు. సోమవారం నుండి శుక్రవారం వరకూ తొలుత 10 బస్సులతో ప్రారంభించి, రద్దీని బట్టి మరిన్ని సర్వీసులకు విస్తరించే అవకాశం ఉంటున్నారు. తదుపరి ఏళ్ల తరబడి సంస్థ బస్సుల్లో ప్రయాణిస్తున్న 10 మంది ఉత్తమ ప్రయాణీకులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎండి సజ్జనార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తర్వులు వచ్చేదాకా మాస్టర్‌ప్లాన్ ఫైనల్ చేయొద్దు: హైకోర్టు

### కామారెడ్డి మాస్టర్ ప్లాన్ కేసు విచారణ బుధవారానికి వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 9:** కామారెడ్డి మాస్టర్ ప్లాన్ వివాదంలో రైతుల అభ్యంతరాలపై వైఖరి ఏమిటో తెలపాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వం నుంచి సమాచారం తెలుసుకుని చెప్పేందుకు అడ్వొకేట్ జనరల్ సమయం కోరడంతో విచారణ బుధవారానికి వాయిదా వేసింది. ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ పక్కనే ఉన్న పట్టా భూములను ప్రజా అవసరాల కోసం కేటాయించారని, దీనిని వ్యతిరేకిస్తూ రామేశ్వర్‌పల్లెకు చెందిన రైతులు దాఖలు చేసిన పిటీషన్‌పై సోమవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఉదయం రైతుల తరఫున వాదనలు విన్న న్యాయస్థానం ప్రభుత్వ వివరణ కోసం అడ్వకేట్ జనరల్ విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. కేసును మధ్యాహ్నానికి పాస్ ఓవర్ చేసింది. ధర్మాసనం ఎదుట హాజరైన అడ్వొకేట్ జనరల్ కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కోరడంతో న్యాయమూర్తి అందుకు అంగీకరించారు. అంతకు ముందు కామారెడ్డి మాస్టర్ ప్లాన్‌ను ఫైనలైజ్ చేయొద్దని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. కోర్టు తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు యధాతథస్థితి కొనసాగించాలని స్పష్టం చేసింది.

మాస్టర్ ప్లాన్ కారణంగా భూములు కోల్పోతున్న రైతులు ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ హైకోర్టును ఆశ్రయించగా, రైతుల తరఫున సీనియర్ అడ్వొకేట్ సృజన్ కుమార్‌రెడ్డి వాదనలు వినిపించారు. స్థిరాస్థి వ్యాపారుల ప్రయోజనాల కోసమే మాస్టర్ ప్లాన్ తయారు చేస్తున్నారని, రైతుల అభిప్రాయాలు కూడా తీసుకోవడం లేదని పేర్కొన్నారు.

కోర్టులో విచారణ తేలే వరకు మాస్టర్ ప్లాన్‌పై తుది నిర్ణయం తీసుకోకుండా ఆదేశించాలని, రైతుల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకునేలా కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. రైతుల తరఫున ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఏ పాల్ హైకోర్టుకు వచ్చారు. వాదనల్లో జోక్యం చేసుకున్న కెఏ పాల్ రైతులకు అన్యాయం జరుగుతోందని, దీని వెనుక భారీ కుట్ర ఉందని, తన వాదనలు కూడా వినాలని కోరారు. కామారెడ్డి మాస్టర్ ప్లాన్ వివాదంపై ప్రజాప్రయోజన పిటీషన్ దాఖలు చేసి తానే స్వయంగా వాదించినున్నట్లు ఆయన పేర్కొన్నారు. డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ రైతులను ఇబ్బంది పెట్టేలా ఉందని, రామేశ్వర్ పల్లి రెవెన్యూ గ్రామంలోని వందల ఎకరాల ప్రభుత్వ భూమిని పట్టణాభివృద్ధి ప్రాంతంగా చూపించటం అనేక అనుమానాలకు తావిస్తుందని కేసు వేసిన రైతులు చెబుతున్నారు. కాగా, రైతుల అభ్యంతరాలపై ప్రభుత్వ స్పందన ఏమిటో తెలుసుకొని చెప్పాలని హైకోర్టు ఏజీని ఇదేశిస్తూ విచారణను ఎల్లుండికి వాయిదా వేసింది.

ఎంఎల్ఏలకు ఎర కేసు..

## విచారణ నేటికి వాయిదా

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఎంఎల్ఏలకు ఎర కేసు విషయమై సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పుపై ప్రభుత్వం చేసిన అప్పీలుకు సంబంధించి హైకోర్టులో జరుగుతున్న విచారణ మంగళ వారానికి వాయిదా పడింది. ఈ కేసులో సర్కారు అప్పీలును సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది దుశ్య ంత్ దవే తీవ్రంగా ఖండించడంతో పాటు ప్రభుత్వం తరఫున ఆయన తన వాదనలు వినిపిస్తుండడం తెలిసిందే. సోమవారం కూడా ఆయన తన వాదనలను ఆన్‌లైన్ ద్వారా వినిపించారు. ఈ కేసులో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పు ఎంతమాత్రం సమ్మతం కాదని, ఈ కేసును సిబిఐకి ఇవ్వడం ఏకపక్షంగా వుందని ఆయన పేర్కొన్నారు. ఇదే సమయంలో ఎంఎల్ఏలకు ఎర కేసులో నిందితులుగా వున్న రామచంద్ర భారతి, సింహ యాజులు, నందకుమార్‌ల తరఫున వాదించిన న్యాయవాది తన వాదనలను వినిపించారు. ఈ కేసును సిబిఐకి బదలాయించడం సరైం దేనని ఆయన వాదించారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు దీనిపై విచా రణను మంగళవారం మధ్యాహ్నం వర్చువల్‌గా చేబడతామని పేర్కొంది.

## యుపి రోడ్డు ప్రమాదాల్లో ఏడుగురి మృతి

- మృతుల్లో ముగ్గురు నేపాలీలు

**లక్నో, జనవరి 9:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని లక్నో..ఆగ్రా ఎక్స్‌ప్రెస్‌వేలో జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో మొత్తం ఏడుగురు మృతి చెందారు. ఇందులో ఒక ప్రమాదం కన్నౌజ్ జిల్లా పిపరౌలీ గ్రామం వద్ద జరిగింది. ఇక్కడ స్లీపర్ బస్సును ట్రక్కు ఢీకొనడంతో బోల్తా పడింది. బస్సులో మొత్తం 30మంది ప్రయాణిస్తుండగా..వారిలో ముగ్గురు మరణించారు. 18మంది గాయపడ్డారు. ప్రమాదానికి గురైన బస్సు ఢిల్లీలోని ఆనంద్ విహార్ నుంచి వస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుల్లో ఇద్దరు మహిళలు కాగా, మరొకరు 11 ఏళ్ల బాలుడు. గాయపడినవారిని తీర్వాలోని వైద్య కళాశాల ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. పొగమంచు వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు చెబుతున్నారు. మరో ప్రమాదం ఉన్నావోలోని అవురాస్ ప్రాంతంలో జరిగింది. వేగంగా వెళ్తున్న బస్సు ట్రక్కును ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. బస్సు గుజరాత్‌లోని రాజ్‌కోట్ నుంచి నేపాల్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు నేపాలీలు, బస్సు డ్రైవర్ మృతి చెందారు. మరో



ఆరుగురు గాయపడ్డారు. వీరిలో నలుగురు నేపాలీలు. గాయపడినవారిని ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రమాద సమయంలో బస్సులో 60మంది ప్రయాణికులున్నారు.

## దేశ వ్యాప్తంగా 15 శాతం పెరిగిన విద్యుదుత్పత్తి

### భవిష్యత్తులో భారీగా పెరగనున్న డిమాండ్

### ఇప్పటికే 4.5 గిగావాట్లు కొనుగోలుకు చర్యలు

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్లలో ఉత్పత్తి 15 శాతం మేర పెరుగుదల నమోదైంది. డిసెంబరు నెలలో 98,443 మిలియన్ యూనిట్ల మేర జెన్‌కోలు విద్యుత్ ఉత్పత్తి చేశాయి. దేశంలోని మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో బొగ్గు ఆధారిత థర్మల్ విద్యుత్ కేంద్రాల వాటా 76.59 శాతానికి చేరింది. గత ఏడాదితో మొత్తం విద్యుత్ ఉత్పత్తిని పోలిస్తే గత నెలో 13.65 శాతం పెరిగింది.

జల విద్యుత్ ఉత్పత్తి 5.94 శాతం పెరిగి 9,132 మిలియన్ యూనిట్లకు చేరింది. వచ్చే రోజుల్లో విద్యుత్ ఉత్పత్తి మరింత పెరిగే అవకాశం ఉందని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. కాగా వచ్చే వేసవి కాలంలో దేశంలో విద్యుత్‌కు భారీగా డిమాండ్ పెరుగుతుందని అంచనా వేసిన కేంద్రం అందుకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి సంస్థలైన జెన్‌కోలను అప్రమత్తం చేసింది. విద్యుత్ ఉత్పత్తికి ఎటువంటి అంతరాయం కలుగకుండా అవసరమైన బొగ్గును కూడా సరఫరా చేసేందుకు ప్రణాళికను సైతం రూపొందించింది.

ఇదే సమయంలో వచ్చే వేసవి కాలంలో అధిక డిమాండ్ నమోదయ్యే నేపధ్యంలో దేశంలోని అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు ఎటువంటి అవాంతరాలు లేకుండా ఉండేందుకు కేంద్రం ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా విద్యుత్ ఉత్పత్తి చేసే కంపెనీలైన జెన్‌కోల నుండి 4.5 గిగావాట్ల మేర కొనుగోలు చేసేందుకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ బిడ్‌ల ప్రక్రియ చేపట్టింది. డిసెంబరు నెలతో బిడ్లు దాఖలు చేసేందుకు గడువు ముగిసింది. వచ్చిన బిడ్లను త్వరలో ఖరారు చేయనున్నారు. దీర్ఘకాలిక, మధ్యకాలిక విద్యుత్ సరఫరా కోసం టారిఫ్ ఆధారిత పోటీ బిడ్డింగ్‌ను విజయవంతంగా నిర్వహించే బిడ్డర్ కోసం బొగ్గు కేటాయించబడుతుంది. మిగులు విద్యుత్ లభ్యత లేదా ఉత్పత్తి సామర్థ్యం ఉన్న రాష్ట్రాలు ఈ బిడ్డింగ్‌లో పాల్గొనే అవకాశం కల్పించింది. ఎంపికైన జెన్‌కో సంస్థలు సరఫరా ఐదేళ్ల కాలపరిమితి వరకూ ఏప్రిల్ నెల నుండి కరెంటు సరఫరాను ప్రారంభించనున్నాయి. ఇందుకుగాను జెన్‌కోలకు విద్యుత్ ఉత్పత్తి నిమిత్తం అదనపు బొగ్గు కూడా కేటాయించనుంది.

విద్యుత్ సరఫరా నిమిత్తం ఎంపికైన విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు సరఫరా చేసేందుకు గాను ఈ కొత్త సంవత్సరానికి దాదాపు 27 మిలియన్ టన్నుల బొగ్గును కేటాయించాల్సింగా కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖను విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు కోరారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II
1st FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT: HYDERABAD
OA/747/2022

ICICI BANK LIMITED ...Applicant
AND
ARUNASRI TOURS AND TRAVELS & OTHERS ...Defendants

To,
1. ARUNASRI TOURS AND TRAVELS REPRESENTED BY PROP. ARUNA UMMADISHETTY, D-BLOCK, 3RD FLOOR, D24 SWAGRUHA APTS, NEAR USHA MULLAPUDI COMON, KUKATPALLY, MEDCHAL DISTRICT, TELANGANA-72, Suryasaitoursandtravela@gmail.com 9703312121.
ALSO AT:
ARUNASRI TOURS AND TRAVELS REPRESENTED BY PROP. ARUNA UMMADISHETTY ARUNASRI TOURS AND TRAVELS REPRESENTED BY PROP. ARUNA UMMADISHETTY, P:- 21-375, YELLAMMABANDA, NEAR GANDHI STATUE, KUKATPALLY, HYDERABAD-72
ALSO AT:
ARUNASRI TOURS AND TRAVELS REPRESENTED BY PROP. ARUNA UMMADISHETTY, NEAR KANAKA DURGA TEMPLE YELLAMMABANDA, K.V. RANGA REDDY, KUKATPALLY, MEDCHAL DISTRICT, TELANGANA-72, Suryasaitoursandtravela@gmail.com 9703312121.
2. SURYA SAI TOURS AND TRAVELS, REPRESENTED BY PROP. ARUNA UMMADISHETTY, D-BLOCK, 3RD FLOOR, D24 SWAGRUHA APTS, NEAR USHA MULLAPUDI COMON, KUKATPALLY, MEDCHAL DISTRICT, TELANGANA-72, suryasaitoursandtravels@gmail.com 9703312121
ALSO AT:
SURYA SAI TOURS AND TRAVELS, REPSESENTED BY PROP ARUNA UMMADISHETTY, 2-133, YELLAMMABANDA, NEAR KANAKA DURGA TEMPLE K.V. RANGA REDDY, KUKATPALLY, MEDCHAL DISTRICT, TELANGANA-72, suryasaitoursandtravels@gmail.com 9703312121
3. UMMADISHETTY MOHAN RAO, S/O. SUBBANNA UMMADISHETTY, AGED: 49, OCC: BUSINESS, 2-133, YELLAMMABANDA, NEAR KANAKA DURGA TEMPLE K.V. RANGA REDDY, KUKATPALLY, MEDCHAL DISTRICT, TELANGANA- 72, suryasaitoursandtravels@gmail.com 9703312121

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

Please take the summons in the above O.A. filed by the Applicant for Recovery of money of **Rs.1,54,47,957.88/-(Rupees One Crore Fifty Four Lakhs Forty Seven Thousand Nine Hundred and Fifty Seven and Eighty Eight Paise) As on 16-07-2022** against the Defendants No.1 to 4. The Hon'ble Tribunal ordered summons to you by day of paper publication in **"VAARTHA" Telugu** edition daily newspaper in "HYDERABAD" edition and posted the matter **15.02.2023.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed For should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **15.02.2023** at **10.30 a.m** at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni complex, Abids, Hyderabad- 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this 6th day of January, 2023.

**(By order of the Court)**
**Registrar**
**Debts Recovery Tribunal - II**
**Hyderabad.**

## భీమిరెడ్డి నరసింహారెడ్డి జీవితం నేటి రాజకీయ మార్పు పోరాటాలకు స్ఫూర్తి




సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రజాకవి జయరాజ్

- ప్రజాకవి జయరాజ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 9, ప్రభాతవార్త:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి జీవితం నేటి రాజకీయ సామాజిక మార్పు కోసం జరిగే పోరాటాలకు స్ఫూర్తి అని వక్తలు పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు బీమిరెడ్డి నర్సింగారెడ్డి(బిఎన్) శతజయంతి వార్షికోత్సవాల సందర్భంగా సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన 'తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం స్ఫూర్తి రాజకీయ అంశాలపై బిఎన్ ప్రభావం' అంశంపై ఎంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ఎంసిపిఐ జాతీయ కార్యదర్శి మద్దికాయల అశోక్ మాట్లాడుతూ నాడు వెట్టిచాకిరి విముక్తి వ్యతిరేకంగా నిజామ్, రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన మహత్తర పోరాటంలో మడమ తిప్పని నాయకుడిగా పోరాటం నిర్వహించిన బిఎన్ సాయుధ పోరాటం అనంతరం దేశ రాజకీయ సామాజిక అంశాలకు ఎంత స్ఫూర్తిగా నిలిచారన్నారు. భీమిరెడ్డి నరసింహారెడ్డి సామాజికంగా ఆయన కోరుకున్న మార్పు నేటి పెట్టుబడిదారి దోపిడివర్గ పార్టీలలో కొరవడిందని, వీటికి వ్యతిరేకంగా స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కందిమల్ల ప్రతాపరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వేరు బిఎన్ జీవితం వేరు కాదని, ఆనాడు అట్టడుగువర్గాలను కూడగట్టి నిజామ్ రజాకార్లను భూస్వాములను గ్రామాల నుంచి తరిమికొట్టేందుకు ఏర్పడిన చారిత్రక పోరాటంలో ఆరుగురు అగ్రనాయకులలలో బిఎన్ ఒకరని అన్నారు. కమ్యునిస్టుల ఐక్యత కోసం ఎంతో పరితపించారన్నారు. ప్రజాకవి జయరాజ్ మాట్లాడుతూ మన అందరికి ఉద్యమాల దివిటి బిఎన్ అని అన్నారు. గ్రామాలలో దొరలను తరిమికొట్టిన ఘనత, నిజామ్ రజాకార్లను ఉరుకించి కొట్టిన ఘనత, ఆ తర్వాత యూనియన్ సైన్యాలు ఎదుర్కొని వీరోచితంగా సాయుధ పోరాటం నడిపిన ఘనత పోరాట భీముడు(బిఎన్) అని కొనియాడారు. దేశంలో ఒక సామాజిక స్ఫూర్తి ఒక రాజకీయ దిక్షత కలిగిన ఎర్రజెండా పార్టీలలో అమరజీవులు మద్దికాయల ఓంకార్, భీమిరెడ్డి నరసింహారెడ్డిలు పయనించిన ఎంసిపిఐ(యు) పార్టీ కనిపిస్తుందని అన్నారు. ఈ సభలో మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, ఎంసిపిఐ(యు) పొలిట్‌బ్యూరో సభ్యుడువల్ల ఉపేందర్‌రెడ్డి, బిఎల్ఎఫ్ ఛైర్మన్ నల్ల సూర్యప్రకాశ్, ఎస్‌యుసిఐ(ఎస్) రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.మురహరి, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యుడు కె.గోవర్ధన్, సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యుడు జేవీ.చలపతిరావు, అరుణోదయ సాంస్కృతిక సమైక్య తెలుగు రాష్ట్రాల కన్వీనర్ విమలక్క, ప్రజాగాయకులు నల్లగొండ గద్దర్, కొత్తగట్టు మల్లయ్య, సుందరి, జగన్, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేశ్ రాజా తదితరులు ప్రసంగించారు.

వార్త

కాగితం మీద రాసింది చెరపగలం కాని మాటలను వెనక్కి తీసుకోలేం.

-హార్స్

# రాజకీయాల్లో పెరుగుతున్న నేరచరితులు

పేదరికం, వ్యాధులు, ధనం, వస్తుంటాయి, పోతుంటాయి. కానీ కీర్తి,జ్ఞానం, విద్య వస్తేపోవు. అలాగే యవ్వనం, పరువు పోతేరావు. ఇక పాపం, పుణ్యం నీడలా వెంట వస్తాయని పెద్దలు అంటారు. అందుకే ప్రజాసేవ చేయాలనుకునేవారు గతంలో ఎంతో నీతినియమబద్ధంగా తమ ప్రవర్తన, వ్యవహారశైలి, నడవడిక ప్రతినిత్యం వెయ్యికళ్లు గమనిస్తుంటాయనే భయం, జంకు వారిలో ఉండేది. అందుకే రాజకీయాల్లో ప్రవేశించి మరింత ఎత్తుకు ఎదగాలనుకునేవారు ప్రతి అడుగు ఎంతో ఆచితూచి వేసేవారు. అవినీతి, ఆశ్రిత పక్షపాతం వీటన్నింటిని మించి ప్రవర్తన పట్ల ఎంతో జాగ్రత్తలు తీసుకునేవారు. గ్రామ సర్పంచులు, రాజకీయ ప్రవేశం చేసినవారు అంచెలంచెలుగా సమితి అధ్యక్షులుగా,శాసనసభ్యులుగా, పార్లమెంట్ సభ్యులుగా రాష్ట్రమంత్రులు, ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రుల స్థాయికి ఎదిగినవారెందరో ఉన్నారు. కానీ ఇప్పుడు మారిన,మారుతున్న పరిస్థితుల్లో అన్ని రంగాల తోపాటు రాజకీయ రంగం కూడా కలుషితమైపోయింది. రాజకీయాల్లో నేరచరితులు అంతకంతకు పెరిగిపోతుండడం పట్ల ప్రజాస్వామ్యవాదులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే ముందు పెట్టుబడి, తర్వాత రాబడి,తిరిగి పెట్టుబడి మళ్లీ రాబడి ఇలా రాజకీయం ఒక విషవలయంగా మారిపోయింది. పార్టీలు కూడా ప్రజాసేవ, వ్యక్తిగత ప్రవర్తన, గత చరిత్ర వంటివి పక్కన పెట్టి ఎంత ఖర్చుపెట్టుకుంటారు? పార్టీకి ఎంత ఇస్తారు? కుల బలం ఏమిటి? తదితర అంశాలు పరిగణనలోకి తీసుకొని టిక్కెట్లు కేటాయిస్తున్నారు. ఈ పార్టీ, ఆ పార్టీ అనికాదు. దాదాపు అన్ని పార్టీలూ ఇదే బాటలో నడుస్తున్నాయి.తమ పార్టీ అభ్యర్థులను ఏమిచేసి అయినా గెలిపించుకొని అధికారాన్ని కైవసం చేసుకోవాలనే ఆరాటంలో నైతిక విలువలకు తిలోదకాలు ఇస్తున్నారు. ఈ ఆరాటపోరాటంలో చేయకూడని, చేయరాని పనులుకూడా చేస్తున్నారు.రాజ్యం వీరభోజ్యం అన్న రాజులనాటి సూక్తిని అమలు చేస్తూ అనేకమంది నేరస్తులను బరిలోకి దింపుతున్నారు.అందుకే ఎన్ని చట్టాలు చేసినా, మరెంత పకడ్బందీగా ఏర్పాట్లు చేసినా కొన్ని ప్రాంతాల్లో పోలింగ్ సమయాల్లో దౌర్జన్యాన్ని నిలువరించలేకపోతున్నారు. రాజకీయ అవినీతిని నిర్మూలించకుండా దేశంలో అవినీతిని పారద్రోలడం సాధ్యంకాదనే విషయం పాలకులతో పాటు అందరికి తెలిసిందే. ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బులు వెదజల్లుతున్నారు. చట్టంలోని లొసుగులను అడ్డంపెట్టుకుని కొన్ని పార్టీలు ఈ ధనసేకరణకు పాల్పడుతున్నాయి. విరాళాల కోసమే ఏర్పడుతున్న పార్టీలు కూడా లేకపోలేదు. ఇది ఇప్పటికిప్పుడు కొత్తగా పుట్టింది కాకపోయినా ఎప్పటి నుంచో ఉందికానీ రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఫలితంగా ఎంత ప్రజాసేవా చేసినా,మరెంత ఆదర్శణీయంగా, అనుకరణీయంగా నడవడిక ఉన్నా డబ్బులేకపోతే ఎన్నికల వైపు కన్నెత్తిచూసే పరిస్థితిలేదు. ఇదిక్రమేపీ ప్రజాస్వామ్య ఉనికినే ప్రశ్నించేస్థాయికి ఎగబాకుతున్నది. కొన్ని రాజకీయ పార్టీలు విరాళాల రూపేణ నల్లధనాన్ని మార్చుకునేందుకు ఉద్భవించాయనే ఆరోపణలను తోసిపుచ్చలేం. గ్రామస్థాయి నుండి శాసనసభ, లోక్‌సభ, ఒక్కటేమిటి ఏ ఎన్నికలు అయినా కోట్లాది ధనం నీరులా ప్రవహింప చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మొన్న తెలంగాణలో మునుగోడు శాసనసభ నియోజకవర్గానికి జరిగిన ఉపఎన్నికలకు అందరూ వందలాది కోట్లు గుమ్మరించారు. ఏ ఎన్నికలు జరిగినా కోట్లాది రూపాయలు వెచ్చించాల్సిందే. అయితే వీటిని నియంత్రించేందుకు ఎన్నోచట్టాలున్నాయి. మరెన్నో నిబంధనలు ఉన్నాయి. కానీ వాటిని అమలు చేయాల్సిన అధికారుల్లో చిత్తశుద్ధి లేదేమోననిపిస్తున్నది. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కూడా నేరచరితుల విషయంలో రాజకీయ పార్టీలకు ఎన్నో మార్గదర్శకాలను సూచించింది. రాజకీయ పార్టీలు తమ వెబ్‌సైట్‌లో నేరచరిత్ర ఉన్నవారి వివరాలను నమోదు చేయాలని ఆదేశించాయి.అలాగే పెండింగ్‌లో ఉన్నక్రిమినల్ కేసులవివరాలు కూడా తెలియ చేయాలని స్పష్టం చేసింది. నేరచరిత్ర ఉన్న వ్యక్తులను పోటీకి నామినేట్ చేస్తే అందుకు రాజకీయ పార్టీలు సరైన కారణాలు చూపగలగాలని, అలాగే నేరారోపణలు లేవనే అభ్యర్థిని ఎందుకు నిలబెట్టలేకపోయాయో కారణాలను వివరించాలనికూడా కోరింది. పార్టీలు ఇచ్చిన సమాచారాన్ని సామాజిక మాధ్యమ వేదికలతోపాటు ఒక స్థానిక భాష, ఒక జాతీయ వార్తాపత్రికలో ప్రచురించాలనే నిబంధనలు కూడా పొందుపరిచారు. అంతేకాదు వీటిని రాజకీయ పార్టీలు పాటించకపోతే కోర్టు ఆదేశాలు ధిక్కరించినట్లుగా భావించి ఎన్నికల కమిషన్‌నోటీసు జారీచేయాలని కూడా ఆదేశించారు. ఇన్ని చట్టాలు,నిబంధనలు స్పష్టంగా ఉన్నా నేరచరితులను రాజకీయాల్లో ప్రవేశించకుండా నిరోధించలేకపోతున్నారు. దీంతో ఎన్నికల ప్రక్రియ ఒక ప్రహసనంగా మారుతున్నది. ప్రజాస్వామ్య మనుగడకు ఎన్నికలుప్రాణం వంటివి అనేది కాదనలేని వాస్తవం. ఆ ఎన్నికలకు ఎన్నికల కమిషనే ఊపిరి. ఎందుకోఏమోకానీ ఎన్నికల కమిషన్ కూడా అంత సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నదనే విమర్శలు మూటకట్టుకుంటున్నది. ఎన్నిచట్టాలు చేసినా,మరెన్ని సవరణలు చేసినా, ఇంకెన్ని నిబంధనలు విధించినా అమలుచేసే అధికారులదే కీలక పాత్ర.అందులో విఫలమైతే చేయగలిగింది ఏమీఉండదు. ఏదిఏమైనా రాజకీయాలు సంపన్నుల గుత్తసొత్తుగా మారిపోతున్నాయి. నిజాయితీపరులు, సామాన్య కార్యకర్తలు ఎన్నికలకు దూరమైపోతున్నారు.పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్య ఉనికే ప్రశ్నార్థకంగా మారక తప్పదు.

# విద్యాసంక్షోభానికి బాధ్యులెవరు?

**ప్రభుత్వవిద్యారంగ పరిరక్షణ బాధ్యతను పాలకులు ఒకరిపై ఒకరు ఆ నెపాన్ని తోసేసే విధానాలు విడనాడాలి. ఉమ్మడి బాధ్యతను విస్మరించకండి. జీవితాంతం గుర్తుండేలా ప్రాథమిక అంశాలపై లోతైన అవగాహన కల్పించే, సొంతకాళ్లపై నిలబడే శక్తినికలిగించే విధంగా పాఠ్యప్రణాళికలు రూపొందించాలి. ఆ విధానాలు విద్యకు సార్థకత చేకూర్చాలి. పాఠశాల విద్యకు పరిపుష్టి నింపకుండా ఏఒక్క ప్రయత్నం చేయకుండా ఆర్భాటంగా ఎన్ని పథకాలు ఎన్నివిధానాలు వచ్చినా కనీసఫలితాలు ఇవ్వలేవని గ్రహించి పాలకులు ప్రాథమిక విద్య ప్రాముఖ్యతను గ్రహించి, రాబోవు 50 ఏళ్లలో అవసరాలను శాస్త్రీయంగా మదింపు చేసి ఆయా రంగాల్లో విద్యార్థులను తయారు చేయాలి.**



మేకిరి దామోదర్

మానవ సమాజ వికాసానికి మనదేశ సర్వతోముఖాభివృద్ధికి మూలాధారం విద్య.ఇలాంటి విద్యావ్యవస్థలోని తొలి అడుగైన పాఠశాల విద్యకు సర్వహంగులతో పరిపుష్టి నింపి,రేపటి తరం మేలైన భవిష్యత్తుకు పాలకులు బాటలు వేయాల్సి ఉంది. కాని 1991లో వచ్చిన నూతన ఆర్థిక సంస్కరణల మూలంగా ప్రపంచీకరణ,సరళీకరణ,ప్రైవేటీకరణ లాంటి పాలకుల విధానాలతో విద్యావ్యవస్థలోకి వ్యాపార ధోరణులు ప్రవేశించాయి. దీనితో ప్రభుత్వఆధీనంలో ఉండవలసిన విద్యను అంగడి సరుకును చేశారు.ఇలా ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణతో నేడు 'చదువు కుంటే రావడం కాస్త, చదువును కొనుక్కుంటేనే' వస్తుందనే పరిస్థితి దాపురించింది. గతంలో 1964లోని 'కొఠారి కమిషన్' మనదేశవ్యాప్తంగా విద్యావ్యవస్థ పరిస్థితులను అధ్యయనం చేసి, విద్యాభివృద్ధికి కొన్ని అతివిలువైన, ఆచరణాత్మక సూచనలు చేసింది. వీటిని అమలు చేయకపోవడంతోపాటు మారిన పాలకుల పాలనా విధానాలవలన విద్యావ్యాపార ధోరణులు పెరిగి లాభార్జనే ధ్యేయంగా కొనసాగుతుంది. విద్యావ్యవస్థపూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని, ఉచితంగా నిర్బంధంగా నాణ్యమైన విద్యను అందించాలని రాజ్యాంగంలో పొందుపరుచుకున్న విధానాలు నేడు అమలు జరగడం లేదు. గత కొన్నాళ్లుగా ప్రభుత్వాలలో ప్రభుత్వ విద్యారంగాన్ని బతికించుకోవాలనే స్ఫూర్తి చిత్తశుద్ధి లోపించడం వలన సర్కారీ విద్య అష్టకష్టాలు, అరకొర వసతులతో కూనరిల్లుతుంది. ఒకవైపు ప్రభుత్వాలు విద్యను వ్యాపార వస్తువుగా చేసి మరోవైపు సమాజంలో విలువలు సామాజికస్పృహ నైతికత ఆశించడం వృధా ప్రయత్నమే. ఇది సరిపోదు అన్నట్టు ప్రభుత్వాలు అరకొర మౌలికవసతుల తోడుగా కనీస అవసరాలు తీర్చకుండా నిధులు, నియామకాలు జరపకుండా దశాబ్దాలుగా కాలం వెళ్లదీస్తున్నారు. ఎన్నో పథకాలు, ఎన్నో ఆర్భాట ప్రకటనలు జోరు ప్రచార హోరు చేస్తూ సంవత్సరానికో కొత్త బోధన విధానాలు ప్రభుత్వవిద్యలో ప్రవేశపెడుతూ ప్రయోగశాలగా మార్చారు. నూతన విద్యావిధానం 1986లో ఓబిబి (ఆపరేషన్ బ్లాక్ బోర్డు) ఆ తరువాత గుణాత్మకవిద్య పేరుతో క్యూఐపి క్వాలిటీ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం, 2005-06లో సిఎల్ఐపి చిల్డ్రన్ లాంగ్వేజ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం, 2008-09లో సిఎల్ఎపి చిల్డ్రన్ లెర్నింగ్ ఎన్‌హాన్స్‌మెంట్ ప్రోగ్రాం, వీటిలో భాగంగా 'ఎబిసిప్రోగ్రాం, ఎల్ఈపి, 3ఆర్‌సి 2020లో రీడ్ ఎంజాయ్ డెవలప్మెంట్. నేడు తొలిమెట్టు ఎఫ్ఎల్ఎన్ పునాదిస్థాయి అక్షరాస్యత, గణిత సామర్థ్యాలు, భాషా సామర్థ్యాలు పిల్లలు సాధించాలని ఏర్పాటు చేసినట్లుగా చెబుతున్నారు. వీటితోపాటు పిల్లలు తాము చదువుతున్న తరగతుల సామర్థ్యాలను అన్నింటిని కూడా కొనసాగింపుగా సాధించాలంటున్నారు. గతం నుండి ఈ విధానాలు తెస్తూ, ప్రతిసారి ప్రారంభంలో బోధన విధానాలు అద్భుతంగా అనిపిస్తూ, క్షేత్రస్థాయిలో విఫలం అవుతున్నాయి. ఇవి గత అనుభవాలు నిజమే కదా! ఆ తర్వాత మళ్లీ కొత్తప్రయోగం, పాత విధాన లోపాలను ఏకరువు పెడుతున్నారు. ఇలా 75ఏళ్లలో విద్యారంగం ఎక్కడ వేసిన గొంగళిఅక్కడే అన్న చందంగా మారినది.ప్రభుత్వాలు చెప్పుతున్నట్లు ఇవి మంచి విధానాలే అయినప్పుడు వీటిని ప్రైవేట్, కార్పొరేట్ విద్యారంగాల్లో ఎందుకు అమలు చేయలేకపోతున్నారు. వారికేమో బోధనలో స్వేచ్ఛ, వారి బోధన విధానాలపై గాని పర్యవేక్షణపైగాని ఎలాంటి ఆంక్షలు లేవు.ప్రభుత్వాలు చూసిచూడనట్లు వ్యవహరించడం నిజంకాదా! ప్రభుత్వరంగంలో విఫల ప్రయత్నాలు, ప్రయోగాలు ఫలితం లేని వాటిని ప్రయోగించి పిల్లల భవిష్యత్తును అంధకారం చేయడం భావ్యమా! మరి నేడు పాఠశాల విద్య నుంచి మన సమాజం ఏం ఆశిస్తున్నది? నేటి చిన్నారులు రేపటి బాధ్యతగల పౌరులుగా ఎదిగేందుకు నైతిక విలువలు ఉగ్గుపాలతో ప్రాథమిక స్థాయి నుండి పట్టించడం, విద్యార్థుల ఆసక్తులు, అంతర్గత నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించడం, పేజీలకొద్దీ అనవసర విషయాలను పిల్లల మెదల్లోకి నెట్టకుండా ఉండడం, సమకాలీన పోటీ ప్రపంచంలో ఎలానెగ్గకు రావాలో నేర్పడం, విమర్శనాత్మక ఆలోచన.సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంపొందించడం,పిల్లల భావోద్వేగ వైఖరులను మెరుగుపరచడం, అలాగే క్రమం తప్పని వ్యాయామం, క్రీడలు, ఆరోగ్యస్పృహ కల్పించడం వంటివి మొదలగు వాటికి పాఠశాలలు వాస్తవంగా వేదికలు కావలసి ఉంది.మరి పాలకులు మారినప్పుడల్లా వారి ఆలోచనలకు అనుగుణంగా పాఠ్యప్రణాళికలు మార్చుతున్నారు. ఉపాధ్యాయుల చేతిలో కొన్ని పుస్తకాలు పెట్టి ప్రయోజనంలేని విఫల ప్రయోగాలు చేస్తూ, బోధించమడం చూస్తున్నాం. కానీ ప్రపంచంలో కొన్ని దేశాలు విద్యారంగంలో పిల్లల సృజనాత్మకతను, వినూత్నను వెలికితీసే కార్యశాలగా బడులను నిలయంగా మార్చుకొని దక్షిణ కొరియా,ఫిన్లాండ్, సింగపూర్, జపాన్, కెనడా, డెన్మార్క్, పోలాండ్, స్విట్జర్లాండ్ దేశాలు ప్రపంచంలోనే విద్యలో అత్యున్నత స్థానాల్లో నిలిచి ఆచరణాత్మక విద్యకు నిదర్శనంగా మారాయి.చక్కటి చదువులతో పిల్లల సమగ్ర ఎదుగుదలకు బాటలు పరుస్తున్నాయి. అణు విస్ఫోటనం నుంచి తేరుకొని అద్భుత భూతల స్వర్గాన్ని సృష్టిస్తున్నాయి. వాటి నుంచి స్ఫూర్తి పొందాల్సిన మన పాలకులు ఏం చేస్తున్నారు? ఏ మేరకు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇది పాలకుల లోపం కాదా! మన దేశంలో మొన్న 75 ఏళ్ల స్వాతంత్ర్యం అమృత ఉత్సవాలు జరుపుకున్నాం. కానీ విద్యారంగం నేటికీ ఏడాదికో కొత్త పథకం కొత్త విధానాలతో విఫల ప్రయత్నాల ప్రయోగశాలగా ప్రభుత్వ విద్యారంగాన్ని మార్చుతున్నారు. విద్యారంగంలో ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలు వ్యాపార ధోరణితో లాభాలు ఆర్జిస్తూ మూడుపువ్వులు 36కాయలుగా వర్ధిల్లుతున్నాయి.కానీ ప్రభుత్వ విద్యారంగం అభ్యసన సంక్షోభం, మౌలిక వసతుల లేమి, నిధులు, నియామకాలు కనీస అవసరాలు తీర్చలేని దుర్భరస్థితిలో గందరగోళంలో కొట్టుమిట్టాడుతోంది.ఒకవైపు వసతుల లేమి బోధనేతర పనుల్లో ఉపాధ్యాయులను వాడుకొని విలువైన విద్యార్థులకాలాన్ని వృధా చేస్తున్నారు.గత 75ఏళ్లగా అభ్యసన సంక్షోభాన్ని పాలకుల నిర్లక్ష్యం మూలంగా కొనసాగిస్తూ, నేడు అభ్యసన సంక్షోభం నుండి బయట పడడానికి తారక మంత్రం తొలిమెట్టని 'ఎఫ్ఎల్ఎన్' కార్యక్రమాన్ని ప్రాథమికస్థాయిలో 15ఆగస్టు 2022నుంచి ప్రారంభించారు. ఎన్ఈపి-2020 నుండి సంగ్రహించి ఆ తర్వాత క్రమేణా పై స్థాయికి విస్తరించనున్నారని తెలుస్తుంది. ప్రారంభంలో గత అన్ని విధానాల వల్లే బాగా అనిపించినా ఇదికూడా విఫలప్రయత్నమేనని విద్యానిపుణులు,విశ్లేషకులు భావిస్తున్నారు.ఇది కార్పొరేట్ విద్యనుప్రోత్సహించడానికి సర్కారు విద్యను బలహీనపరచడానికేనని విశ్లేషకులు అంటున్నారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వవిద్యారంగంలో మౌలికవసతులు, నియామకాలు, నిధులు, పారిశుధ్యం, కార్యాలయ నిర్వహణకు అవసరమైన స్వీపర్లు,అటెండర్లు,వాచ్మెన్లు, జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, లైబ్రరియన్ పోస్టులు,పర్యవేక్షణ అధికారులు, హెడ్మాస్టర్లు,ఎఈఓ, డిప్యూటీ డిఓలు, డిఇఓ పోస్టులు ఇలా అనేక ఖాళీలతో ఉన్నప్పటికీ నేడు విధుల్లో ఉన్న ఉద్యోగులు ఒత్తిడితో విధులు నిర్వహిస్తున్నారు.ఉపాధ్యాయులు,తదితర సిబ్బంది బోధనేతరపనులతో అభ్యసన ప్రక్రియలో నిరంతర అంతరాయం ఏర్పడుతున్నప్పటికీ అరకొరవసతులతో అష్టకష్టాలతో నెట్టుకొస్తున్నారు. అనేకఒత్తిళ్ల మధ్యపాఠశాల విద్య కూనరిల్లుతున్న సర్కార్ విద్యను ఎన్నిసంక్షోభాలు చుట్టుముట్టినా పరిష్కరించకుండా పాలకులు చూసిచూడనట్లు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. వారి బాధ్యతలనువిస్మరించి ఉపాధ్యాయులను బలిపశువులనుచేయడం భావ్యమా! అరకొర వసతుల నడుమ తొలిమెట్టు ఎఫ్ఎల్ఎన్ విధానం కూడా చివరికి విఫలప్రయత్నమే అవుతుందని మేధావులు,విద్యానిపుణులు భావిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యలో విఫల ప్రయోగశాలలను ఆపాలి.ప్రభుత్వాలు ఇన్నాళ్ల నిర్లక్ష్యాన్ని వీడితక్షణమే ప్రభుత్వవిద్యా పరిరక్షణకు పూనుకోవాలి. టైంబాండ్ ప్రోగ్రాంతో ముందుకెళ్లాలి. ఉపాధ్యాయులు వృత్తినిబద్ధతతో విధులు నిర్వహించాలి. తల్లిదండ్రులు, సమాజం విద్యను వ్యాపారంగా మారుస్తుంటే చూస్తూ ఉండి,ఆ తర్వాత విలువలు సామాజికస్పృహ, నైతికతలను పిల్లల నుండి ఆశించడం అంటే? ఇసుక నుండి తైలం తీయడం లాంటిదే అని గమనించండి. ప్రభుత్వవిద్యారంగ పరిరక్షణ బాధ్యతను పాలకులు ఒకరిపై ఒకరు ఆ నెపాన్ని తోసేసే విధానాలు విడనాడాలి. ఉమ్మడి బాధ్యతను విస్మరించకండి. జీవితాంతం గుర్తుండేలా ప్రాథమిక అంశాలపై లోతైన అవగాహన కల్పించే, సొంత కాళ్లపై నిలబడే శక్తినికలిగించే విధంగా పాఠ్యప్రణాళికలు రూపొందించాలి. ఆ విధానాలు విద్యకు సార్థకత చేకూర్చాలి. పాఠశాల విద్యకు పరిపుష్టి నింపకుండా ఏఒక్క ప్రయత్నం చేయకుండా ఆర్భాటంగా ఎన్ని పథకాలు ఎన్ని విధానాలు వచ్చినా కనీసఫలితాలు ఇవ్వలేవని గ్రహించి పాలకులు ప్రాథమిక విద్య ప్రాముఖ్యతను గ్రహించి, రాబోవు 50 ఏళ్లలో అవసరాలను శాస్త్రీయంగా మదింపు చేసి ఆయా రంగాల్లో విద్యార్థులను తయారు చేయాలి. ●



మాట్లాడటం కంటే అధికంగా వినాలని, అధికంగా చూడాలని భగవంతుడు మనకు రెండు కళ్లు, రెండు చెవులు ఇచ్చి నోరు మాత్రం ఒక్కటే ఇచ్చాడు.



సోక్రటీస్

నీ తప్పులను, నీ తెలివి తక్కువ పనులను నీ ముందు నిదానంగా నివేదించేవాడే నిజమైన స్నేహితుడు.



జాన్ రస్కిన్

# ప్రజావాక్కు



## నాయకత్వం అంటే..

ఇతరుల బాధ్యతను తనమీద వేసుకుని నడిపించే వాడే నాయకుడు. అటువంటి నాయకుడు ఎందరికో మార్గదర్శకుడవుతాడు. నేడు నాయకత్వ లక్షణాలు ఏ మాత్రం లేని చాలా మంది నాయకులుగా చెలామణి అవుతున్నారు. సమస్యలు ఎదురవగానే ఆవేశంతో ఊగిపోయేవారు నాయకులు కాలేరు. నాయకుడికి ఆత్మనిగ్రహం అవసరం. పదవి, హోదా కావాలి. బరువు, బాధ్యతలు వద్దు అనేవారు నాయకులు కాలేరు. ఇది దిగజారుడు నాయకత్వానికి నిదర్శనం అని చెప్పవచ్చు. ఇలాంటి నాయకులు కాదు మనకి కావాల్సింది. భిన్నంగా ఆలోచిస్తూ, మంచి ప్రవర్తన కలిగి హుందాగా ప్రదర్శించగలిగిన నాయకత్వం అవసరం.ఆలోచనల్లోదార్శనీకత మాటల్లో సూటిదనం, నిర్ణయాల్లో పరిపక్వత, చర్చల్లో మేధావితనం వంటి లక్షణాలు ఉన్నవ్యక్తి విలక్షణ నాయకుడవుతాడు.నిస్వార్థసేవతో అసమాన ప్రతిభ కనబరిచి మంచి నాయకునిగా గుర్తింపు పొందుతాడు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## పనులు పూర్తి చేయాలి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మన ఊరు- మనబడి కార్యక్రమంలో చాలా పాఠశాలలను ఎంపిక చేసినిధులు మంజూరు చేసింది.స్కూళ్లలోచేపట్టాల్సిన పనులు మాత్రం అక్కడక్కడ పూర్తిగా ఇప్పటివరకూ ప్రారంభించలేదు. కొన్నిచోట్ల మొదలు పెట్టినా త్వరితగతిన పూర్తిచేయడం లేదు. ఈపనుల్లో జాప్యం జరగకుండా వచ్చేవేసవి కల్లా రాష్ట్రవ్యాప్తంగా పూర్తయ్యేలా విద్యాశాఖ చర్యలుతీసుకోవాలి. అదే విధంగా ప్రతి పాఠశాలలో విద్యార్థులకోసం డైనింగ్ హాల్‌ను నిర్మించడం మంచిదే. అయితే చాలా పాఠశాలల్లో బాలికలకు సరైన మరుగుదొడ్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధునాతనటాయిలెట్లు నిర్మించాలి.పారిశుధ్యానికి పెద్దపీట వేయాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

## దీనజనోద్ధరణకు ఎన్నో మార్గాలు

ఒకప్పటి రోజుల్లో ప్రజలు సినిమా హీరోల పట్ల వీరాభిమానం చూపేవారు. సినిమాల్లో దేవుడి వేషాలు వేసి రాజకీయాల్లోకి వచ్చిన హీరోలకి అడుగడుగునా నీరాజనాలు కల్పిస్తూ బ్రహ్మరథం పట్టేవారు.హీరోలు ఎన్నికలసమయంలో తమ సినిమాలను విడుదల చేయిస్తూ ప్రజలఅభిమానాన్ని క్యాష్ చేసుకునేవారు.ఎన్నికలలో ఘన విజయం సాధించేవారు. అయితే అభిమానుల ఆలోచనాసరళిలో మార్పు వచ్చింది. వారు రాజకీయాలను, సినిమాలను వేర్వేరుగా చూస్తున్నారు. అందువల్లనే నేటితరం హీరోలు రాజకీయాల్లో రాణించలేకపోతున్నారు.

-జి.భారతీదేవి, కర్నూలు

## తీవ్రంగా పరిగణించాలి!

న్యాయస్థానం తీర్పు అమలుచేయకపోగా, అదే న్యాయస్థానానికి మంచం దిగలేనిఅనారోగ్యంతో ఉన్నానని తప్పుడు సమాచారం ఇచ్చిన అధికారి ఆ పదవిలో కొనసాగడానికి అనర్హుడు. ఇప్పటం గ్రామరైతులుకోర్టులకు తప్పుసమాచారం ఇచ్చినకేసులో న్యాయస్థానం వారికి భారీజరిమానా విధించింది.మరి బాధ్యతాయుతమైన పదవిలో ఉండి, లక్షలరూపాయల వేతనాలు పొందుతున్న అధికారులు కోర్టు ఆదేశాలను పాటించకపోగా కోర్టుకు తప్పుడుసమాచారం ఇవ్వడం తీవ్రంగా పరిగణించాలి. ఇటీవల కాలంలో ప్రభుత్వాధికారులు న్యాయస్థానం ఆదేశాలను ఏ మాత్రం గౌరవించడం లేదు. ఇందువలన అటు ప్రభుత్వానికి, ఇటు న్యాయస్థానాలకు సమాజానికి కూడా పలు విధాల నష్టం జరుగుతున్నది.రైతులకోన్యాయం,అధికారులకు మరో న్యాయం తగదు. న్యాయమూర్తులు ఈ వాస్తవాలను పరిగణనలోకి తీసుకొనిఆదేశాలు అమలుచేయని వారిపైకఠినచర్యలకు ఆదేశించాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## ద్వంద్వ ప్రమాణాలు తగదు!

రాష్ట్రంలో రోడ్లపై ర్యాలీలు, బహిరంగసభలు జరపకూడదని రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ జారీ చేసింది. ఈ నిబంధన వైకాపాకు కూడా వర్తిస్తుందని ప్రభుత్వ సలహాదారు మీడియా ముందుకు వచ్చి చిలకపలుకులు పలికారు. యధావిధిగా ప్రతిపక్ష నేతను ఆయననియోజకవర్గంలో కూడార్యాలీలు,సభలు జరుపుకోనీయకుండా అడ్డుకున్నారు. ఆపైన కేసులు బనాయించారు. అసలు ఆ జి.ఓ.కు చట్టబద్ధత లేదు. మరోవైపు మంత్రులు, వైకాపా నేతలు జాతీయ రహదారులపై సైతం ఊరేగింపులు, సభలు జరుపుతూ తమకు ఎటువంటి చట్టాలు, జి.ఓ.లు వర్తించవని తమ చేతులతో నిరూపిస్తున్నారు. రాష్ట్రం నడిబొడ్డున ఉంటున్న గవర్నర్ గారికి వేమీపట్టవు. వైకాపాకు కూడా వర్తిస్తుందన్న సజ్జల తేలు కుట్టిన దొంగలా మొహం చాటేశారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## పదవుల గౌరవం పోతుంది!

రాష్ట్రంలో మంత్రులు మాట్లాడుతున్న భాష రాయడానికి, ఉచ్చరించడానికి కూడా అనువుగా లేదు. వీరికి సభ్యసమాజం మన గురించి ఏమనుకుంటారో అన్న ఇంగితజ్ఞానం పూర్తిగా లోపించింది.టివిలు వీక్షించాలన్నా,ప్రతికలుచదవాలన్నా ఒకటికి రెండుసార్లు ఆలోచించవలసిన దుస్థితి నెలకొంది. భావితరాలు ఇలాంటివారికి ఎలాఅధికారం ఇచ్చారు అని నవ్వుకుంటారేమో? విద్యావంతులు సంకుచిత ఆలోచనలు పక్కనపెట్టి కుసంస్కారులు ప్రజాప్రతినిధులు కాకుండా అప్రమత్తం చేయాలి.

-జి.భారతీదేవి, కర్నూలు

# భారత విదేశాంగ విధానంలో చైనా కీలకం

డాక్టర్ కె. ఆసయ్య,ఐఐఎస్

భారతదేశ విదేశాంగ విధానం పలు సమస్యలతో కొనసాగుతుంది. విదేశాంగ విధానాన్ని అన్ని పార్టీలు సమర్థించుతాయి. కాని ఇటీవల పలు విమర్శలను ఎదుర్కొంటూ అందులో చైనా మన సరిహద్దులను ఉల్లంఘించి మన భూభాగంలో చొచ్చుకురావడం. ఒకవైపు అరుణాచల్‌ప్రదేశ్ సరిహద్దులో నిర్మాణాలు చేపట్టడం, ఇంకొకవైపు కాశ్మీర్, తూర్పు లడక్‌లో తూర్పు భాగంలో చొచ్చుకురావడం ఇలా మనదేశ సరిహద్దుల అరక్షణకు గురిఅగుట సహించరాని విషయం. ఈ స్థితిలో ప్రధానిమోడీ చైనా ప్రధాని జిన్‌పింగ్‌తో మాట్లాడి అరుణాచల్ అవలవైపు కట్టడాలను నిలిపివేయడం జరిగింది. ఇండియాను అడకత్తెరలో పెట్టి చైనాకు పోటీగా రాకుండా చూస్తుంది. ఈ విషయంలో అమెరికా సంతృప్తిగా లేదు.అమెరికా చెప్పినట్లు ఇండియా అంతర్జాతీయ అంశాలపై నిర్ణయాలు గైకొనకుండా స్వతంత్ర, దౌత్యవిధానాన్ని అవలంబించుతుంది. అది అమెరికాకు నచ్చక పాకిస్థాన్‌కు నిలిపివేసిన రక్షణ సహాయం 450 మిలియన్ డాలర్లు ఇచ్చేందుకు నిర్ణయించింది.ఎందుకంటే అమెరికా నియంత్రణలో ఇండియా పనిచేయ కుండా తన దౌత్యంతో స్వతంత్ర విధానాలు అవలంబించుట నచ్చలేదు. ముందుముందు చైనా విస్తరణ విధానాన్ని అమెరికా ఆపాలంటే పాకిస్థాన్ లాంటి దేశాలు అవసరం. అందుకే ఊహాత్మకంగా అమెరికా పాకిస్థాన్‌కు సహాయాన్ని పునరుద్ధరిం చింది.ఇండియా మాత్రం అమెరికా చెప్పినట్లు ఇండియా, రష్యా ఉక్రెయిన్‌పై దాడి చేయడాన్ని ఖండించలేదు. చివరకు అమెరికా పదేపదే ఇండియాకు చెబుతున్నరష్యా ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ఖండించడం లేదు.అమెరికా భద్రతామండలిలో ప్రతిపాదించిన ప్రతిపాదనలకు తటస్థ వైఖరి ఇండియా అవలంబించుతుంది. కానీ ఇటీవల భద్రతామండలిలో అమెరికా,రష్యాపై ఆంక్షలను విధిస్తూ చేసిన ప్రతిపాదనను ఇండియా సమర్థించింది. అంటే అమెరికా ప్రతిపాదనకు ఇండియా గుర్తించినట్లేకాక రష్యా అన్యాయంగా ఉక్రెయిన్‌పై దాడిచేస్తుందనే దాన్ని ఖండించినట్లే. అమెరికా, అప్ఘనిస్థాన్‌ను వదలి తాలిబన్ ఉగ్రవాదులకు అప్ఘాన్‌ని వదలివేసింది.అదేసమయంలో ఇండియాకు అప్ఘానిస్థాన్ పునరుద్ధరణ కార్యక్రమాలను అప్పగించింది. కానీ అభివృద్ధి కార్యక్రమాలు అప్ఘాన్‌లో కొనసాగని పరిస్థితులు ఉన్నాయి. అందుకు అమెరికా మద్దతు ఉన్న ఉగ్రవాద తాలిబన్ ప్రభుత్వం అభివృద్ధి పనులు పూర్తిచేయలేనిస్థితి ఉండుటవలన ఇండియా ముందుకు సాగలేకపోతుంది.శ్రీలంక,చైనాతో అప్పులో ఇరుక్కున్నఇండియా, శ్రీలంకను ఆదుకొంటుంది.ఇది చైనాకు గిట్టుటలేదు.చైనా శ్రీలంకలో చైనా స్థావరాన్ని ఏర్పర్చకుండా ఇండియా చైనాను ఆపలేకపోతుంది. ఇది భారత ప్రయోజనాలకు విరుద్ధం. ఇవి అన్నీ ఇండియాను విదేశీ విధానంలో ఒడిదుడుకుల్లో నెట్టి తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకొనేందుకు చైనా పనిచేస్తుంది. ఒకవైపు చైనా, మరోపక్క అమెరికాలు ఇండియా విదేశాంగ విధానాన్ని ప్రభావితం చేస్తున్నాయి.ఇండియా విదేశాంగ విధానంలో స్వతంత్రను కోల్పోకుండా చూసేందుకు మనపాలకులు ప్రయత్నిస్తుంటారు.ఒకవేళ చైనా తూర్పులడఖ్ ప్రాంతంలో దురాక్రమణకు తలపడితే ఇండియాను ఎవరు ఆదుకుంటారు అనేది మీమాంస.మన విదేశాంగ విధానానికి ఎప్పుడూ ఒక అగ్రరాజ్యం అండ ఉంటుంది. 1990 వరకు సోవియెట్ రష్యా ఇండియాకు అండగా ఉండేది.1998 తరువాత వాజ్‌పేయికాలంలో ఇండియా అమెరికా పంచన చేరింది.అందుకు విరుద్ధంగా నేటి పరిస్థితులు ఉన్నాయి.ఇలాంటి సమయంలో అమెరికాకు మద్దతు తెలుపకుండా రష్యా నుండి ఆయిల్‌ను అమెరికా ఆంక్షలకు విరుద్ధంగా పొందడం రేపు అమెరికా మద్దతునిస్తుందా?అన్నది ప్రశ్న? దీన్ని గమనించిన అమెరికా, పాకిస్థాన్‌ను చైనాను నియంత్రించడానికి వాడుకోవాలనే ఎత్తుగడతో రక్షకసహాయాన్ని పునరుద్ధరించింది. నేటిఅంతర్జాతీయ క్లిష్టపరిస్థితులలో మనవిదేశాంగ విధానం విమర్శలకు గురికాకుండా సమతౌల్య దౌత్యంతోముందుకు సాగాలి. ఇండియా మెలుకువుగా స్వతంత్ర విదేశాంగ విధానంసాగాలి. ●

# బిసిలను విభజించి పాలిస్తున్న పార్టీలు



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ పాత్రికేయులు

బిసిల విషయంలో రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు విభజించు పాలించు అనే ధోరణి అవలంభిస్తున్నాయి. దేశ జనాభాలో దాదాపు 52శాతం ఉన్న బిసిలను కులాల పేరుతో చిన్నాభిన్నం చేస్తున్నారు. బిసిలు కులాలకు అతీతంగా ఐక్యమవుతున్న తరుణంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం కులానికో కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ద్వారా బిసిలు రాజకీయంగా ఎదగకుండా కుట్ర చేసింది. వైఎస్ఆర్ కాంగ్రెస్‌తరహాలోనే తెలుగుదేశం పార్టీ కూడా కులానికో సాధికారిక కమిటీ ఏర్పాటు చేస్తోంది. గతంలో రాజకీయపార్టీల్లో బిసి విభాగాలు ఉండేవి. అన్ని బిసి కులాలు ఈ విభాగంలోనే పనిచేసేవి. కాని ప్రస్తుతం బిసి విభాగాలను బలహీనపర్చుతూ ఒక్కొక్క కులాన్ని ఒక్కొక్క కార్పొరేషన్ లేదా సాధికారిక కమిటీలు ఏర్పాటు చేస్తున్నాయి. బిసిలు ఓట్లు మావి సీట్లు మీవా? మేమెంతో మాకన్ని....వంటి నినాదాల పేరుతో రాజకీయంగా బలపడాలన్ని భావిస్తున్న తరుణంలో రాజకీయ పార్టీలు తమ దుర్మార్గ విధానాలు పాటిస్తున్నాయి. జనాభా గణాంకాల సేకరణలో భాగంగా బిసి కులాల వివరాలు సేకరించాలని బిసి కులాల డిమాండ్‌కు మాత్రం మద్దతు ప్రకటించడం లేదు. కానీ ఎన్నికల సమయంలో మాత్రం బిసి గర్జన బిసిల మహాసభలంటూ సభలు ఏర్పాటు చేసి బిసిలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు చేస్తాం.బిసిలకు రాజకీయ ప్రాధాన్యత అంటూ మాది బిసిల పార్టీ అంటూ ప్రకటనలు చేస్తున్నారు. రాజకీయపార్టీ కుట్రకారణంగా బిసి కులాలలో ఐక్యత లేకుండాపోవడమే కాకుండా వారికి చెందవలసిన అనేక ప్రయోజనాలను పొందలేకపోతున్నారు. కులాల కమిటీల కారణంగా ఈ కింద తెలిపిన అంశాలలో బిసిల అభివృద్ధికి తీవ్ర విఘాతం ఏర్పడుతోంది. సాంఘికంగా,విద్యాపరంగా, ఆర్థికంగా వెనుకబడిన కులాలను అభివృద్ధి చేయాలనే ఉన్నత లక్ష్యంతో స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలోనే రాష్ట్రస్థాయిలో ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడిన బిసి కార్పొరేషన్‌ను ప్రస్తుత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. జిల్లాస్థాయిలో ఉండే ఈ కార్పొరేషన్ విభాగాల ద్వారా స్వయం ఉపాధి పథకాలు బిసికులాలకు చెందిన యువత ఆర్థికంగా బలపడటానికి సబ్సిడీ, మార్జిన మనిసదుపాయం కల్పించేవారు. ప్రస్తుతం బిసి కార్పొరేషన్ జాడలేకుండా చేశారు. ప్రతిజిల్లా కేంద్రంలో సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బిసిసంక్షేమశాఖా కార్యాలయాలుఉండేవి. ఈ శాఖ ద్వారానే బిసి విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయడంతోపాటు విద్యార్థి వసతి గృహాలను నిర్వహించేవారు. అమ్మఒడి,విద్యాదీవెన వంటి పథకాలపేరు చెప్పి ప్రస్తుతం స్కాలర్‌షిప్‌లు విధానం రద్దుచేశారు. ప్రధానంగా ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థులకు విదేశీ విద్యాపథకం కింద పది లక్షల రూపాయల మేరకు ఆర్థిక సహాయం అందించేవారు. ఈ పథకం వల్ల ఎన్నో వందల కుటుంబాలు అభివృద్ధి చెందాయి. ప్రస్తుతం ఈ పథకం గత మూడుసంవత్సరాలుగా నిలిపివేశారు. ఈ పథకం పునరుద్ధరిస్తున్నట్లు ప్రకటించినప్పటికీ వాస్తవంలో అనవసరమైన నిబంధనలతో ఆచరణలో ఉపయోగం లేకుండా చేస్తున్నారు. కులానికో కార్పొరేషన్ ఏర్పాటుచేయడం రాజకీయపరమైన కుట్ర.బడుగు వర్గాలకు చెందిన ఎస్సీ,ఎస్టీ, బిసివర్గాలకు చెందినవారికే కాకుండా చివరకు సమాజంలో పాలక వర్గాలుగా, అగ్రకులాలుగా గుర్తింపు పొందిన వారికి కూడా కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు. వాస్తవానికి సమాజంలో వెనుకబడిన కుమ్మరి, కమ్మరి, రజక, నాయీబ్రాహ్మణ, విశ్వబ్రాహ్మణ, మేదర, మత్స్యకార వంటి కులాలను వారిని చైతన్యపరచడం కోసం సంఘాలు అవసరం. కాని సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన కొన్ని అగ్రకులాలకు కూడా కార్పొరేషన్‌లు ఏర్పాటు చేయడం వెనుక రాజకీయ దుర్దేశ్యం ఉంది. కుల కార్పొరేషన్లతో పాలక వర్గాలుగా ఉన్న అగ్రకులాలకు చెందినవారు శాసనసభ్యులుగా, మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా అధికారం చెలాయించడమే కాకుండా కుల కార్పొరేషన్ల పేరుతో మరింత అధికారం చెలాయిస్తున్నారు. అన్ని బిసి కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటుచేసినట్టు గొప్పగా చెప్పుకొంటున్న రాష్ట్ర ప్రభుత్వం, ఆయా కార్పొరేషన్లకు ఎటువంటి నిధులు కేటాయించకపోవడమే కాకుండా ఆయా కార్పొరేషన్లకు కనీసం అధికారాలు కూడా లేవు. కార్పొరేషన్ల డైరెక్టర్లు, ఛైర్మన్లను ఆయా కులాలకు చెందిన ఓటర్లను పార్టీవైపు తిప్పుకొనే పార్టీ వలంటీర్లగా ఉపయోగించుకొంటుంది.కుల కార్పొరేషన్ల వల్ల ఎటువంటి ప్రయోజనం లేకపోగా, కులానికో కార్పొరేషన్ ఏర్పాటు వల్ల బిసిలలో ఐక్యత రాకుండా చేయడమే కాకుండా, ఎవరికి వారు తమ కులం గొప్పదంటే తమ కులం గొప్పదనే రీతిలో వైషమ్యాలకు బాట వేశారు.అంతేకాకుండా బిసికులాల మధ్య ఐక్యత లేకుండా చేయడమే కాకుండా చివరకు ఒకే సామాజిక వర్గంగా ఉండే కులాలను సబ్ కులాలుగా విడగొడుతున్నారు. ఉదాహరణకి రాష్ట్రంలో శ్రీశైన, యాత, శెట్టి, బలిజవర్గాలకు చెందిన వారు గౌడ కులంగా చెలామణి అవుతారు. అనేక ప్రాంతాలలో వివాహాలలో ఇచ్చి పుచ్చుకోవడం కూడా ఉంది. కాని ప్రస్తుత ప్రభుత్వం గౌడ,శ్రీశైన, యాత, శెట్టి బలిజ కులాలకు వేర్వేరు కార్పొరేషన్లు ఏర్పాటు చేసింది. అదే విధంగా యాదవులుగా ఒకేవర్గంగా ఉండే గొల్ల, కురుమ కులాలను కూడా విడకొట్టింది. బిసిల పట్ల రాజకీయ పార్టీలు అవలంభిస్తున్న తీరు ఇటువంటి అనేక విధానాలు, చర్యలను తీవ్రంగా ప్రతిఘటించడానికి బిసి కులాలు సంఘటితం కావాలి. అగ్రవర్ణ రాజకీయ పార్టీల విభజించు పాలించు విధానాల గురించి బిసిలను చైతన్యపర్చడానికి తెలుగు రాష్ట్రాలలోని బిసి సంఘాలు ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. ఆ ప్రణాళిక ద్వారా రాజకీయ పార్టీల మోసపూరిత విధానాలను తెలియచెప్పడం ద్వారా బిసిలను మోసం చేసే రాజకీయ పార్టీలకు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్ధం చేయాలి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కర్ణాటకలో పెరుగుతున్న ఎన్నికల వేడి

## కొత్త నియోజకవర్గాన్ని ఎంచుకున్న మాజీ సీఎం సిద్దరామయ్య



**బెంగళూరు, జనవరి9:** దేశంలో అసెంబ్లీ ఎన్నికల కోలాహలం మొదలైంది. ఈ యేడాది ఏకంగా ఎనిమిది రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల పోరు జరుగనుంది. తెలంగాణ సహా కీలక రాష్ట్రాలు ఎన్నికలను ఎదుర్కొనబోతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ సంకీర్ణ కూటమి ప్రభుత్వానికి, ప్రతిపక్ష యుపిఎకు ఇది అత్యంత కీలకమైన సంవత్సరం. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికలకు సెమీఫైనల్స్‌గా భావించే ఈ పోరులో పైచేయి సాధించడానికి కసరత్తు షురు చేశాయి ఆయా పార్టీలన్నీ. కర్ణాటక, తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌తో పాటు ఈశాన్య రాష్ట్రాలైన నాగాలాండ్, త్రిపుర, మేఘాలయాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ యేడాది ప్రథమార్థంలో ఐదు, ద్వితీయార్థంలో మూడు రాష్ట్రాలకు ఎన్నికలు షెడ్యూల్ కానున్నాయి. ఫిబ్రవరి, మార్చి నెలల్లో తొలి ఐదింటికీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటం ఖాయంగా కనిపిస్తోంది. ఇది మినీ సార్వత్రిక ఎన్నికలను తలపిస్తున్నాయి. పోరుగునే ఉన్న కర్ణాటకలో ఈ యేడాది మార్చి, ఏప్రిల్‌లో పోలింగ్ షెడ్యూల్ అయ్యే అవకాశం ఉంది. మే నాటికి కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావడం దాదాపు ఖాయమే. ఎప్పట్లాగే ఈ దఫా కూడా ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై సారథ్యంలో అధికారంలో ఉన్న బిజెపి, ప్రతిపక్ష కాంగ్రెస్, జనతాదళ్ మధ్య ముక్కోణపు పోటీ ఏర్పడుతుందనే అంచనాలు ఉన్నాయి. అదే సమయంలో తెలంగాణ సిఎం కెసిఆర్ సారథ్యంలోని భారత్ రాష్ట్ర సమితి కూడా ఈ ఎన్నికల్లో పోటీ చేస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఎన్నికల్లో పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ప్రతిపక్ష నేత సిద్ధరామయ్య కొత్త నియోజవర్గాన్ని ఎంచుకున్నారు. ఎపి సరిహద్దులకు ఆనుకుని ఉండే కోలార్ నుంచి ఆయన బరిలో దిగనున్నారు. కొద్దిసేపటి కిందట ఆయనే ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో తాను కోలార్ నుంచి పోటీ చేయనున్నట్లు వెల్లడించారు. కోలార్ స్థానాన్ని ఆయన ప్రకటించారు గానీ అక్కడే ఓ చిన్న మెలిక కూడా పెట్టారు సిద్ధరామయ్య. తాను పోటీ చేయదలుచుకున్నప్పటికీ పార్టీ అధిష్టానం ఇందుకు అంగీకరించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కోలార్‌లో జరిగిన బహిరంగసభలో మాట్లాడారు. ఈ ప్రాంతంనుంచి పోటీ చేయడం వల్ల బిజెపి ప్రభావాన్ని గణనీయంగా తగ్గించినట్లవుతుందని వ్యాఖ్యానించారాయన. 2018 నాటి ఎన్నికల్లో జెడిఎస్‌తో కలిసి తామే అధికారంలోకి వచ్చామని, బిజెపి అప్రజాస్వామికంగా తమ ప్రభుత్వాన్ని కుప్పకూల్చిందని ధ్వజమెత్తారు. 2018 నాటి అసెంబ్లీ ఎన్నికల్లో సిద్ధరామయ్య బాగల్‌కోట్ జిల్లాలోని బాదామి స్థానం నుంచి ఘన విజయం సాధించారు. అంతకుముందు ఆయన మైసూర్‌లోని వరుణ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఇప్పుడు ముచ్చటగా మూడోసారి కూడా నియోజకవర్గాన్ని మార్చుకున్నారు. ఇప్పుడు కోలార్ నుంచి బరిలో దిగనున్నట్లు ప్రకటించారు. దీనికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆమోద ముద్ర వేయాల్సి ఉంది.

# అంజలి ప్రమాదం కేసులో

# ఆరుగురు నిందితులకు 14రోజులు జ్యుడీషియల్ కస్టడీ



**న్యూఢిల్లీ, జనవరి 9:** దేశరాజధానిలో సంచలనం సృష్టించిన అంజలి కారుప్రమాదం కేసులో ఆరుగురు నిందితులకు 14రోజులపాటు జ్యుడిషియల్‌కస్టడీ విధించారు. 20 ఏళ్ల యువతిని 13 కిలోమీటర్లపాటు కారులో ఈడ్చుకువెళ్లిన నిందితులను పోలీసులు అరెస్టుచేసారు. వీరందరినీ రోహిణి కోర్టులో హాజరుపరిచారు. విడియోకాన్ఫరెన్సింగ్‌ద్వారా విచారణ జరిపిన న్యాయమూర్తి వీరికి జ్యుడిషియల్ కస్టడీ విధించారు. మరో నిందితుడు అశుతోష్ బెయిల్‌కోసం దరఖాస్తుచేసారు. ఈకుట్రవెనుక మొత్తంకూపీ లాగేందుకు పోలీసులు దర్యాప్తు ముమ్మరంచేసారు. అశుతోష్ పాత్ర ఎంతమేర ఉందన్న అంశంపై విచారణచేస్తున్నారు. మొత్తం 20 మంది సాక్షుల వాంగ్మూలాలను రికార్డుచేసారు. వారికి తదుపరి రిమాండ్‌లేకుండా జ్యుడిషియల్‌కస్టడీకి ఆదేశించాలని పోలీసులు కోరారు. అశుతోష్ పాత్ర భిన్నంగా ఉందని, డ్రైవింగ్‌లైసెన్స్‌లేని మనిషిని వెంటబెట్టుకుని వచ్చాడన్నారు. అంతేకాకుండా ఈరూటు సుదూరంగా ఉందని తమవద్ద ఆరు సిసిటివి ఫుటేజిలున్నాయని, వాటిలో ఒకటి ఇద్దరు నిందితులు కిందికి దిగిపోయారని, ప్రమాదం తర్వాత వీరు అక్కడినుంచి దిగివెళ్లిపోయినట్లు తేలింది. అంతేకాకుండా కారుకింద ఎవరో ఉన్నట్లు కూడా గుర్తించారన్నారు. ప్రతి ఒక్క నిందితుడిని ముఖాముఖి విచారణచేసామని దీనితో మరో సాక్ష్యం లభించిందన్నారు. ఇపుడు వారంతా సిసిటివి ఫుటేజ్‌లతో ముఖాలను గుర్తిస్తున్నామని, ఫేస్‌రికగ్నిషన్ టెక్నాలజీ వినియోగించి గుర్తిస్తున్నట్లు తెలిపారు. కారుకింద ఒక మహిళ పడిందన్న విషయమే నిందితులకు తెలియదని కారులో బిగ్గరగా మ్యూజిక్ వేసుకోవడం వల్లనే ఇలా జరిగిందని నిందితులు వివరించారు. పోలీసులు విచారణలో నిందితులు చివరకు తమ కారుకింద ఒక మహిళ చిక్కుకుని ఉన్నట్లు ఒప్పుకున్నట్లు కోర్టుకు తెలిపారు. తాము ఈకేసులో నిందితులకు వినికిడిపరీక్షలుకూడా చేస్తున్నట్లు తెలిపారు. ఇక అశుతోష్ బెయిల్ విజ్ఞప్తిని మంగళవారం విచారించనున్నారు. 20 ఏళ్ల అంజలిసింగ్ తన స్నేహితురాలితోకలిసి ఇంటికి తిరిగి వస్తుండగా ఆమెను ఒక కారు ఢీకొట్టింది. రాత్రిసుమారు రెండు గంటలప్రాంతంలో ఈసంఘటన జరిగింది. ఆమె కాలు ఒకటి కారు ముందుచక్రంలో ఇరుక్కునిపోయింది. దీనితో ఆమెను 13 కిలోమీటర్ల దూరం కారు ఈడ్చుకుని వెళ్లింది. సుల్తాన్‌పురినుంచి ఖంజ్‌వాలావరకూ కారు ప్రయాణించింది. అయితే ఆమె స్నేహితురాలు ఆవలివైపు పడిపోయి స్వల్పగాయాలతో ఇంటికి పరుగులుపెట్టింది. నిందితులు ఆ సమయంలో మద్యం సేవించి ఉన్నారని హత్యకు ఉద్దేశ్యపూర్వకంగా ప్రయత్నించినట్లు కేసు నమోదు చేసారు. నిర్లక్ష్యంతో వేగంగా కారునడిపి హత్యకు కారకులయ్యారని మరో కేసుం ిమోదుచేసారు. రాత్రివేళల్లో డ్యూటీల్లో ఉన్న ఇన్‌స్పెక్టర్లు ఇకపై తమ లైవ్ లొకేషన్లు షేర్‌చేయాలని పోలీస్ ఉన్నతాధికారులు ఆదేశించారు. ఎస్‌హెచ్‌ఒలు, యాంటి టెర్రరిస్టు అధికారులు, బ్రేవో అధికారులుకూడా లైవ్‌లొకేషన్లు షేర్‌చేయాలని డిసిపి ఆదేశించారు. రాత్రి 12నుంచి ఉదయం నాలుగు గంటలవరకూ వారి పొజిషన్లను పంపించాలన్నారు. పోలీసస్టేషన్‌ను డిసిపి అనుమతిలేకుండా ఎవ్వరూ విడిచి వెళ్లవద్దన్నారు. ఇక కారుప్రమాదంలో అంజలి సింగ్‌కు 40బాహ్యగాయాలున్నట్లు తేలింది. చర్మం చీరుకు పోవడంతో ఆమె ఎముకలన్నీ బయటికి కనిపించాయని ఆటోప్సీలో వైద్యులు తెలిపారు.

# కాన్పూర్‌లో 5 రోజుల్లోనే 98మంది అకాల మరణం

## గుండెపోటు, మెదడుపోటు వల్లేనని తేల్చిన వైద్య నిపుణులు



**కాన్పూర్, జనవరి 9:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో గుండెపోటు, మెదడుపోటు మరణాలు అనూహ్యంగా పెరగడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. ఐదు రోజుల్లోనే గుండెపోటు, మెదడుపోటుతో బాధపడ్తూ 98మంది చనిపోయారు. వారిలో 44మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా, మరో 54మంది చికిత్స కోసం ఆస్పత్రుల్లో చేరకముందే ప్రాణాలిడిచారు. ఈ వివరాలను కాన్పూర్‌లోని లక్ష్మీపత్ సింఘానియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ కార్డియాలజీ వెల్లడించింది. అతిశీతల వాతావరణమే ఈ అనూహ్య మరణాలకు కారణమని వైద్య నిపుణులు చెబుతున్నారు.

గత వారం రోజుల్లో 723మంది హృద్రోగులు తమ ఆస్పత్రికి వచ్చారని ఆ సంస్థ పేర్కొంది. ఒక్క శనివారం రోజే 14మంది గుండెపోటుతో మరణించారని తెలిపింది. ఆరుగురు చికిత్స పొందుతూ మృతి చెందగా, ఎనిమిది మంది ఆస్పత్రికి చేరుకునేలోగానే ప్రాణాలు విడిచారని ఆ సంస్థ తెలిపింది. ఎస్‌పిఎస్ హార్ట్ ఇనిస్టిట్యూట్‌లో 24 గంటల్లోనే మరో 14మంది చనిపోయారు. ఈ ఇనిస్టిట్యూట్‌లో 604మంది చికిత్స పొందుతున్నారు. వీరిలో 54మంది కొత్త పేషెంట్లు అని ఈ సంస్థ పేర్కొంది. లక్నోలోని కింగ్‌జార్జి మెడికల్ యూనివర్సిటీకి చెందిన కార్డియాలజీ స్పెషలిస్ట్ ఒకరు ఈ మరణాలపై స్పందించారు. చలికాలంలో అతిశీతల వాతావరణం ఏర్పడినపుడు గుండెపోటు ప్రమాదం ఉంటుందని తెలిపారు. ఇది వృద్ధులకు మాత్రమే కాదని, టీనేజర్లకు కూడా ప్రమాదమేనని ఆయన హెచ్చరించారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ వెచ్చని వాతావరణంలో ఉండాలని ఆయన సూచించారు. సాధ్యమైనంత వరకు బయట తిరగకుండా ఇళ్లల్లోనే ఉండాలని సూచించారు. ఉత్తర భారత్‌లో ఇటీవల సగటు ఉష్ణోగ్రతలు భారీగా పడిపోవడం వల్లే ఇలాంటి అనూహ్య మరణాలు సంభవిస్తున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# రూ.32వేలకోట్లతో అయోధ్య నగరం సమగ్రాభివృద్ధి

## అయోధ్య రామమందిరం కోసం మౌలికవనరుల ఏర్పాట్లు



**అయోధ్య,జనవరి 9:** అయోధ్యరామమందిరనిర్మాణాన్ని వచ్చే సార్వత్రిక ఎన్నికలలోపు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు అటు కేంద్రం, ఇటు యూపి ప్రభుత్వాలు భారీ ఎత్తున కృషిచేస్తున్నాయి. ఇప్పటికే అయోధ్యరామమందిరాన్ని వచ్చే ఏడాదిజనవరి ఒకటవ తేదీ ప్రారంభిస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటించిన నేపథ్యంలో ఆలయం అభివృద్ధికి మొత్తం అయోధ్యనే 32వేల కోట్లతో అభివృద్ధిచేసేందుకు చర్యలుచేపట్టింది. 2047 నాటికి ఏటా పదికోట్లకుపైగా భక్తులు అయోధ్యను సందర్శించేవీలుగా ఈప్రాజెక్టు అమలవుతోంది. అయోధ్యను ప్రపంచ పర్యాటక ఆధ్యాత్మిక గమ్యస్థానంగా మార్చడానికి 37 ఏజెన్సీలు అమలుచేసిన 264 ప్రాజెక్టులు వీటిలోఉన్నాయి. ఆలయ నిర్మాణానికి సుమారు రూ.1800 కోట్లు ఖర్చుచేయగా ఈ మొత్తం విరాళాలద్వారా స్వీకరిస్తున్నారు. 2024లోభారత రాజకీయాలపై ఆలయ ప్రభావం అంచనావేసేముందు డిసెంబరు 30 నాటికి బ్రహ్మాండమైన రామజన్మభూమి ఆలయగ్రౌండ్‌ఫ్లోర్‌మాత్రమే సిద్ధంఅవుతుంది. అందులో రాంలాలా విగ్రహాలను ఏర్పాటుచేసి వచ్చే ఏడాది జనవరిలోనే భక్తుల సందర్శనార్థం తెరస్తారు. ఆలయట్రస్ట్‌ప్రజల సందర్శనకోసం తెరవడానికి ముందు మొత్తం ఆలయాన్ని సిద్ధంచేయడానికి వేచి ఉండదు. 2024 డిసెంబరు 30 నాటికి ఆలయం మొదటి, రెండవ అంతస్తులుపూర్తికావడానికి మరో ఏడాదిపడుతుంది. 71 ఎకరాలకు మించిన విస్తీర్ణంలో ఉన్న ఈ మొత్తంసముదాయం 2025లో సిద్ధం అవుతుందని నిర్మాణకమిటీ ఛైర్మన్ నృపేంద్రమిశ్రా తెలిపారు. కొత్త ఆలయంలో రాంలాలా విగ్రహాలుప్రతిష్టిస్తారని వెల్లడి అయింది. అదేక్రమంలో కొత్త రాముడి విగ్రహాన్ని సుమారు మూడు అడుగుల ఎత్తు ఉంటుంది. తద్వారా విగ్రహాలు 19 మీటర్లదూరంనుంచి భక్తులకు దర్శనమిస్తాయి. ఈ ఆలయ జీవితకాలం వెయ్యిసంవత్సరాలకుపైగా ఉంటుందని ట్రస్ట్ వెల్లడించింది. ఇందుకోసం అయోధ్యనగర అభివృద్ధి మొత్తం 32 వేలకోట్ల విలువైన 264 ప్రాజెక్టులు నడుస్తాయి. హైవేలు, రోడ్లు, మౌలికసదుపాయాలు, టౌన్‌షిప్‌లు గ్రాండ్ ఎంట్రన్స్, మల్టీస్టాండర్డ్ పార్కింగ్ సౌకర్యాలు, కొత్తవిమానాశ్రయాలు రాబోతున్నాయి. వాటిలో రూ.22,500 కోట్లవిలువైన 143 ప్రాజెక్టులు ప్రాధాన్యప్రాజెక్టులుగా గుర్తించారు. 2024నాటికి ఆలయాన్ని ప్రజలకోసం తెరిచేనాటికిపూర్తిచేస్తారు. విజన్2047 పేరుతో అయోధ్యపై ప్రత్యేకంగా దృష్టిపెడుతున్నారు. ఇందులోగ్రీఫీల్డ్ వేద టౌన్‌షిప్ కొత్త అంతర్జాతీయ విమానాశ్రయం రైల్వే స్టేషన్, కొత్త ప్రధాన రహదారుల నిర్మాణం సరయూనది అభివృద్ధిపథకం, హిస్టారికిసిటీ సర్క్యూట్ హెరిటేజ్‌వాక్ వంటివి ఉన్నాయి.

# 75 యేళ్ల తర్వాత గ్రామానికి విద్యుత్ కనెక్షన్

## సంతోషం వ్యక్తం చేస్తున్న అనంతనాగ్ కొండప్రాంతంలోని టెథాన్ గ్రామస్తులు



**శ్రీనగర్, జనవరి9:** భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్నా ఇంకా చాలా గ్రామాలు కనీస సౌకర్యాలకు ఆమడ దూరంలోనే ఉన్నాయి. ఇప్పుడిప్పుడే మారుమూల ప్రాంతాలు వెలుగులోకి వస్తున్నాయి. అదే కోవకు చెందుతుంది జమ్ముకశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లా డూర్ బ్లాక్ పరిధిలోని టెథాన్ గ్రామం. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన పథకంలో భాగంగా ఆ ఊరికి విద్యుత్ సరఫరా ఏర్పాటు చేశారు అధికారులు. అనంతనాగ్ నగరానికి 45 కిలోమీటర్ల దూరంలోని గ్రామానికి 75ఏళ్ల తర్వాత కరెంట్ సరఫరా జరుగుతోంది. అనంతనాగ్ కొండ ప్రాంతంలోని మారుమూల గిరిజన గ్రామం టెథాన్‌లో సుమారు 200 మంది ప్రజలు నివసిస్తున్నారు. మారు మూల ప్రాంతాలకు మౌలికవసతుల కల్పన కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పిఎం డెవలప్‌మెంట్ ప్యాకేజీ స్కీమ్‌లో విద్యుత్ సరఫరాను అందించారు అధికారులు. గ్రామంలో 75 ఏళ్ల తరువాత తొలి విద్యుత్ దీపం వెలిగింది. తమ ఇళ్లలో విద్యుత్ కాంతులు చూసి అక్కడి ప్రజలు మురిసిపోతున్నారు. ఇప్పటివరకు తమ అవసరాల కోసం సాంప్రదాయ కలప, దీపాలను వాడేవారు. ఈ రోజు తొలిసారి విద్యుత్ కాంతులను చూస్తున్నాం. ఇకపై మా పిల్లలు విద్యుత్‌దీపాల కింద చదువుకుంటారు. వారు చాలా సంతోషంగా ఉంటారు. కరెంట్ లేకపోవడంతో చాలా కష్టాలు పడ్డాము. ఇప్పటి వరకు మా అవసరాల కోసం సంప్రదాయ కలపను ఉపయోగించాం. ఇప్పుడు మా సమస్యలకు ఓ పరిష్కారం లభించింది. ప్రభుత్వానికి, విద్యుత్ విభాగానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాం అని ఫాజుల్ ఉదిన్‌ఖాన్ అనే గ్రామస్తుడు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామంలో విద్యుత్ కాంతులను చూసి నృత్యాలు చేస్తున్నారని చెప్పారు.

# నిద్రలో ఉలికిపాటు: గుండెపోటుతో చిన్నారి మృతి

## కర్ణాటకలో చోటు చేసుకున్న విషాదం


**బెంగళూరు, జనవరి 9:** చిన్నాపెద్ద తేడా లేదు. ఎలాంటి అనారోగ్యమూ ఉన్నట్లు కనిపించదు. కానీ ఉన్నట్లుండి గుండె ఆగిపోయి ప్రాణాలు పోతున్నాయి. నిత్యం దేశంలో ఏదో ఒక మూల ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఉన్నట్లుండి కుప్పకూలి మరణిస్తున్నారని వినడం పరిపాటిగా మారింది. దీనికి కారణాలపై రకరకాల చర్చలు జరుగుతున్నా సకాలంలో సమస్యను గుర్తించకపోవడమే అసలైన కారణమని అంటున్నారు వైద్య నిపుణులు. తాజాగా కర్ణాటకలో పన్నెండేళ్ల చిన్నారి కార్డియాక్ అరెస్ట్‌తో కన్నుమూశాడు. కుశాల్‌నగర్‌లో కూడుమంగళూరు గ్రామంలో ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. నిద్రలోనే ఉలిక్కిపడి లేచి విలవిలలాడిన చిన్నారి ఆసుపత్రికి తీసుకెళుతుండగా మార్గమధ్యలోనే కన్నుమూశాడు. బాధితుడిని కొప్పాలో ఓ ప్రైవేట్ స్కూల్లో ఆరో తరగతి చదువుతున్న కీర్తన్‌గా గుర్తించారు. ఆడుకుని ఇంటికి వచ్చిన చిన్నారి భోజనం చేసి పడుకున్నాడు. అయితే నిద్రలో ఉలిక్కిపడి లేచి ఏడవడం మొదలుపెట్టాడు. ఛాతీలో నొప్పిగా ఉందని చెప్పడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే మార్గం మధ్యంలోనే ఆ చిన్నారి కన్నుమూశాడు.



కీర్తన్ తండ్రి మంజాచారీ కొడుకు చదివే స్కూల్‌లోనే వ్యాన్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. పన్నెండేళ్లకే ఆ చిన్నారి నూరేళ్లు నిండడంతో స్థానికంగా విషాదం అలుముకుంది.

# ఉద్యోగులకు ఎవర్‌గ్రీన్ 50నెలల జీతం భారీ బోనస్

## షిప్పింగ్ కంపెనీల చరిత్రలోనే రికార్డు




**తైపేయి,జనవరి 9:** తైవాన్‌కు చెందిన ఎవర్‌గ్రీన్‌మెరైన్‌కార్పొరేషన్ పనితీరు అద్భుతంగా ఉండటంతో కంపెనీ తమవద్ద పనిచేస్తున్న సిబ్బందికి భారీ ఎత్తున బోనస్ ప్రకటించింది. సుమారు 50 నెలల సమాన వేతనం బోనస్‌గా ఇస్తోంది. కనీసం నాలుగేళ్లకుపై బడిన బోనస్‌ప్యాకేజిని ప్రకటిం చింది. ఉద్యోగి గ్రేడ్, పనివిధానం వంటవాటిని మూల ప్రామాణికాలుగా ఎంచుకుని గరిష్ఠంగా 50 నెలల జీతం బోనస్‌గా వర్తింపచేసింది. తైవాన్‌కేంద్రంగా ఉన్న కాంట్రాక్టుల్లోపనిచేసే సిబ్బందికే వర్తిస్తుందని కంపెనీ స్పష్టంచేసింది. కంపెనీ పనితీరు ఆధారంగా ఏడాదిచివరిలో ప్రతి కంపెనీ బోనస్‌లుప్రకటిస్తుంది. అలాగే ఉద్యోగుల పనితీరు ఆధారంగా ఎవర్‌గ్రీన్‌మెరైన్‌కంపెనీ ఈ భారీ బోనస్‌లను ప్రకటించింది. గడచిన రెండేళ్లుగా అనూహ్యరీతిలో షిప్పింగ్ వాణిజ్యం జరిగింది. కరోనా కావడంతోను, ఇంధనవనరుల డిమాండ్ భారీగాపెరగడంతోను, వినియోగరంగ ఉత్పత్తులురవాణాకు ఛార్జీలు కూడా పెరగడంతో కంపెనీ ఈ బోనస్‌ను ప్రకటించింది. కంపెనీ 2022 రాబడులు 20.7 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు అంచనా. 2020 విక్రయాలకంటే మూడురెట్లుపెరి గింది. 2021లో ఎవర్‌గ్రీన్‌మెరైన్ అన్నీ తప్పుడు విధానాలు అనుసరిస్తోందని వార్తల్లోకూడా నిలిచింది. స్యూజ్‌కెనాల్‌లో కంపెనీ నౌక ఒకటి అడ్డంతిరిగి చిక్కుకుపోవడంతో పతాకస్థాయి వార్తలకెక్కింది. వీటన్నింటినీ అధిగమించి భారీ రాబడులుసాధించింది. ఒక ఉద్యోగికి అయితే 65వేల డాలర్లకుపైగా బోనస్‌లభించిందని తైపేయి ఎకనమిక్‌డైలీ ప్రకటించింది. అయితే షిప్పింగ్‌కంపెనీలు రానున్న కాలంలో ప్రపంచ ఆర్థికవృద్ధిమందగిస్తున్న కారణంగా రవాణాఛార్జీలుకూడా పడిపోయే ప్రమా దం ఉందని, దీనివల్ల కంపెనీల లాభదాయకతపై ప్రభావం పడుతుందని చెపుతున్నారు. ఎవర్‌గ్రీన్ మెరైన్ కంపెనీ స్టాక్‌గత ఏడాది 54శాతం పతనం చెందింది. గత ఏడాది ఒకదశలో 250శాతం లాభాల్లో దూకిన కంపెనీ షేర్లు ఒక్కసారిగా పతనం చెందాయి.

# లూథియానా పేలుడు కేసులో ఎన్ఐఎ ఐదుగురిపై ఛార్జిషీట్!

**న్యూఢిల్లీ:జనవరి 9:** లూథియానా కోర్టుకాంప్లెక్స్‌లో జరిగిన బాంబుపేలుడు కేసులో ఎన్ఐఎ ఐదుగురిపై ఛార్జిషీటు దాఖలుచేసింది. మొహాలీలోని ఎన్ఐఎ ప్రత్యేకకోర్టులో దాఖలుచేసిన ఛార్జిషీటులో ఒక పాకిస్తానీ పేరు కూడా ఉంది. గత 2021 సంవత్సరండిసెంబరు 23వ తేదీ లూథియానా కోర్టుకాంప్లెక్స్‌లో పేలుడు సంభవించి ఒకరుచనిపోగా మరోఆరుగురు తీవ్రగాయాలపాల య్యారు. కేసును ప్రాథమికంగా రిజిస్టరుచేసారు. లూథియానా కమిషనరేట్ డివిజన్5 లోని పోలీస్‌స్టేషన్‌లో నమోదయింది. ఆ తర్వాత ఎన్ఐఎ కు అప్పగించడంతో మరోసారి కేసును గత ఏడాది 13వ తేదీ రిజిస్టరుచేసారు. తర్వాత జరిగిన దర్యాప్తులో పాకిస్థాన్‌కేంద్రంగా ఉన్న ఐఎస్‌వైఎఫ్, కెఎల్ఎఫ్ ఉగ్రవాది లఖబీర్ సింగ్ రోబడ్ ఈ ప్రమాదకర పేలుడుసామగ్రిని అమర్చి పేల్చివేసే కుట్రచేసినట్లు తేలింది. ఈ ప్లాన్ అమలుచేసేందుకు పాకిస్థాన్‌కేంద్రంగాఉన్న స్మగ్లర్లు, భారతీయ మూలాలున్న ఉగ్రవాద సానుభూతిపరులను వినియోగించి పేలుడు సామగ్రిని స్మగ్లింగ్‌ద్వారా రాబట్టాడు. బహిరంగప్రదేశాల్లో అత్యధిక సంఖ్యలో ప్రజలను చంపివేసే కుట్రలు అమలుచేసినట్లు ఎన్ఐఎ వెల్లడించింది. పంజాబ్‌లో ఈ పేలుడు కొనసాగించేందుకు రోడ్ ఆతనితోపాటు జుల్ఫికర్ అలియాస్ పెహల్వాన్‌అనే పాకిస్థానీ స్మగ్లర్‌ను ఎంచుకున్నాడు,. వారితోపాటు హర్‌ప్రీత్‌సింగ్ అలియాస్ హ్యాపి మలేసియా, సురుముఖ్‌సింగ్ అలియాస్ సమ్ము, దిల్‌బాగ్‌సింగ్ రాజన్‌ప్రీత్‌సింగ్‌లతోకలిసి ఒక ఉగ్రముఠాగా ఏర్పడి పేలుళ్లకు పాల్పడటం, ఆయుధాలను భారత్‌కు స్మగ్లింగ్‌చేయడం వంటివి కొనసాగించినట్లు ఎన్ఐఎ ఛార్జిషీటులో వెల్లడించింది. పాకిస్థాన్ కేంద్రంగా ఉన్న స్మగ్లర్ జుల్ఫికర్ ఆతని సహచరులు సురుముఖ్‌సింగ్, హర్‌ప్రీత్‌సింగ్‌లతోకలిసి పేలుడుసామగ్రిని గగన్‌దీప్‌సింగ్‌కు చేరవేసేవారు. ఆతడే లూథియానాకోర్టు కాంప్లెక్స్‌లో ఈపేలుడు సామగ్రిని ఉంచాడని ఈప్రక్రియలోనే ప్రాణాలు పోగొట్టుకున్నట్లు ఎన్ఐఎ ఆరోపించింది. ఐపిసి, నేరపూరిత కుట్ర, హత్య వంటి సెక్షన్లతోపాటు మాదకద్రవ్యాలు, పేలుడుసాగ్రి నిరోధకచట్టం చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం, ప్రభుత్వ ఆస్తుల విధ్వంసకనిరోధక చట్టం కింద కేసులునమోదుచేసారు. ఈపేలుడులో గగన్‌దీప్‌సింగ్ అలియాస్ గాగి చని పోయాడు. సుర్ముఖ్‌సింగ్ అలియాస్ సమ్ము, దిల్బాగ్‌సింగ్ అలియాస్ బగ్గో, రజన్‌ప్రీత్‌సింగ్; జుల్ఫికర్ అలియాస్ పహల్వాన్‌లను అరెస్టుచేసి కోర్టుకు హాజరు పరిచిన సంగతి తెలిసిందే.


# ఒక్కరోజులో కరోనా కేసులు 170, మృతి ఒకరు

## దేశంలో మొత్తం బాధితులు 4,46,80,094

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి9:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 170 కేసులు నమోదయ్యాయి. ఒక్కరు మృతి చెందారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,80,094 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,47,002మంది కోలుకోగా 2371మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,721కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగాఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,811కి చేరగా,79,88,268 మంది వరకు కోలుకున్నారు. 1,48,418మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,28,903కి చేరింది.అందులో 67,55,967మంది కోలుకున్నారు.71,567మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,298 చేరింది.అందులో 40,31,767మంది కోలుకున్నారు.40,308మంది మరణించారు.తమిళనాడులో కరోనాబాధితుల సంఖ్య35,94,509కి చేరింది. అందులో 35,56.395మంది కోలుకున్నారు. 38,049మంది మరణించారు.

# మహమ్మారి వేరియంట్లతో ప్రపంచం విలవిల

## 66.88 కోట్లకుపెరిగిన కరోనా బాధితులు 67.14 లక్షలకు చేరుకున్న మృతులు



**జెనీవా, జనవరి 9:** ప్రపంచదేశాల్లో కరోనా బాధితులు రోజురోజుకూ పెరుగుతున్నారు. కొత్తకొత్త వేరియంట్లు ఉపవేరియంట్లు బయటపడుతుండటంతోప్రజల్లో మరింత భయాందోళనలు పెరిగాయి. ప్రపంచవ్యాప్తంగా సోమవారం నాటికి 66.88 కోట్లమందికికరోనాసోకి 67.14 లక్షలమందిచనిపోయారు. మరో 48,643 మంది పరిస్థితి విషమించింది.రికవరీలు 64కోట్ల వరకూ ఉన్నాయి. వీరుకాకుండామరో 2.20 కోట్లమందికిపైగా ఇప్పటికీ ఆసుపత్రుల్లో కొనసాగుతున్నారు. యూరోప్‌దేశాల్లో మొత్తం కరోనా కేసులు 24.36 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 19.89లక్షలమందిచనిపోయారు. మరో 7419మందిపరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 23.83కోట్లకుపైగా ఉన్నాయి. మరో 33.54 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 12.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 15.82 లక్షల మంది చనిపోయారు. మరో 10,177మందిపరిస్థితి ఆం దోళనగా ఉంది. రికవరీలు 11.67 కోట్లకపైగా నమో దుకాగా మరో 36.61లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 20.94 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.17 లక్షలమంది చనిపోయారు. మరో 19,754 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.46 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 1.32కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నట్లు సమాచారం. దక్షిణ అమె రికా దేశాల్లో మొత్తం 6.72కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా మరో 13.43లక్షలమంది చనిపోయారు. మరో 10,322 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.47 కోట్లకుపైగా నమోదుకాగా మరో 10.72 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లమందికి కరోనాసోకి వారిలో 2,58,374 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా ఉంటేమరో 4,44,011 మంది ఆసుపత్రుల్లోనే వైరస్‌తో పోరాతూ చికిత్సల్లో ఉన్నారు. ఇక 19ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.37కోట్లమందికి కరోనాసోకి వారిలో 23,770 మందిచనిపోయారు.రికవరీలు 1.34కోట్లకుపైగా నమోదుకాగామరో2,58,639మంది ఇప్పటికీమృత్యువుతో పోరాడుతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.

# నిర్మల్‌లో అట్టహాసంగా రాష్ట్రస్థాయి సైన్స్‌ఫెయిర్

● ప్రారంభించిన మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని కొండాపూర్ సమీపంలో గల సేయింట్ థామస్ పాఠశాలలో సోమవారం రోజు రాష్ట్రస్థాయి సైన్స్ ఫేయిర్ (విద్యావైజ్ఞానిక ప్రదర్శన) కార్యక్రమాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, జడ్పిచైర్‌పర్సన్ విజయలక్ష్మి, కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీలు జ్యోతి ప్రజ్వలన చేసి అట్టహాసంగా ప్రారంభి ఎగ్జిబిట్లను తిలకించి అభినందించారు. మూడు రోజులపాటు జరుగనున్న రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన, ఇన్స్పైర్ అవార్డ్స్, మానక్ ప్రదర్శన 2023ని మంత్రులు, ఉన్నతాధికారులు లాంఛనంగా ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి 516 మంది విద్యార్థులు, 280 మంది ఇన్స్పైర్ విజేతలతో పాటు గైడ్ టీచర్లు ఈ సైన్స్‌ఫేయిర్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ బాల శాస్త్రవేత్తలుగా భవిష్యత్తులో అనేక నూతన ఆవిష్కరణలు చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం నుంచి జాతీయ స్థాయికి 50 ప్రదర్శనలు పంపనున్నట్లు మంత్రి తెలిపారు. గత ఏడాది తెలంగాణకు 8 ఉత్తమ ప్రదర్శనలు ఎంపికవడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. ఈసందర్భంగా విద్యార్థులను మంత్రి సబితా ఇంద్రారెడ్డి అభినం దించారు. మన విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి వేదికలపై జపాన్, కంబోడియా దేశాలలో పాల్గొనిసత్తా చాటారని అన్నారు. తెలంగాణ విద్యార్థులు ప్రపంచంలో ఎక్కడకు వెళ్లిన సత్తా చాటాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్ష అని పేర్కొన్నారు. సమాజానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలు చేయాలన్నారు. 50వ రాష్ట్రస్థాయి ప్రదర్శనకు అన్ని ఏర్పాట్లు చేసిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, జిల్లా పాలనాధికారికి ధన్యవాదాలు తెలిపారు. ఇక్కడకు వచ్చిన విద్యార్థులు జిల్లాస్థాయి ఉత్తములుగా ఉండి రాష్ట్రస్థాయికి వచ్చారని, ఇక్కడ నుంచి జాతీయస్థాయికి వెళ్లాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రపంచవ్యాప్తంగా శాస్త్ర సాంకేతిక రంగాల్లో అనేక మార్పులువస్తున్నాయని అన్నారు. నిత్యం మన దైనందిక జీవితంలో జరిగే సంఘటనలతో నూతన ఆవిష్కరణలు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రతీ జిల్లా నుంచి 14 మంది ఎంపికయ్యారని, మంచి ప్రదర్శనతో ఆకట్టుకోవాలన్నారు. సరస్వతి నిలయం నిర్మల్ జిల్లాలో ఈ కార్యక్రమం జరుగడం ఎంతోగొప్ప విషయమన్నారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ద్రపర్శన నిర్మల్‌లో నిర్వహించడం ఎంతో హర్షదాయకమన్నారు. హైదరాబాద్ కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిం చినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మూడు రోజులపాటు విద్యార్థులకు, టీచర్లకు అన్ని రకాల సదుపాయాలు కల్పించినట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ డైరెక్టర్ దేవసేన, అదనపు కలెక్టర్‌లు హేమంత్ బోర్కడే, రాంబాబు, ఎమ్మెల్యేలు విఠల్‌రెడ్డి, ఆజ్మీర రేఖాశ్యాంనాయక్, ఎమ్మెల్సీలు రఘోత్తమ్‌రెడ్డి, ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్, ట్రిపుల్ ఐటీ వైస్ చాన్సలర్ వెంకటరమణ, ఆర్‌జెడి సత్యనారాయణ రెడ్డి, డిఇఒ రవీందర్‌రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు.

## 14 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో
# కాంట్రాక్ట్ పద్ధతిలో 201 ట్యూటర్ పోస్టుల భర్తీ

నెలకు రూ. 57,700 వేతనం

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ట్యూటర్ల నియామకానికి ఆర్థిక శాఖ అనుమతి మంజూరు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 14 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లోని 201 ట్యూటర్ పోస్టులను నియమించుకోవడానికి అనుమతిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించి జీవో ఆర్‌టీ నంబర్ 18ని ఆర్థిక శాఖ కార్యదర్శి రోనాల్డ్‌రాస్ విడుదల చేశారు. రాష్ట్రంలోని 14 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ట్యూటర్లను నియమించుకోవడానికి అనుమతించింది. కాంట్రాక్ట్ పద్ధతిలో నియమకాలను చేపట్టడానికి అనుమతించింది. ట్యూటర్ల నియామకం మార్చి 31 లేదా రెగ్యులర్ పోస్టులు భర్తీ అయ్యే వరకు కొనసాగనున్నట్టు ఉత్తుర్వులో పేర్కొన్నారు. కాంట్రాక్ట్ పద్ధతిలోని నియమించే ట్యూటర్లకు నెలకు రూ. 57,700 వేతనం చెల్లించనున్నారు.

**14 మెడికల్ కాలేజీల్లో ట్యూటర్ల వివరాలు..**

రిమ్స్- ఆదిలాబాద్ - 16, ప్రభుత్వ మెడికల్ కాలేజ్- నిజామాబాద్ - 16, ప్రభుత్వ మెడికల్ కాలేజ్- నిజామాబాద్ - 16, ప్రభుత్వ మెడికల్ కాలేజ్- మహబూబ్‌నగర్ - 10, ప్రభుత్వ మెడికల్ కాలేజ్- సిద్దిపేట్ - 08, ప్రభుత్వ మెడికల్ కాలేజ్- నల్గొండ - 18, ప్రభుత్వ మెడికల్ కాలేజ్- సూర్యాపేట్ - 18, ప్రభుత్వ మెడికల్ కాలేజ్- సంగారెడ్డి - 13, ప్రభుత్వ మెడికల్ కాలేజ్- నాగర్‌కర్నూల్ - 14, ప్రభుత్వ మెడికల్ కాలేజ్- వనపర్తి - 16, ప్రభుత్వ మెడికల్ కాలేజ్- భద్రాద్రికొత్తగూడెం - 15, ప్రభుత్వ మెడికల్ కాలేజ్- జగిత్యాల్ - 14, ప్రభుత్వ మెడికల్ కాలేజ్- మంచిర్యాల్-13, ప్రభుత్వ మెడికల్ కాలేజ్- మహబూబాబాద్ - 14, ప్రభుత్వ మెడికల్ కాలేజ్- రామగుండం - 16, మొత్తం -201.



# కెటిఆర్ మామ దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 9:** హైదరాబాద్‌లో సోమవారంనాడు తన వియ్యంకుడు మంత్రి కెటిఆర్ మామగారైన, దివంగత పాకాల హరినాథ్‌రాదు దిశదిన కర్మ కార్యక్రమంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివంగత హరినాథ్‌రావు చిత్ర పటానికి సిఎం కెసిఆర్ పుష్పాంజలి ఘటించారు. దివంగత హరినాథ్ కుమార్తె శైలిమ(మంత్రి కెటిఆర్ సతీమణి), కుమారులు రాజ్ పాకాల, శైలేంద్ర పాకాలను, ఇతర కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా తన కుమారుడు మంత్రి కెటిఆర్, మనుమడు హిమాన్షు, మనుమరాలు అలేఖ్య ఇతర కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్, వేముల ప్రశాంత్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్, మల్లారెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బి.వినోద్‌కుమార్, ఎంపీలు నామా నాగేశ్వరరావు, జోగినపల్లి సంతోష్‌కుమార్, వద్దిరాజు రవిచంద్ర, రంజిత్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, వెంకటేశ్ నేత, బిబి పాటిల్, కవితా నాయక్, ఎమ్మెల్సీలు మధుసూధనాచారి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, శేరి సుభాష్‌రెడ్డి, బస్వరాజు సారయ్య, బండ ప్రకాశ్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, లక్ష్మారెడ్డి, కేపి వివేకానంద, కాలె యాదయ్య, రసమయి బాల కిషన్, క్రాంతి కిరణ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్, మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్న సిఎం కెసిఆర్

● ఎఐసిసి కార్యదర్శి, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

**మంథని - ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సర్పంచ్‌ల హక్కులను కాలరాసేలా ప్రభుత్వం వ్యవహ రిస్తున్నదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రజాప్రతినిధులపైన నిర్బంధం పెరిగిందని అదే విధంగా స్థానిక సంస్థలను పూర్తిస్థాయిలో నిర్వీర్యం చేసేలా ముఖ్య మంత్రి కెసిఆర్ చర్యలు ఉంటున్నాయని ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా మంథనిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నిర్ణయాలపైన నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని, సర్పంచ్‌లు హక్కుల సాధన కోసం ధర్నాకు వెళుతుంటే ఎక్కడికక్కడే వారిని నిర్బంధించి అరెస్టు చేయటం విచారకర మన్నారు. సర్పంచ్‌లకు ఉన్న అధికారాలు తీసేసిన వాటిని అధికారుల చేతిలో పెట్టినన ప్రభుత్వం వారికి అనుకూలంగా ఉన్నవారికి వత్తాసు పలుకుతుందని ప్రతిపక్ష పార్టీల చెందిన సర్పంచ్‌లను వేధింపులకు గురిచేస్తుందన్నారు. స్థానిక సంస్థలకు సంబంధించిన వాటికి నిదులు కేటాయించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికాబద్ధంగా నిర్వీర్యం చేస్తున్నాయని ఆయన అన్నారు. నాలుగు నెలల నుండి పంచాయతీలకు రూ.1250 కోట్లు స్టేట్ ఫైనాన్సు నుండి పంచాయతీలకు రావల్సి ఉండగా అదేవిధంగా 15వ ఫైనాన్సు నుండి రూ.35000కోట్ల రూపాయలు పంచాయతీలకు రావల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం వాటిని పక్కదారి పట్టించిందన్నారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఒక్కరూపాయి కూడ ఇవ్వటం లేదని అప్పుల భాదతో సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆయన అన్నారు. సర్పంచ్‌లను భయాందోళనలకు గురిచేస్తూ గ్రామాల్లో అభివృద్ధి పనులు 30రోజుల్లో పూర్తి చేయకుంటే సర్పంచ్‌లను సస్పెండ్ చేస్తామని భయభ్రాంతులకు గురిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులకు వెంటనే నిధులు విడుదల చేయాలని, సర్పంచ్‌లకు పూర్తి స్థాయిలో అధికారాలు ఇవ్వాలని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న గ్రామపంచాయతీలకు నిధులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయపరంగా పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలకు రావల్సిన డిఎంఎఫ్ నిధులు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఇతర జిల్లాలకు తరలిస్తున్నారని ఆయన ఆరోపించారు. సమావేశంలో భూపాలపల్లి జిల్లా డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్, కిసాన్‌సెల్ కోఆర్డినేటర్ శశిభూషణ్‌కాచే, సింగిల్‌విండో డైరెక్టర్ రావికంటి సతీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, జంజర్ల శేఖర్, ఆజీంఖాన్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న ఎఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు

# మహిళా భద్రతా విభాగం అధిపతిగా శిఖాగోయల్ సిఐడి చీఫ్‌గా మహేష్‌భగవత్ పదవీస్వీకారం

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్ర మహిళా భద్రతా విభాగం (డబ్ల్యుఎస్‌డబ్ల్యు) అధిపతిగా సీనియర్ ఐపిఎస్ అధికారిణి శిఖాగోయల్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. లక్‌డికాపూల్‌లోని తన కార్యాలయంలో డబ్ల్యుఎస్‌డబ్ల్యుగా బాధ్యతలు స్వీకరించిన తరువాత శిఖాగోయల్ డిజిపి అంజనీకుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కాగా సిఐడి చీఫ్‌గా మహేష్ భగవత్ కూడా సోమవారం నాడు బాధ్యతలు చేబట్టారు. బాధ్యతలు చేబట్టిన తరువాత ఆయన హోంమంత్రి మహమూద్ అలీ, డిజిపి అంజనీ కుమార్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. వీరితోపాటు పోలీసు కంప్యూ టర్ సైన్స్ అదనపు డిజిపిగా పోలీసు నియామక మండలి ఛైర్మన్‌గా వున్న వివి శ్రీనవాసరావు, పోలీసు శిక్షణా విభాగం ఐజిగా డాక్టర్ తరుణ్‌జోషి కూడా సోమవారం డిజిపి కార్యాలయంలోని తమ కార్యాలయాల్లో బాధ్యతలు చేబట్టారు.






డబ్ల్యుఎస్‌డబ్ల్యు అధిపతిగా శిఖాగోయల్, సిఐడి చీఫ్‌గా మహేష్ భగవత్ బాధ్యతలు చేబట్టిన దృశ్యాలు

# నాగర్‌కర్నూల్‌లో కన్నకొడుకును కడతేర్చిన తండ్రి

● ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 9, ప్రభాతవార్త:** తాడూర్ మండలం ఇంద్రకల్ గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. కన్నతండ్రే కొడుకుని హతమార్చిన సంఘటన సోమవారం రాత్రి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తాగుడుకు బానిసైన కొడుకు చేష్టలతో విసుగెత్తిన తండ్రి ఈ దారుణానికి ఒడిగట్టాడు. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా తాడూర్ మండలం ఇంద్రకల్ గ్రామానికి చెందిన నరసింహారెడ్డి విమలమ్మ దంపతులకు ముగ్గురు మగ సంతానం. పెద్ద కుమారుడు శ్రీకాంత్‌రెడ్డి (38) తాగుడకు బానిసై నిత్యం తల్లిద ండ్రులను వేధిస్తుండేవాడు. శ్రీకాంత్ రెడ్డి రోజు మాదిరిగానే పీకల వరకు తాగి ఆదివారం సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చి తల్లిదండ్రులతో గొడవపడ్డాడు. ఈ పెనుగులాటలో శ్రీకాంత్‌రెడ్డి క్రింద పడటంతో తండ్రి కోపంతో రాయితో కొట్టడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. ఆందోళన చెందిన తల్లిదండ్రులు పక్కనే ఉన్న వరి గడ్డి తీసుకొచ్చి మృతదేహంపై వేసి కిరోసిన్, పెట్రోల్ పోసి నిప్పంటించారు. దీంతో శ్రీకాంత్‌రెడ్డి మృతదేహం పూర్తిగా మంటల్లో కాలిపోయింది. విషయం కాస్త బయటకు పోక్కడంతో మిగతా కుటుంబ సభ్యులు నరసింహారెడ్డి విమలమ్మలను నిలదీశారు. శ్రీకాంత్‌రెడ్డి సోదరుడు రవీందర్‌రెడ్డి సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



శ్రీకాంత్‌రెడ్డి (ఫైల్)

# రాష్ట్రంలో నిజమైన ప్రతిపక్షం వైఎస్సార్‌టిపి

వైఎస్సార్ రాజకీయ కార్యాచరణ కమిటీ సభ్యుడు గట్టు రాంచందర్‌రావు

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిజమైన ప్రతిపక్షం వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అని ఆ పార్టీ రాజకీయ కార్యాచరణ కమిటీ సభ్యులు గట్టు రాంచందర్‌రావు అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇప్పటి వరకు ఎన్ని ఆటంకాలు ఎదురైనా ఎదుర్కొన్నామని అన్నారు. తెలంగాణలో జై తెలంగాణ అనే హక్కు ఇప్పుడు మాకే ఉందన్నారు. సైద్ధాంతిక, నిర్మాణాత్మక పోరాటాలు ఇక మీద కొనసాగిస్తాం అన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం మా అజెండా అన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణంపై కసరత్తు జరుగుతుందన్నారు. అన్ని పార్టీల్లో ఉన్న వైఎస్సాఆర్ అభిమానులను ఆహ్వానిస్తున్నామని, మిగిలిన పార్టీలో ఉంటూ అవమానాలకు గురి అవుతున్నారన్నారు. వైఎస్సాఆర్ అభిమానులు ఎక్కువగా కాంగ్రెస్‌లో అవమానాలు ఎదుర్కొంటున్నారని, కాంగ్రెస్ పార్టీ అనే వాహనం డ్రైవింగ్ సీటు టిడిపి చేతిలో ఉందన్నారు. అన్ని జిల్లాల్లో కేడర్ సమావేశాలు ప్రారంభం అవుతున్నాయన్నారు. ఈనెల 12 నుంచి జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. పార్టీ కార్యకర్తలను కలుపుకుని ఐక్యంగా ముందుకు వెళ్తామన్నారు. ఈ సమావేశంలో సభ్యులు పిట్టా రాంరెడ్డి, నీలం రమేష్, గడిపెల్లి కవిత, ఏపూరి సోమన్నలు పాల్గొన్నారు.

**వైఎస్సార్ ఎస్‌హెచ్‌జి కో ఆర్డినేటర్‌గా చైతన్యరెడ్డి నియామకం**

వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ స్వయం సహాయక సంఘాల(ఎస్‌హెచ్‌జి)ల రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా అన్ను చైతన్యరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదేశాలు జారీ చేశారు.

# విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

**భారత్ మాజీ క్రికెటర్ ప్రజ్ఞాన్ ఓజా**

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని.. అప్పుడే వారు ఒత్తిడికి గురికాకుండా ఉంటారని భారత మాజీ క్రికెటర్ ప్రజ్ఞాన్ ఓజా అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన మేరు ఉత్సాహం వార్షిక క్రీడా దినోత్సవంలో ప్రజ్ఞాన్ ఓజా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేరు ఇంటర్నేషనల్ స్కూల్ వ్యవస్థాపకులు మేఘనరావు జూపల్లితోపాటు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులను శారీరకంగా ధృడంగా తయారు చేయడం కోసం ప్రతి ఏడాది ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్టు నిర్వహకులు తెలిపారు. విద్యార్థులు చదువుకుంటూనే తమకు ఇష్టమైన క్రీడల్లోనూ పాల్గొనాలని ప్రజ్ఞాన్ ఓజా పిలుపునిచ్చారు. క్రీడల్లో పాల్గొంటే శారీరకంగా ధృడంగా ఉంటారని అన్నారు.

## పోలీస్ నియామకాల్లో అవకతవకలపై
# యువజన సంఘాల ఆందోళన

**ప్రగతిభవన్ ముట్టడికి యత్నం.. అరెస్ట్ చేసిన పోలీసులు**



**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** కానిస్టేబుల్, ఎస్సై నియామకాల్లో అవకతవకలు జరిగాయంటూ ప్రగతిభవన్‌ముట్టడికి విద్యార్థి సంఘాల నేతలు యత్నించారు. ఆందోళన కారులను పోలీసులు అడ్డుకోవడంతో ప్రగతిభవన్ వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు నియామకాల్లో అవకతవకలు జరిగాయని నష్టపోయిన అభ్యర్థులకు న్యాయం చేయాలంటూ నినాదాలుచేశారు దీంతో నిరసనలకు దిగిన వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా ఎస్ఐకానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యల పరిష్కారానికి ఎస్.ఐకానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యల పరిష్కార పోరాటసమితి ఇచ్చిన పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి యువ జన సంఘాల నేతలు సుమారు వెయ్యిమందిని ఎక్కడి కక్కడే అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లో ప్రగతిభవన్‌కు ర్యాలీగాతరలిన నేతలను నెక్లెస్‌రోడ్‌లో అరెస్ట్ చేసి గోషామహల్ స్టేడియంకు తరలించారు. అభ్యర్థుల అరెస్ట్‌ను ప్రొఫెసర్ కోదండరాంతోపాటు వివిధ పార్టీల నేతలు ఖండించారు.

# స్వాతి లక్రాకు ఘనంగా వీడ్కోలు

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్ర మహిళా భద్రతా విభాగం అధిపతిగా నాలుగేళ్లకు పైగా పని చేసి తెలంగాణ ప్రత్యేక పోలీసు బెటాలియన్ల అదనపు డిజిగా బదిలీ అయిన స్వాతి లక్రాకు సోమవారం నాడు ఆ విభాగం సిబ్బంది ఘనంగా వీడ్కోలు ఇచ్చారు. మహిళా భద్రతా విభాగం నూతన అధిపతిగా శిఖా గోయల్‌ను సర్కారు నియమించగా ఆమె సోమవారం నాడు బాధ్యతలు స్వీకరించగా అనంతరం ఆ విభాగం సిబ్బంది స్వాతి లక్రాకు పూల బొక్కేలు ఇచ్చి వీడ్కోలు తెలిపారు. ఈ సం ద ర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా భద్రతా విభాగం నేడు దేశంలోనే మొదటి స్థానంలో వుందని, దేశానికే ఇది రోల్ మాడల్‌గా నిలిచిందని అన్నారు. ఈ విభాగం లో తాను పనిచేయడం ఎన్నో మధుర జ్ఞాపకాలను మిగిల్చిందని ఆమె తెలిపారు. త్వరలోనే తాను తెలంగాణ ప్రత్యేక పోలీసు బెటాలియన్ల అదనపు డిజిగా బాధ్యతలు చేబడతానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఐజి సుమతి సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేటి నుంచి మోడల్ స్కూళ్లలో ప్రవేశాలకు దరఖాస్తులు

ఫిబ్రవరి 15 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్స్‌లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రవేశాల కోసం నిర్వహించే ప్రవేశ పరీక్షకు దరఖాస్తులను నేటి(మంగళవారం) నుంచి స్వీకరించనున్నారు. దరఖాస్తులను ఫిబ్రవరి 15 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్టు మోడల్ స్కూల్స్ డైరక్టర్ ఉషారాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో ప్రవేశాలతోపాటు 7 నుంచి 10వ తరగతి వరకు మిగిలిన సీట్ల భర్తీ కోసం పరీక్షను నిర్వహించనున్నారు. పరీక్షను ఏప్రిల్ 16న నిర్వహిస్తారు. 6వ తరగతిలో ప్రవేశాల కోసం ఏప్రిల్ 16న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తారు. 7 నుంచి 10 వ తరగతి వరకు మిగిలిన సీట్ల కోసం ఏప్రిల్ 16న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తారు. ప్రవేశాల కోసం విద్యార్థులు తమ హాల్ టికెట్లను ఏప్రిల్ 8 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ప్రకటనలో పేర్కొన్నారు. పరీక్షలను మండల కేంద్రాల్లో ఉన్న మోడల్ స్కూల్స్‌లో నిర్వహించనున్నారు. మెరిట్ లిస్టును మే 2న సీజీజీకి ఇవ్వనున్నారు. మే 15న ఫలితాలను ప్రకటిస్తారు. జిల్లాల జాయింట్ కలెక్టర్లు మే 22న సెలెక్షన్ లిస్టును ఫైనల్ చేస్తారని.. మే 24న మోడల్ స్కూల్స్ వారీగా సెలక్షన్ లిస్టును ప్రకటిస్తారు. మే 25 నుంచి 31 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేసి ప్రవేశలను ఇవ్వనున్నారు. క్లాసులను జూన్ 1 లేదా ప్రభుత్వం 2023-24 విద్యా సంవత్సరం క్యాలెండర్ ప్రకారం నిర్ణయించిన తేది నుంచి క్లాసులు ప్రారంభం అవుతాయని మోడల్ స్కూల్స్ డైరక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.




## ఉద్యోగులు, ప్రభుత్వ సహకారంతో
# సంస్థ నష్టాలను తగ్గించుకోగలిగాం

● ఆర్టీసి చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 9, ప్రభాతవార్త:** ఆర్టీసి ఉద్యోగులు, అద్దె బస్సుల యజమా నులు, ప్రభుత్వ సహకారంతో సంస్థలో నష్టాలను తగ్గించుకోగలిగామని ఆర్టీసి సంస్థ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. రాష్ట్ర అద్దె యజమానుల సంక్షేమ సంఘం డైరీ ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో జరిగింది. ముఖ్యఅతిథులుగా హాజరైన బాజిరెడ్డి గోవర్ధన్, సంస్థ ఎండి వీసీ సజ్జన్నార్ డైరీని ఆవిష్కరించి ప్రసంగించారు. బాజిరెడ్డిగోవర్ధన్ మాట్లాడుతూ అద్దెబస్సుల యజమానుల సమస్యలను గతంలోనే పరిష్కరించామని, ఇతర సమస్యలు తమ దృష్టికి తీసుకువచ్చారని, ఆ సమస్యలు కూడా పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కరోనా తర్వాత నష్టాలను అధిగమిస్తూ ముందుకు సాగుతున్నామని, ప్రతిరోజు రూ.10కోట్ల నుంచి రూ.4కోట్లకు నష్టాలను తగ్గించు కోగలిగామని అన్నారు. 50మంది ఉద్యోగులున్న అతిపెద్ద సంస్థ ఆర్టీసి అని, 5వేల కుటుంబాలను దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రుల ఆలోచించి అద్దెబస్సు యజమానులు సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. సిఎం కెసిఆర్ కూడా ప్రతి సంవత్సరం రూ.1500కోట్లు రుణ సదుపాయం అందించి సహకారం అందిస్తున్నారని, ఈ విధంగా ప్రభుత్వం నిధులను అందించడం వల్ల సంస్థకు ఎంతో మేలు జరుగుతోందన్నారు. వీసీ.సజ్జన్నార్ మాట్లాడుతూ అందరి సహకారంతో సంస్థ అభివృద్ధిలోముందుకు సాగుతోందన్నారు. కోవిడ్ కారణంగా అన్నివర్గాలవారు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రజల ఆదరణ వల్ల సంస్థలో తీసుకువచ్చిన సంస్కరణల వలన్ల నేడు సంస్థకు పూర్వవైభవం దిశగా అభివృద్ధి చెందుతోందన్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్టీసి సంస్థ ఈడీలు పురుషోత్తమ్ నాయక్, మునిశేఖర్, వినోద్, తెలంగాణ రాష్ట్ర అద్దెబస్సుల యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అబ్బుమధుకర్‌రెడ్డి, మహి పాల్‌రెడ్డి, కోశాధికారి సత్యంబాబు, ఉపాధ్యక్షుడురవి, సంయుక్త కార్యదర్శిమాధవరెడ్డి, అదనపు కార్యదర్శి జి.రామకృష్ణారెడ్డి, కార్యదర్శి బాలవర్ధన్‌రెడ్డి, బస్‌బాడీ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



గవర్నర్ తమిళసైకి జ్ఞాపికను అందజేస్తున్న భృంగీ పాఠశాల చైర్మన్ డాక్టర్ ఎ.చంద్రశేఖర్

# పిల్లలను చదువు పేరుతో ఒత్తిడికి గురి చేయెద్దు

## కరోనా వాక్సిన్ ను 150 దేశాలకు అందించిన ఘనత భారతదేశానికే దక్కింది

### భృంగీ స్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో గవర్నర్ తమిళసై సౌందర్‌రాజన్

**వికారాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** అహ్లాదంతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలని రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర్‌రాజన్ అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని భృంగీ ఇంటర్నేషనల్ స్కూల్ 20వ వార్షికోత్సవ వేడుకలకు గవర్నర్ తమిళసై ముఖ్యతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ తమిళసై మాట్లాడుతూ, విద్యార్థులకు విద్య నేర్పించే ఉపాధ్యాయులు అహ్లాదభరితంగా విద్యను బోధించాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు సైతం వారి పిల్లను ఇది చేయ్..అది చెయ్ అంటూ వత్తిడికి గురి చేయకుండా అటాపాటలతో విద్య వైపు పిల్లలను మరల్చాని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టంతో కాకుండా..ఇష్టంతో చదివినప్పుడే వారు లక్ష్యాలను చేరుకోగలుగుతారని అన్నారు. విలువలతో కూడిన విద్యను అందించేందుకు భృంగీ స్కూల్ యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఎంత చదువు చదివి..ఇతర దేశాలకు వెళ్లిన మన దేశ గొప్పతనాన్ని చాటి చెప్పేందుకు కృషి చేయాలన్నారు. స్వామి వివేకానంద ఏ దేశం వెళ్లిన భారతదేశ గొప్పతనాన్ని వివరించేవారని గుర్తు చేశారు. సుదీర్ఘ ఆలోచన ఉన్న గొప్ప వ్యక్తి ప్రధాని నరేంద్రమోదీ అని, కరోనా మహమ్మారి విజృంభించిన సమయంలో కరోనా వ్యాక్సినేషన్ తయారు చేసి 150 దేశాలకు ఉచితంగా అందించిన ఘనత భారతదేశానికే దక్కుతుందని తెలిపారు. గౌతమ్ మాడల్ స్కూల్స్ విద్యా సంస్థల చైర్మన్ వెంకట్‌నారాయణ మాట్లాడుతూ, ఉద్యోగం కోసం విద్యనభ్యసించరాదని, ఉద్యోగాలు ఇచ్చేందుకు విద్యనభ్యసించాలని సూచించారు. భృంగీ విద్యా సంస్థల చైర్మన్, మాజీ మంత్రి డాక్టర్ ఎ.చంద్రశేఖర్ మాట్లాడుతూ, చదువుకోని తన తల్లిదండ్రులు, తనకు చదువు నేర్పించి ఇంతవాడిని చేశారని, వారికి ఎల్లప్పుడు రుణపడి ఉన్నాని తల్లిదండ్రులను గుర్తు చేసుకుంటూ కళ్ళు చమర్చారు. తాను డాక్టర్‌గా విద్య నభ్యసించినందునే రాజకీయంగా ఎదగానని పేర్కొన్నారు. విద్య గొప్పతనం ఏమంటే..మనల్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భృంగీ విద్యాసంస్థల కార్యదర్శి ఎ.ప్రమీల, డైరెక్టర్‌లు కుమారస్వామి, శివప్రసాద్, ప్రిన్సిపల్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుల మధ్య ఘర్షణ...

# బ్లేడుతో దాడి, యువకుడు మృతి

## నిందితులను అరెస్ట్ చేయాలంటూ మహంకాళీ పోలీస్‌స్టేషన్ ముందు మృతుని కుటుంబసభ్యుల ఆందోళన



హత్యకు గురైన శివాజీ(ఫైల్)

**హైదరాబాద్ (బేగంపేట) జనవరి 9,ప్రభాతవార్త :** సికింద్రాబాద్ మహంకాళీ పోలీస్‌స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది.స్నేహితుల మధ్య జరిగిన ఘర్షణ లో ఓ యువకునిపై అతని స్నేహితులు పదునైన బ్లేడుతో దాడి చేసి అతని ప్రాణాలు బలిగొన్నారు. మద్యం మత్తులో జరిగిన ఈ వివాదంలో ఒకరి ప్రాణాలు పోయాయి.ఈ ఘటన మహంకాళీ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది.ఇన్స్‌పెక్టర్ కావేటి శ్రీనివాసులు కథనం మేరకు వివరా లిలా ఉన్నాయి.ఓల్డ్‌గాస్ మండీకి చెందిన భూక్యాశివాజీ (23) ఓ కొరియర్ సంస్థలో పనిచేస్తున్నాడు.ఆదివారం ఇంటి పక్కన ఉండే వారి పెళ్లికి వెళుతున్నానని అతని తల్లి సుజాతకు చెప్పి బయటకు వెళ్లాడు.గం 12ల సమయంలో సైనిక్ పురికి చెందిన మింటూ అలియాస్ డేనియల్ తో కల్సి ఇంటి సమీపంలో మద్యం సేవిస్తున్నారు.ఇదే సమయంలో ఒగుర్తు తెలియని యువకుడు అటుగా వెళుతుండగా ఎవరు నీవు,ఇక్కడేమి చేస్తున్నావంటూ బెదిరించడంతో పాటు చేయిచేసుకున్నారు.ఆ యువకుడు తన మిత్రునికి ఫోన్ చేసి తన వాహనంలో పెట్రోలు అయిపోయిందని ఓల్డ్‌గాస్ మండీకి రావాలంటూ సూచించాడు.దీంతో మరో యువకుడు కారులో అక్కడికి వచ్చాడు.కొద్దిసేపు మరో మారు శివాజీతో గొడవపడి నిందితుని చేతిలో ఉన్న పువ్వులు కట్ చేసేబ్లేడుతో శివాజీపై దాడికి చేసి వెంటనే కారులో పరారయ్యాడు.ఉదయం గం 6.45నిమిషాలకు స్థానికులు రక్తపు మడుగులో పడిఉన్న శివాజీని చూసి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి చూడగా అప్పటికే శివాజీ చనిపోయి ఉండటంతో మృతదేహాన్ని గాంధీ అసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలం నుంచి భయంతో పారిపోయిన డేనియల్ ఉదయం పోలీస్‌స్టేషన్ కు వచ్చి జరిగిన విషయాన్ని పోలీసులకు తెలియజేసాడన్నారు.ఈ ఘటనపై మహంకాళి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**నిందితులను అరెస్ట్ చేయాలంటూ పోలీస్‌స్టేషన్ ముందు ఆందోళన:** దారుణ హత్యకు గురైన భూక్యా శివాజీ(23) హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని,వారిని వెంటనే అరెస్ట్ చేయాలంటూ మృతుని కుటుంబసభ్యులు, బంధువులు మహంకాళీ పోలీస్‌స్టేషన్ ముందు కొద్ది సేపు ఆందోళన నిర్వహించారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు సిసి పుటేజిని పరిశీలిస్తు న్నామని, నిందితులను త్వరలోనే అరెస్ట్ చేస్తామని వారిని శాంతిం పజేసారు.

## యూత్ ఐకాన్‌గా రాహుల్ గాంధీ: శత్రుఘ్న సిన్హా



**న్యూఢిల్లీ, జనవరి 9:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా చేపట్టిన భారత్ జోడో యాత్రపై ప్రశంసలు కురిపించారు తృణమూల్ కాంగ్రెస్ ఎంపి శత్రుఘ్న సిన్హా. ఇది చారిత్రక, విప్లవ యాత్రగా అభివర్ణించారు. రాహుల్‌గాంధీ యూత్ ఐకాన్ గా ఎదిగారని కొనియాడారు. గతంతో పోలిస్తే ఆయన ఇమేజ్ పూర్తిగా మారిపోయిందన్నారు. కొందరు ఆయన ఇమేజ్‌ను దెబ్బతీయాలని చూస్తున్నారని, కానీ దేశంలోనే అత్యంత పట్టుదల నాయకుడిగా ఎదిగారని పేర్కొన్నారు. ‘ రాహుల్ గాంధీకి ప్రధామంత్రి అయ్యే సత్తా ఉంది. ఆయన కుటుంబం నుంచి పలువురు ప్రధానమంత్రిగా దేశానికి సేవలందించారు. దేశ అభివృద్ధికి తమ జీవితాన్ని అంకితం చేశారు. సంఖ్యాపరంగా చూసుకుంటే 2024లో మమతా బెనర్జీ గేమ్ ఛేంజర్‌గా మారనున్నారు. మమతా బెనర్జీ ఒక ఉక్కు మహిళ, ప్రస్తుతం ఆమెను ఎవరూ తేలికగా తీసుకోలేరు’ అని పేర్కొన్నారు సిన్హా. బిజెపి సీనియర్ నేత ఎల్‌కె అద్వానీ చేపట్టిన రథయాత్ర, మాజీ ప్రధాని చంద్రశేఖరన్ చేపట్టిన యాత్రలతో భారత్ జోడోయాత్రను పోల్చారు శత్రుఘ్న సిన్హా. 2024 ఎన్నికలపై భారత్ జోడో యాత్ర కచ్చితంగా ప్రభావం చూపిస్తుందన్నారు. ప్రధాని ఎవరనేది దేశ ప్రజలు నిర్ణయిస్తారని, విభిన్న రాజకీయ పార్టీల ప్రజలంతా ఏకతాటిపైకి వస్తారని పేర్కొన్నారు.

# డిజిపి అంజనీ కుమార్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు

## బిఆర్ఎస్‌లో చేరిన 12 మంది ఎంఎల్ఎలపై చర్యలకు వినతి



**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచి బిఆర్ఎస్‌లో చేరిన 12 మంది ఎంఎల్ఎలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ నాయకులు సోమవారం డిజిపి అంజనీ కుమార్‌ను కోరారు. ఈ మేరకు వారు డిజిపికి ఒక వినతి పత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్‌లోకి ఫిరాయించిన ఎంఎల్ఎలకు సంబంధించి ఇంతకు ముందు మొయినాబాద్ పోలీసు స్టేషన్‌లో అందజేసిన ఆధారాలను సిబిఐకి బదలాయించాలని రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా డిజిపిని కోరారు. ఎంఎల్ఎల కొనుగోలు కేసులో హైకోర్టు ఆదేశాల మేరకు నిందితులుగా వున్న వారిపై చర్యలు తీసుకోవాలని, ఇదే సమ యంలో బిఆర్ఎస్‌కు చెందిన నలుగురు ఎంఎల్ఎలు పార్టీ మారేందుకు సిద్ధమైనట్లు వార్తలు వచ్చాయని, వారిపైనా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. బిఆర్ఎస్ లో చేరిన తమ పార్టీ ఎంఎల్ఎలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇదే విషయమై ఫిర్యాదు చేసేందుకు చీఫ్ సెక్రటరీని సమయం కోరితే ఆయన తప్పి ంచుకు తిరుగుతున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఈ విషయంలో చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్ బాధ్యతారహిత్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగా అమ్ముడు పోయిన ఎంఎల్ఎలకు చీఫ్ సెక్రటరీ వతాస్తు పలుకుతున్నారని ఆయన ఆరోపించారు. పార్టీ ఫిరాయించిన 12 మంది ఎంఎల్ఎల నియో జికవర్గాలలో సంక్రాంతి తరువాత కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలు చేబడుతుందని ఆయన తెలిపారు. ఎంఎల్ఎల ఫిరాయింపు అంశంపై స్పీకర్‌కు కూడా ఫిర్యాదు చేస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. దీంతో పాటు నాగర్ కర్నూలు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒక ప్రాజెక్టుకు సంబంధించిన శిలా పల కాన్ని సందర్శించేందుకు వెళ్లగా అక్కడి బిఆర్ఎస్ నాయకులు తమ వారిని అకారణంగా తిట్టారని, కొందరిపై భౌతికదాడులకు దిగారని, ఇది దారుణమైన అంశమని దీనిపైనా డిజిపికి ఫిర్యాదు చేశామని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ఘటన సర్కారు తెగింపు చర్యగా ఆయన అభివర్ణించారు. ఇదే సమయంలో దీనిపై పో లీసులు మౌనంగా వుండడం కూడా స మంజసం కాదని ఆయన అన్నారు.

## బ్రెజిల్ రాజధానిలో బీభత్సం

≫ కాంగ్రెస్), సుప్రీంకోర్టు, అధ్యక్ష భవనాలను దేశ అధికార కేంద్రాలుగా భావిస్తారు. సుప్రీంకోర్టు వద్ద చేరిన ఆందోళనకారులపైకి హెలికాప్టర్ల నుంచి టియర్ గ్యాస్ ప్రయోగించారు. సైన్యం జోక్యం చేసుకొని బోల్సోనారోకు అధికారం అప్పజెప్పాలని, ప్రస్తుత అధ్యక్షుడు లూలాను తొలగించాలని ఆందోళనకారులు డిమాండ్ చేస్తున్నారు. ఆదివారం జరిగిన ఆందోళనలో దాదాపు మూడువేలమంది బోల్సోనారో మద్దతుదారులు పాల్గొన్నట్లు అంచనా. కొందరు ఆందోళనకారులు పోలీసులతోపాటుజర్నలిస్టులపైనా దాడులకు దిగారు. పార్లమెంట్ భవనం వద్ద 300మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల సందర్భంగా ట్రంప్ మద్దతుదారులు చేసిన అలజడిని బ్రెజిల్ ఘటనలు గుర్తు చేస్తున్నాయి. లూలా జనవరి 1న అధికారం చేపట్టిననాటి నుంచే బోల్సోనారో మద్దతుదారులు దేశంలోని పలు చోట్ల నిరసనలకు దిగారు. ప్రభుత్వ వాహనాలను తగులబెట్టారు.పోలీసులతోనూ ఘర్షణపడ్డారు. జనవరి 8న రాజధానిలో జరిగే ఆందోళనలో పాల్గొనాల్సిందిగా ఆన్‌లైన్‌లో ప్రచారం నిర్వహించారు.

**ఫాసిస్ట్ మూకల్ని బోల్సోనారో రెచ్చగొట్టారు : బ్రెజిల్ అధ్యక్షుడు లూలా :** బ్రెజిల్ పరిణామాలపై ఆ దేశ అధ్యక్షుడు లూలా స్పందించారు. అల్లరి మూకలను బోల్సోనారోనే రెచ్చగొట్టారని ఆయన విమర్శించారు. బోల్సోనారోకు మద్దతు తెలుపుతున్నవారిని మతోన్మాద ఫాసిస్ట్ శక్తులుగా ఆయన ఆరోపించారు. ఆందోళనకారులను కఠినంగా అణచివేయాలని భద్రతా దళాలను లూలా ఆదేశించారు. దోషులు శిక్ష అనుభవించాల్సిందే అన్నారు. తమ దేశంలో ఇలాంటి ఘటనలు గతంలో ఎన్నడూ జరగలేదని లూలాఅన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో లూలాకు 50.9 శాతం ఓట్లు రాగా, బోల్సోనారోకు 49.1 శాతం ఓట్లు లభించాయి. ఎన్నికల ఫలితాలను బోల్సోనారో నిరాకరించారు. కోర్టులు, ఎన్నికల వ్యవస్థలు తనకు వ్యతిరేకంగా పని చేశాయని ఆరోపించారు.

**అల్లర్లను ఖండించిన ప్రధాని మోడీ, జోబైడెన్ :** బ్రెజిల్ పరిణామాలపై ప్రపంచ దేశాల అధినేతలు స్పందించారు. ప్రధాని మోడీ బ్రెజిల్ ప్రభుత్వానికి తన పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ప్రజాస్వామ్య సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. ప్రభుత్వ భవనాలలో జరిగిన విధ్వంసం ఆందోళనకరమన్నారు. బ్రెజిల్‌లోని ప్రజాస్వామ్య వ్యవస్థలకు తన మద్దతు ఉంటుందని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ తెలిపారు.

అల్లరిమూకల ఆందోళనను ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. తాను భవిష్యత్‌లో ఆ దేశ అధ్యక్షుడు లూలాతో కలిసి పని చేస్తానంటూ ట్వీట్ చేశారు. రాజధాని నగరంలో జరిగిన విధ్వంసాన్ని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ ఖండించారు. బ్రెజిల్ ప్రజల ఆకాంక్షల్ని గౌరవించాలని ఆయన సూచించారు.

# కేంద్రం పెంచుతున్న డీజిల్ ధరలతో ఆర్టీసిపై తీవ్ర ప్రభావం

## జీవా వాటర్ బాటిళ్లను ప్రారంభించిన మంత్రి పువ్వాడ అజయ్



**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** ఎట్టి పరిస్థితుల్లోనూ ఆర్టీసీని ప్రైవేటు పరం చేయబోమని రవాణా శాఖ మంత్రి పి అజయ్‌కుమార్ స్పష్టం చేశారు. కేంద్రం పెంచిన డిజిల్ ధరల వల్ల ఆర్టీసీకి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆయన ఆరోపించారు. కేంద్రం లాభాల్లో ఉన్న ప్రభుత్వ సంస్థలను అమ్మాలని చూస్తోందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం నష్టాల్లో ఉన్న ఆర్టీసిని కాపాడుకోవాలని చూస్తుందన్నారు. ఈ క్రమంలో ఆర్టీసీ టిక్కెటేతర ఆదాయాన్ని పెంచుకునేందుకు సొంతంగా జీవా వాటర్ బాటిళ్ల వ్యాపారంలోకి దిగినట్లు తెలిపారు. హైదరాబాద్‌లో సోమవారం ఎంజిబిఎస్‌లో జీవా వాటర్ బాటిళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ ఏటా సంస్థ 90 లక్షల లీటర్ల వాటర్ బాటిళ్లను కొనుగోలు చేస్తున్నామని, ఇప్పుడా పరిస్థితి ఉండదన్నారు. ఆర్టీసీలో దాదాపు 50 వేల మందిని కాపాడుకునేందుకు ప్రత్యమ్నాయ ఆదాయం పెంచుకునేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. రాబోయే రోజుల్లో అన్ని డిపోలు లాభాల్లో నడుస్తాయని చెప్పారు. ప్రతీ రోజూ 9 వేల బస్సులు 33 లక్షల కిలోమీటర్ల తిరుగుతూ 30 లక్షల మందిని గమ్యస్థానాలకు చేర్చుతున్నట్లు వెల్లడించారు. సంస్థ చైర్మన్ బి గోవర్ధన్ మాట్లాడుతూ సంస్థను లాభాల వైపునకు మళ్లించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తిరుమల దర్శనం టికెట్లు ఆర్టీసీ బస్సుల్లో అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి సజ్జనార్, రవాణా శాఖ కార్యదర్శి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో 7వేల కోట్ల ప్రాజెక్టులకు మోడీ శ్రీకారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి9:** ప్రధాని నరేంద్రమోడీ పర్యటన కోసం భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈనెల 19న రాష్ట్రానికి రానున్న మోడీ దాదాపుగా రూ.7వేల కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో వందే భారత్ ట్రైన్‌ను ప్రారంభించడంతో పాటు స్టేషన్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. రూ.1410 కోట్ల వ్యయంతో సికింద్రాబాద్-మహబూబ్‌నగర్ మధ్య 85 కి.మీ. పొడవుతో నిర్మించిన డబుల్ లైన్‌ను జాతీకి అంకితం చేయనున్నారు. అనంతరం మోడీ రూ.1850 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 3 జాతీయ రహదారి ప్రాజెక్టుల విస్తరణ పనులకు భూమి పూజ చేస్తారు. ఆ ఐఐటీ హైదరాబాద్‌లో రూ.2,597 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు నిర్మాణాలను ప్రారంభిస్తారు. హైదరాబాద్‌లో కార్యక్రమాలు పూర్తి చేసుకున్న అనంతరం ప్రధాని మోడీ కాజీపేటకు వెళ్లనున్నారు. అక్కడ రూ.521 కోట్లతో నిర్మించనున్న రైల్ పీరియాడిక్ ఓవర్ హాలింగ్ వర్క్ షాపుకు భూమి పూజ చేస్తారు.

భారత రైల్వే శాఖ తెలుగు రాష్ట్రాలకు వందే భారత్ రైలును కేటాయించిన సంగతి తెలిసిందే, ఈ సెమి హైస్పీడ్ రైలు(వందే భారత్ రైలు) సికింద్రాబాద్ నుంచి విశాఖ,విశాఖ నుంచి సికింద్రాబాద్‌కు ప్రయాణిస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు.

సికింద్రాబాద్ నుంచి బయల్దేరే వందే భారత్ రైలు వరంగల్, ఖమ్మం, విజయవాడ, రాజమండ్రి మీదుగా విశాఖ చేరుకుంటుందని ఆయన తెలిపారు. ఈ రైలును ఈనెల 19న ప్రధాని మోడీ సికింద్రాబాద్‌లో ప్రారంభిస్తున్నారని తెలిపారు. 19న పలు ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే బిజెపి సభలో ప్రసంగిస్తారు.

# టవర్స్ ప్రీబిడ్ సమావేశం విజయవంతం

## పోచారం, గాజుల రామారం స్వగృహ టవర్స్ కొనుగోలుకు ముందుకు వచ్చిన బిల్డర్లు, ఉద్యోగులు

### పేమెంట్ గడువు పెంచాలి, సింగిల్ టైమ్ రిజిస్ట్రేషన్ ఫెసిలిటీ కల్పించాలి: ప్రభుత్వానికి నివేదిస్తామన్న అధికారులు

**హైదరాబాద్, జనవరి 9 ప్రభాతవార్త:** రాజీవ్ స్వగృహ కార్పొరేషన్‌కు సంబంధించిన టవర్ల అమ్మకాల కోసం సోమవారం జరిగిన ప్రీబిడ్ సమావేశం విజయవంతం అయింది. ప్రీ బిడ్ సమావేశానికి 50 మందికిపైగా బిల్డర్లు, ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రభుత్వశాఖల అధికారులు హాజరు అయ్యారు. రాజీవ్ స్వగృహ కార్పోరేషన్ చీఫ్ ఇంజనీర్ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రీబిడ్ సమావేశానికి హెచ్ఎండిఎ సెక్రటరీ చంద్రయ్య, ఎస్టేట్ అధికారి గంగాధర్, ప్లానింగ్ అధికారి ప్రభాకర్‌రెడ్డిలతో పాటు గృహ జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు. మేడ్చేల్ మల్కాజిగిరి జిల్లాలోని పోచారం, గాజుల రామారం టౌన్‌షిప్‌ల పరిధిలో పూర్తిగా నిర్మాణం కానీ రాజీవ్ స్వగృహ టవర్లు ఎక్కడ ఎలా ఉన్నవి అలా అమ్మకాలకు పెట్టింది. పోచారంలో తొమ్మిది అంతస్తుల నాలుగు టవర్లు ఉండగా, వాటిలో ఒక్కోక్క టవర్‌లో కనీసం 72 నుంచి 198 ప్లాట్‌లను నిర్మించుకునే సదుపాయం ఉంది.

అదేవిధంగా గాజుల రామారంలో 14 అంతస్తుల ఐదు టవర్లు ఉండగా, వాటిలో ఒక్కోక్క టవర్‌లో 112 ప్లాట్‌లను నిర్మించుకునే సదుపాయం ఉంది. ఓఆర్ఆర్ లోపల ఉన్న పోచారం, గాజుల రామారం స్వగృహ టవర్లను కొనుగోలు చేయడానికి బిల్డర్లు, డెవలపర్లు, పలు ఎంప్లాయిస్ సొసైటీలు ఆసక్తి కనబరిచాయి. మంగళవారం లోగా ఈ సమావేశంలో పాల్గొన్న వారు పలు చూశారని, ఫైనల్ పేమెంట్‌కు గడువు పెంచాలని, సింగిల్ టైం ఫెసిలిటీ కల్పించాలని, జిఎస్‌టి భారం లేకుండా చూడాలని బిల్డర్లు, ఉద్యోగ సంఘాలు ప్రతినిధులు అధికారులను కోరారు. ప్రీ బిడ్ సమావేశంలో వచ్చిన అభిప్రాయాలను క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని, రాజీవ్ స్వగృహ చీఫ్ ఇంజనీర్ ఈశ్వరయ్య వారికి వెల్లడించారు.

## బిఆర్ఎస్ దూకుడు!

≫ సాయంత్రం ప్రసాద్ ప్రివ్యూ థియేటర్‌లో దర్శకుడు దశరథ్ రాసిన ‘కథారచన’ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ స్థాయి భారతీయ సినిమాలకు హైదరాబాద్ వేదికగా మారాలని ఆకాంక్షించారు. సినీ పరిశ్రమలో అజ్ఞాత శూరులు ఎంతో మంది ఉంటారని, వక్తల ప్రసంగం వెనుక ఎంతో విషయ పరిజ్ఞానం ఉంటుందన్నారు. కరోనా సమయంలో సిఎం కెసిఆర్ ప్రసంగం కోసం ఎంతో మంది ఎదురు చూసేవారని, ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా చెప్పడం సిఎం కెసిఆర్ లక్షణమని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో తెలుగు సినిమాల హవా నడుస్తోందని, కంటెంట్ ఉన్న సినిమా పాన్ ఇండియా చిత్రం స్థాయికి వెళుతోందని తెలిపారు. అలాంటిది కంటెంట్ ఉన్న నేత పాన్ ఇండియా లీడర్ కాలేడా అంటూ తన తండ్రి,సిఎం కెసిఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. కంటెంట్ ఉన్న సినిమాలాగే కంటెంట్ ఉన్న నేత కూడా తప్పకుండా హిట్ అవుతాడని,కంటెంట్ ఉంటే ఎవరైనా పాన్ ఇండియా లీడర్ అవుతారు అని కెటిఆర్ అన్నారు. ఇండియన్ సినిమాకు హైదరాబాద్ కేంద్ర స్థానంగా మారాలలని కెటిఆర్ ఆకాంక్షను వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు బీమా పథకం రాష్ట్రంలోని రైతులకు ఎంతగానో ఉపయోగపడిందని మంత్రి కెటిఆర్ అన్నారు. ఒక్కో కుటుంబానికి రూ.5లక్షల చొప్పున ఇప్పటి వరకు 95,416 కుటుంబాలకు రైతు బీమా అండగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. రైతు బీమా పథకం కింద నేటికి రూ.4770 కోట్ల నిధుల పంపిణీ జరిగిందన్నారు. దేశంలోనే దాదాపు 40లక్షల మంది రైతులకు రూ.5లక్షల జీవిత బీమా కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని వివరించారు. మరణించిన రైతు ఇంటికి వెళ్లి బాధిత కుటుంబానికి చెక్కును అందజేసిన చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్‌కు మంత్రి కెటిఆర్ ట్విట్టర్ వేదికగా అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజీ కాంట్రాక్ట్ లెక్చరర్లకు పరస్పర బదలీలు

# ఏప్రిల్ 1 నుంచి అమలు: ఆర్డర్స్ జారీ చేసిన ఇంటర్ విద్య కమిషనర్ నవీన్ మిత్తల్

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లకు పరస్పర బదలీలకు అవకాశం కల్పించారు. గత కొంత కాలంగా కాంట్రాక్ట్ లెక్చరర్లు తమకు బదలీలు చేపట్టాలని.. సాధారణ బదలీలు చేయలేకపోతే కనీసం పరస్పర బదలీలకు అయినా అవకాశం కల్పించాలని కాంట్రాక్ట్ లెక్చరర్లు.. కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్లు పలుసార్లు ప్రభుత్వానికి, ఇంటర్ విద్య కమిషనర్‌కు విజ్ఞప్తులు చేశారు. ఈ నేపథ్యంలో కొత్తగా మల్టీజోన్-1, 2గా ఏర్పడిన నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లకు మల్టీజోన్ల వారీగా పరస్పర బదలీలకు అవకాశం కల్పించారు. మల్టీజోన్-1లో 67 మంది.. మలీజోన్-2లో 35 మందికి పరస్పర బదలీలు చేయాలని ఇంటర్ విద్య కమిషనర్ నవీన్ మిత్తల్ సోమవారం ఉత్తర్వులు ఇచ్చారు. పరస్పర బదలీ కోరుకున్న వారిని ఏప్రిల్ 1 నుంచి బదలీ ప్రాంతానికి పంపించనున్నారు. వారికి సంబంధించిన బదలీల ఆర్డర్స్‌ను సంబంధిత రీజినల్ జాయింట్ డైరెక్టర్స్(ఆర్‌జేడీ)లు ఇస్తారని సూచనల్లో పేర్కొన్నారు. అయితే ఇప్పటికే పరస్పర బదలీలకు దరఖాస్తులు చేసుకున్న వారికి బదలీలకు అవకాశం కల్పించిన నేపథ్యంలో.. ఇకపై ఎవరైనా పరస్పర బదలీలు కోరుకునే వారు ఉన్నా వారు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉన్నట్టు కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ నేతఒకరు తెలిపారు. రాష్ట్రంలోని 405 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో సుమారు 3400 మంది కాంట్రాక్ట్ లెక్చరర్లు పనిచేస్తున్నారు.

# 398 స్పెషల్ టీచర్ల సర్వీస్ కాలానికి ఇంక్రిమెంట్లు, పెన్షన్ బెనిఫిట్స్ మంజూరు చేయాలి

## రాష్ట్ర పెన్షనర్స్ జెఏసి

**హైదరాబాద్, జనవరి 9 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే 398 స్పెషల్ టీచర్ల సర్వీస్ కాలానికి ఇంక్రిమెంట్లు ఇస్తూ పెన్షన్ బెనిఫిట్స్ మంజూరు చేయాలని రాష్ట్ర పెన్షనర్స్ జేఏసీ డిమాండ్ చేసింది. ఈ మేరకు పెన్షనర్స్ జేఏసీ చైర్మన్ కె.లక్ష్మయ్య, డిప్యూటీ సెక్రటరీ జనరల్ టి.సత్యనారాయణ, వైస్‌చైర్మన్ ఎస్. జ్ఞానేశ్వర్ విడుదల చేశారు. ఉమ్మడి ఏపి రాష్ట్రంలో 1983-96 మధ్యకాలంలో డిఎస్సీల ద్వారా కేవలం రూ.398పైనే వేతనంతో నియమించబడిన 398 స్పెషల్ టీచర్లకు తక్షణమే నోషనల్ ఇంక్రిమెంట్లు ఇస్తూ ‘పెన్షన్ బెనిఫిట్’ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సిఎం కెసిఆర్ బాధ్యతలను చేపట్టిన కొత్తలోనే 2018 మే 16న స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇస్తాం’ అని హామీ ఇచ్చి నేటికి నెరవేర్చలేదని, రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రాకు కేటాయించిన వారికి, ఏపి ప్రభుత్వం 398 స్పెషల్ టీచర్ల సర్వీస్ కాలానికి 2019 మార్చి 1న జీవో 28 జారీ చేసిన జీవో ప్రకారం నోషనల్ ఇంక్రిమెంట్లు ఇస్తూ పెన్షన్ బెనిఫిట్స్ ఇచ్చిందని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం సిద్ధించి కూడా వీరికి లబ్ది కలగకపోవడం చాలా బాధాకరమని, రాష్ట్రవ్యాప్తంగా 398స్పెషల్ టీచర్ల సర్వీస్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లు ఇస్తూ పెన్షన్ బెనిఫిట్స్ ఇవ్వాలని కోరుతూ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 2022 సెప్టెంబరు 5న ముఖ్యమంత్రి కార్యాలయం ద్వారా స్పీడ్‌పోస్టు ఉద్యమం ద్వారా సెప్టెంబరు 12, నవంబరు 3న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్‌ల ద్వారా సిఎంకు వినతిపత్రాలను పంపడం జరిగిందన్నారు. తక్షణమే 398 స్పెషల్ టీచర్ల సర్వీస్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లు ఇస్తూ పెన్షన్ బెనిఫిట్స్ మంజూరు చేయాలని కోరారు.

## వనస్థలిపురం నగదు దోపిడీ కేసులో కొత్త కోణం

# హవాలా డబ్బుగా భావిస్తున్న పోలీసులు

**హైదరాబాద్ (వనస్థలిపురం), జనవరి 9 ప్రభాతవార్త:** వనస్థలిపురం కమలా నగర్‌లో స్కూటీని ఢీకొట్టి 25 లక్షలు లాక్కెళ్లిన కేసులో వనస్థలిపురం పోలీసులు కేసును తీవ్రంగా పరిగణించి ముమ్మరంగా దర్యాప్తు చేపట్టారు. నిందితులకోసం బృందాలను ఏర్పాటుచేసి గత 2 రోజులుగా పాత బస్తీలో నిందితుల ఆచూకీకోసం గాలింపు చర్యలు చేపట్టారు. కాగా ఫిర్యాదు చేసిన ఎంఆర్ఆర్ బార్ యజమాని వెంకట్‌రెడ్డినుండి మరింత సమాచారం రాబట్టేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. దోపిడీకి సంబంధించిన డబ్బు హవాల డబ్బుగా పోలీసులు భావిస్తున్నారు. ఆ కోణంలో దర్యాప్తు సైతం చేపట్టారు. సిసిఎస్ పోలీసులు ఆధీనంలో ఉన్న వెంకట్‌రెడ్డి ఇంటిపై పోలీసులు దాడి చేసి ఇంట్లో ఉన్న 2.75కోట్ల నగదుతోపాటు లావాదేవీలకు సంబంధించి వెంకట్‌రెడ్డి రాసుకున్న డైరీని స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న ప్రవీణ్ రెండు సంవత్సరాలుగా పాతబస్తీలోని రియాసత్‌నగర్‌కు చెందిన ఫారుక్‌తో కలిసి హవాల లావాదేవీలు జరిగినట్లు పోలీసులవిచారణలో బయటపడినట్లు తెలిసింది. వెంకట్‌రెడ్డి ఇంట్లో నుండి స్వాధీనంచేసుకున్న డైరీలో గత 6నెలలుగా రూ.28 కోట్లు ప్రవీణ్ పంపినట్లు డైరీ రాసుకున్నట్లు పోలీసుల విచారణలో తెలిసింది. దీంతో హవాలా నగదు వ్యవహారం బయటపడడంతో హవాల డబ్బుకోసమే ఫిర్యాదు చేసిన వెంకట్‌రెడ్డి నాటకమాడినట్లు తెలిసింది. ఈ కేసులో ఎంఆర్ఆర్ బార్ యజమాని వెంకట్‌రెడ్డి రాసుకున్న డైరీ కీలకంగా మారడంతో ప్రవీణ్, ఫారుక్‌లపై పోలీసులు ఆరా తీయడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసినట్లు సమాచారం. పోలీసులు ఈ కేసుపై ఎలాంటి విషయాలు వెల్లడించకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-15

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి9:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. సోమవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 15 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,426పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 5427 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,83,12,136మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,260మంది కోలుకోగా (99.50 శాతం)సోమవారం 14 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 55కు చేరింది. సోమవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 11 మందికి కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# కృష్ణా నదిపై బ్రిడ్జ్ కమ్ బ్యారేజీని నిర్మించాలి

## ఐకానిక్ వంతెన నిర్మిస్తే సెల్ఫీలకే పనికొస్తుంది

## బోర్డు చైర్మన్‌కు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి వినతిపత్రం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి9:** కృష్ణా నదిపై ఐకానిక్ వంతెన నిర్మిస్తే అది సెల్ఫీలకు మాత్రమే పనికొస్తుందని బిజెపి నేత బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దాని స్థానంలో బ్రిడ్జ్ కమ్ బ్యారేజ్ నిర్మిస్తే రాయలసీమ, తెలంగాణ ప్రాంతాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. ఈ విషయమైన హైదరాబాద్‌లో కృష్ణా నదీ యాజమన్యా బోర్డు(కెఆర్ఎంబీ) చైర్మన్‌ను బైరెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వెనుకబడిన ప్రాంతాలకు మరోసారి అన్యాయం చేయొద్దని బైరెడ్డి కోరారు. తమ విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కార్యాలయం సానుకూలంగా స్పందించిందని చెప్పారు. కృష్ణా నదిపై వంతెన నిర్మించాలనే డిమాండ్‌తో ఈనెల 28న చలో సిద్దేశ్వరం కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కృష్ణా నదితో ఏ మాత్రం సంబంధం లేని విశాఖకు కెఆర్ఎంబీ కార్యాలయాన్ని తరలించడం ఎంత వరకు సబబని బైరెడ్డి ప్రశ్నించారు. దాన్ని కర్నూలుకు తరలించాలని ఆయన డిమాండ్ చేశారు.

**వ్యాపారాలు ఉన్నవారిని బెదిరిస్తున్నారు**

మరోవైపు బిఆర్ఎస్‌పై బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి విమర్శలు చేశారు. బిఆర్ఎస్‌లో చేరాలంటూ హైదరాబాద్‌లో వ్యాపారాలు ఉన్న వారిని ఆ పార్టీ నేతలు బెదిరిస్తున్నారని... అలాంటి వారే అందులో చేరి కండువా కప్పుకొంటున్నారని చెప్పారు. ఏపీ బిఆర్ఎస్ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ కూడా అలానే చేరినట్లున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఏపీని బాగుచేస్తామని సిఎం కెసిఆర్ అంటున్నారని, తెలంగాణలో పరిస్థితి ఏమైనా బాగుందా? అని బైరెడ్డి ప్రశ్నించారు.


తెలంగాణ ప్రభుత్వం
అటవీ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
RC.No.4903/2022/S4 తేది: 07.01.2023
హనుమకొండ మరియు జనగామ జిల్లా అటవీశాఖాధికారి కార్యాలయంలో CZA-2022-23 నిధులతో పని నిమిత్తం, క్లాస్-V (సివిల్) మరియు పై స్థాయి నమోదిత కాంట్రాక్టరుల నుండి బహిరంగ టెండర్ కోరబడుతున్నది. 2022-23 సంవత్సరంలో హనుమకొండ, కాకతీయ జంతుప్రదర్శన పార్క్ వద్ద పశువైద్యశాల నిర్మాణం. కాంట్రాక్టు అంచనా వెల (రూ.లక్షలలో) రూ.17.31805. పై పనికి (ఆన్‌లైన్) టెండర్ల విక్రయం ప్రారంభ తేదీ, సమయం: 08.01.2023 ఉ.10.30గం. పై పనికి (ఆన్‌లైన్) టెండర్ల ముగింపు తేది, సమయం: 23.01.2023 సా.5.00గం. వద్ద. టెక్నికల్ బిడ్ తెరచు తేదీ, సమయం: 24.01.2023 ఉ.10.30గం. వద్ద. ప్రైస్ బిడ్ తెరచు తేది, సమయం: 25.01.2023 సా.5.00గం. వద్ద. తదుపరి వివరాలు http://tender.telangana.gov.in వద్ద.
DIPR.No.3082-DP/CL/Advt/1/2022-23 తేది: 09.01.2023 సం/-. జిల్లా అటవీ శాఖాధికారి, హనుమకొండ & జనగామ.

తెలంగాణ ప్రభుత్వం
అటవీ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
లేఖ సంఖ్య:1806682/2022/TO తేది: 07.01.2023
మహబూబాబాద్ జిల్లాలో మహబూబాబాద్ డివిజన్‌లో 2022-23 సంవత్సరంలో గంగారాం రేంజ్ పరిధిలో గల కోమట్లగూడ సెక్షన్‌లో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ క్వార్టర్ నిర్మించుటకుగాను నమోదిత కాంట్రాక్టర్/పని అనుభవం కలిగిన సంస్థలు మరియు వ్యక్తుల నుండి ఈ-టెండర్లు టెండర్లు ఆహ్వానించబడినవి. టెండరు డాక్యుమెంట్లు www.eprocurement.gov.in ద్వారా ఈ-మార్కెట్ నుండి పొందవచ్చును. టెండరు షెడ్యూల్ మరియు బిడ్ తెరచు వివరములు: 1. తేది: 11.01.2023 ఉ.10.30గం.ల నుండి ఆన్‌లైన్‌లో టెండరు షెడ్యూల్ పొందవచ్చును. 2. బిడ్ ముగింపు తేది: 18.01.2023 ఉ.10.30గం.ల వరకు. 3. సాంకేతిక బిడ్ తెరచు తేది: 18.01.2023 ఉ.10.31గం.లకు. 4. ఫైనాన్షియల్ బిడ్ తెరచు తేది: 18.01.2023 ఉ.10.31గం.లకు.
సం/-. జిల్లా అటవీ శాఖాధికారి, మహబూబాబాద్.
DIPR.No.3087-DP/CL/Advt/1/2022-23 తేది: 09.01.2023

తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘ కార్యాలయము - హుజురాబాద్, జిల్లా: కరీంనగర్
సంక్షిప్త టెండర్ ప్రకటన
లేఖ నెం. E1/17/2023 తేది: 09.01.2023
హుజురాబాద్ పట్టణములో కెపాసిటీ బిల్డింగ్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ మరియు అర్బన్ వాటర్ మేనేజ్మెంట్ మరియు సాధారణ నిధులతో 1) 2) బయో మెట్రిక్ మిషన్లు సరఫరా చేయుటకుగాను. 2) పబ్లిక్ టాయిలెట్లు రిపేర్ చేయుటకు. 3) FSTP వద్ద మెటల్ రోడ్ వేయుటకు. 4) రోడ్ కటింగ్ మిషన్ సరఫరా చేయుటకు 5) HDPE పైపు లైను జాయింటింగ్ మిషన్ సరఫరా చేయుటకు. 6) లాన్‌కటింగ్ మిషన్ సరఫరా చేయుటకు. 7) RO వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు. 8) DPR ప్రిపరేషన్ చేయుటకుగాను అర్హత/ఆసక్తి కలిగిన అధీకృత డీలర్స్/మునిసిపల్ రిజిస్టర్ కాంట్రాక్టర్ల నుండి సీల్డ్ కవర్‌ల ద్వారా టెండర్లు కోరబడుచున్నవి. 1) పనుల సంఖ్య: (08) పనులు. 2. పనుల విలువ : 8.07 లక్షలు. 3. టెండర్ షెడ్యూల్ దరఖాస్తు స్వీకరణ ప్రారంభ తేది: 10.01.2023 ఉదయము 10.30గం.ల నుండి. 4. టెండర్ షెడ్యూల్ దరఖాస్తు స్వీకరణ చివరి తేది: 12.01.2023, మ.1.00గం.ల వరకు. 5. షెడ్యూల్ పొందు తేది మరియు సమయము: 12.01.2023 మ.2.00 గం.ల నుండి. 6. షెడ్యూల్ సమర్పించు తేది మరియు సమయము : 12.01.2023. మ.3.00గం.ల వరకు. 7. షెడ్యూల్ తెరచు తేది మరియు సమయము : 12.01.2023 సా.4.30గం.లకు. ఇతర వివరముల కొరకు ఇంజనీరింగ్ విభాగము నందు సంప్రదించగలరు. నోట్: షెడ్యూల్ కొరకు దరఖాస్తుతో పాటు EMD, షెడ్యూల్ కాస్ట్ డి.డి.లు తప్పనిసరిగా జతపరచవలెను.
DIPR.No.11134-PP/CL/Advt/1/2022-23 తేది: 09.01.2023 సం/-. కమిషనర్, పురపాలక సంఘము, హుజురాబాద్.



## 'వీరసింహారెడ్డి' సెన్సార్ కంప్లీట్

గాడ్ ఆఫ్ మాసస్ నటసింహ నందమూరి బాలకృష్ణ హీరోగా, బ్లాక్‌బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ వీరసింహారెడ్డి . ఇప్పటికే విడుదలైన వీరసింహారెడ్డి టీజర్, ట్రైలర్ సెన్సేషనల్ హిట్స్ అయ్యాయి.. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న వీరసింహారెడ్డి తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తిచేసుకుంది..

**12న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్**

సెన్సార్ బోర్డు ఈచిత్రానికి యుబైఎ సర్టిఫికెట్ ఇచ్చింది.. బాలకృష్ణ పవర్ ప్యాక్డ్ పెర్ఫామెన్స్, గోపీచంద్ మలినేని టేకింగ్, సాయిమాధవ్ బుర్రా రాసిన ఇంటెన్స్ డైలాగులు, చార్ట్‌బస్టర్ ఆల్బమ్, ఎస్.థమన్ స్కోర్ చేసిన బీజీఎం, హై ఆక్టివ్ యాక్షన్ ఎపిసోడ్స్, సెకండాఫ్‌లో ఎమోషనల్ షార్ట్ సినిమాకు హైలెట్‌గా నిలుస్తాయి. అన్ని హంగులతో పర్ఫెక్ట్ ఫెస్టివల్ మూవీతో వస్తున్నందుకు సెన్సార్ అధికారులు కూడ టీమ్‌ను అభినందించారు. బాలకృష్ణ సరసన శ్రుతిహాసన్ హీరోయిన్ కథానాయికగా నటిస్తున్న ఈచిత్రాన్ని మైత్రీ మూవీస్ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు... ఈచిత్రంలో దునియా విజయ్, వరలక్ష్మీశరత్‌కుమార్ కీలకపాత్రలు పోషిస్తున్నారు.. చంద్రిక రవి ప్రత్యేక పాటలో సందడి చేయగా, హనీరోజ్ కీలక పాత్ర పోషించింది. సంక్రాంతి కానుకగా జనవరి 12న వీరసింహారెడ్డి ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ విడుదలవుతుంది.

## 'హంట్' యాక్షన్ మేకింగ్ వీడియో

నైట్రో స్టార్ సుధీర్‌బాబు కథానాయకుడిగా భవ్య క్రయేషన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత వి.ఆనంద ప్రసాద్ నిర్మించిన సినిమా హంట్.. మహేష్ దర్శకత్వం వహిస్తున్నారు. రిపబ్లిక్ డే కానుకగా జనవరి26న థియేటర్లలో విడుదల కానుంది. హీరో రానా దగ్గుబాటి సోమవారం ఈసినిమా యాక్షన్ మేకింగ్ వీడియోను సోషల్‌మీడియా ద్వారా విడుదల చేశారు హాలీవుడ్ సినిమాల్లో యాక్షన్ సన్నివేశాలకు ఏమాత్రం తీసిపోని విధంగా హంట్ సినిమాలో యాక్షన్ దృశ్యాలను తెరకెక్కించారని ఆ మేకింగ్ వీడియో చూస్తే తెలుస్తోంది. సుధీర్‌బాబు, భరత్, యాక్షన్ టీం పడిన కష్టం ఈవీడియాలో కన్పించింది.. డూప్స్,రోప్స్ లేకుండా ప్రేక్షకులకు రియలిస్టిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వటం కోసం చిత్ర బృందం కష్టపడింది.. యాక్షన్ సన్నివేశాల గురించి హీరో సుధీర్‌బాబు మాట్లాడారు హంట్ రెగ్యులర్ ఫార్ములాలో వెళ్లే సినిమా కాదని అన్నారు. కథనం నిజాయతీగా చెప్పే ప్రయత్నం చేశామన్నారు. క్యాంపస్ యూనివర్స్ కాస్‌కేడ్స్ అని ఒక టీం ఉందని, ఫ్రాన్స్‌లో ఉంటారని అన్నారు. వాళ్లను కొన్ని సంవత్సరాలుగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలో అవుతున్నానని అన్నారు. చాలా కొత్తగా ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ ఫైట్స్ చేస్తుంటారని తెలిపారు. స్టంట్ పీపుల్ కూడ రోప్స్, బెడ్స్ వాడలేదని, సినిమాలో ఎక్కడా ఒక్క రోప్, బెడ్ వాడలేదని అన్నారు. మా కెమెరామెన్ ఉన్నా. ఫైట్స్ వరకు ఆటీమ్ కెమెరామెన్ వర్క్‌చేశారని అన్నారు. ఆయన కూడ ఫైటర్, స్టంట్‌మన్ అన్నారు. భరత్‌కు కూడ యాక్షన్ సీక్వెన్స్ ఉందని పేర్కొన్నారు. సీజీ వర్క్స్ లేకుండా ఫైట్స్ కూడ రియల్‌గా ఉండాలని అనుకున్నామని తెలిపారు. అందుకే అన్ని కెమెరాలు వాడమని వెల్లడించారు. అన్నియాంగిల్స్‌లో షూట్ చేశామని వివరించారు.. సినిమాలో యాక్షన్ మాత్రమే కాదు.. చాలా కథ ఉందని పేర్కొన్నారు. దర్శకుడు మహేష్ మాట్లాడుతూ, సినిమాలో యాక్షన్ సీక్వెన్సులు ఒక ఈవెంట్‌లా ఉంటాయన్నారు. రియల్, రా, రస్టిక్ యాక్షన్ సీక్వెన్సులన ప్రేక్షకులు చూస్తారన్నారు. సుధీర్‌బాబుగారు చాలా బాగా చేశారని తెలిపారు. కార్యక్రమంలో నిర్మాత వి.ఆనంద ప్రసాద్ మాట్లాడుతూ, అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైన్ అన్నారు. హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కించినట్టు తెలిపారు. మార్వెల్ స్టూడియోస్ నిర్మించిన పలు చిత్రాలకు వర్క్‌చేసిన రేనాడ్ పవెరో, బ్రయాన్ విజియర్ ఈచిత్రంలో స్టంట్స్ కంపోజ్ చేశారని తెలిపారు. జనవరి 26న సినిమాను థియేటర్లలో విడుదల చేస్తున్నామని తెలిపారు.



## 'బుట్టబొమ్మ' ఫస్ట్ సింగిల్



ఫార్ప్యూన్స్ ఫోర్ సినిమాస్‌తో కలిసి ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఫీల్‌గుడ్ రూరల్ డ్రామా బుట్టబొమ్మ.. అనిక సురేంద్రన్, సూర్య వశిష్ట , అర్జున్ దాస్ ప్రధానపాత్రలు పోషిస్తున్న ఈచిత్రానికి నూతన దర్శకుడు శౌరి చంద్రశేఖర్ రమేష్ దర్శకత్వ వహిస్తున్నారు.. స్వీకర్ అగస్తి సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రం నుంచి మోహన భోగరాజు ఆలపించిన పేరు లేని ఊరు లోకి.. అనే మొదటి పాటను సోమవారం విడుదలచేశారు.. ఈ పాట మనకు మొబైల్ సంభాషణల ద్వారా ప్రధాన ఆకర్షణ లుగా నిలిచాయి.. అవి మనల్ని పాత్రల యొక్క చిన్న ప్రపంచంలోకి తీసుకెళ్లనున్నాయి.. అంకె మారి లంకె వేసే కొత్త సంఖ్య వచ్చిందా.. అంటూ సనాపతి భరద్వాజ్ పాత్రుడు అందించిన సాహిత్యం పాట సందర్భానికి తగ్గట్టుగా అర్థవంతంగా ఆకట్టుకునేలా ఉంది..ఈ చిత్రంలో నవ్య స్వామి, నర్రా శ్రీను, పమ్మి సాయి, కార్తీక్ ప్రసాద్, వాసు ఇంటూరి, మిర్చి కిరణ్, కంచరపాలెం కిషోర్, మధుమణి తదితరులు నటిస్తున్నారు. జనవరి 26న థియేటర్లలో ఈచిత్రం విడుదల కానుంది.. ఈచిత్రానికి ఎస్.నాగవంశీ, సాయి సౌజన్య నిర్మాతలు.

### అందుకే తెలుగు సినిమాకు, ప్రేక్షకులకు
## ఎప్పటికీ రుణపడి ఉంటా



టాలీవుడ్ స్టార్ భామ సమంత రూత్ ప్రభు తాజాగా చేస్తున్న గ్రాండియర్ మైథలాజికల్ మూవీ 'శాకుంతలం'.. ప్రముఖ భారీ సినిమాల దర్శకుడు గుణశేఖర్ తెరకెక్కిస్తున్నారు. ఈమూవీలో సమంత శకుంతల పాత్ర చేస్తున్నారు.. దుష్యంతుడిగా మలయాళ నటుడు దేవ్ మోహన్ కన్పించ నున్నారు. మెలోడీ బ్రహ్మ మణి శర్మ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రాన్ని దిల్ రాజు సమర్పిస్తున్నారు. గుణా టీమ్ వర్క్స్ బ్యానర్‌పై గుణశేఖర్ కుమార్తె నీలిమ గుణ ఎంతో భారీవ్యయంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం పోస్ట్ ప్రొడ క్షన్ పనులు జరుపు కుంటోంది.. ఈ మూవీని ఫిబ్రవరి 17న విడుదల చేయనున్నారు. తాజాగా సోమవారం ఈ మూవీ అఫీషియల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా సమంత మాట్లాడారు.. ఈచిత్రానికి గుణశేఖర్‌గారు ప్రాణంపెట్టారని, ప్రతి ఒక్క అంశాన్ని ఎంతో నిశితంగా పరిశీలించి ఎంతో అద్భుతంగా తెరకెక్కించారని అన్నారు. అలాగే తనకుజీవితంలో ఎన్ని సమస్యలు ఎదురైనా తనతో ఎపుడూ సినిమా తోడుగా ఉండటంతో పాటు తన అభిమానులు కూడ అండగా నిలిచారన్నారు. అందుకే ఎప్పటికీ తాను సినిమాలకి అలాగే సినిమా ప్రేక్షకులకు

> **'ఈచిత్రానికి గుణశేఖర్‌గారు ప్రాణంపెట్టారు.. ప్రతి ఒక్క అంశాన్ని ఎంతో నిశితంగా పరిశీలించి ఎంతో అద్భుతంగా తెరకెక్కించారు. . నాకు జీవితంలో ఎన్ని సమస్యలు ఎదురైనా ఎపుడూ సినిమా తోడుగా ఉండటంతో పాటు నా అభిమానులు కూడ నాకు అండగా నిలిచారు.'**



ఎప్పటికీ రుణపడి ఉంటానని ఒకింత కన్నీటి పర్యంతమయ్యారు.. ఈసందర్భంగా దర్శకుడు గుణశేఖర్ మాట్లాడుతూ ఎంతో ఎమోషనల్‌కు లోనయ్యారు. శాకుంతలం సినిమాకు ముగ్గురు హీరోలని ఆయన చెప్పారు. సినిమాలో కథకు హీరోగా దేవ్ మోహన్ అయితే, సినిమాలో హీరో సమంత అన్నారు.. ఇక తెరవెనుక ఉండి అంతా నడిపించిన దిల్‌రాజు మరో హీరో అన్నారు.. తనలాంటి మేకర్స్‌కు దిల్ రాజు లాంటి వారు దొరకటం అదృష్టమని సినిమాకు ఎలాంటి కాలిక్యూలేషన్స్ లేకుండా ఆయన ఇచ్చిన సపోర్ట్ చాలా గొప్పదని అన్నారు. తన కుమార్తె నీలిమ ఇండియాకు వచ్చిన వెంటనే నిర్మాత అవుతానని చెప్పిందని, నేను ఒక కథ చెబితే అది కాదు.. పురాణ కథ కావాలని అడిగిందన్నారు. అందుకే శాకుంతలం సినిమా చెప్పానని, ఇక ఈసినిమా కథ చెప్పగానే సమంత అయితేనే శకుంతల పాత్రకు పర్ఫెక్ట్ అని నీలిమ అందని గుణశేఖర్ తెలిపారు. ఈసినిమా కోసం సమంత చాలా కష్టపడ్డారని అన్నారు. శకుంతలగా సమంత పూర్తి స్థాయి న్యాయం చేసిందని అన్నారు. ఈసినిమా బాగా వచ్చిందని, మంచి కథలను తెలుగు ప్రేక్ష కులు ఎపుడూ ఆదరిస్తారని అన్నారు. కాబట్టి ఈసినిమాను కూడ వారు తప్పకుండా ఆదరి స్తారని అన్నారు. ఒక దశలో గుణశేఖర్ ఎమోషనల్ అవ్వగా ఆయన్ని చూసి సమంత కూడ కంట తడిపెట్టారు.

## అడివి శేష్ జి2 ఫస్ట్‌లుక్



హిట్-2తో డబుల్ హ్యాట్రిక్ హిట్‌లను పూర్తిచేసిన ప్రామిసింగ్ యంగ్ హీరో అడివిశేష్ . ఇటీవలే తమ తదుపరి ప్రాజెక్టుగా గూఢచారి సీక్వెల్ అయిన జీ2ను అనౌన్స్‌చేశారు. గూఢా చారి ఇండియాలో సెట్‌చేయగా, జీ2 ఇంటర్నేషనల్‌గా ఉండబోతోంది.. ఈచిత్రానికి కథను శేష్ స్వయంగా అందించారు. మేజర్ ఎడిటర్ వినయ్‌కుమార్ సిరిగినీడి ఈసినిమాతో దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. ది కాశ్మీర్ ఫైల్స్, కార్తికేయ2 , మేజర్ వంటి ఆల్ ఇండియా హిట్‌లను అందించిన ప్రముఖ నిర్మాతలు టీజీ విశ్వప్రసాద్ అభిషేక్ అగర్వాల్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, ఏకెఎంటర్‌టైన్‌మెంట్స్ ఇండియా ప్రై.లిమిటెడ్ బ్యానర్లపై సంయుక్తంగా ఈచిత్రాన్ని నిర్మించనున్నారు.. ముంబైలో జరిగిన ప్రెస్‌మీట్‌లో ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేయటంతో పాటు ప్రీవిజన్ వీడియోను కూడ విడుదల చేశారు.. ఫార్మల్ అవుట్ ఫిట్ లో స్లిక్ అండ్ స్టైలిష్‌లుక్‌లో ఉన్నశేష్ బిల్డింగ్‌పైనుంచి దూకుతూ తుపాకీతో ఒకరిని కాల్చటం కన్పిస్తుంది.. ఈసినిమా కోసం అడివిశేష్ మేకోవర్ అయ్యారు.. ప్రీవిజన్ విషయానికొ వస్తే, శేష్ ఇండియా నుంచి ఆల్ప్స్ పర్వతాల వరకు వెళ్లే గూఢచారి చివరి విజువల్స్ చూపించారు. ఈ తర్వాత జీ2లో అతని ఫస్ట్‌లుక్‌ను ప్రజెంట్ చేశారు. 2023లో షూటింగ్ ప్రారంభమవుతుందని అనౌన్స్ చేశారు. కథ, మేకింగ్, సాంకేతిక ప్రమాణాలు , ఇంటర్నేషనల్ టీం పరంగా జీ2 అద్భుతంగా ఉంటుంది. పోస్టర్, ప్రీవిజన్‌లో కూడ ఇది స్పష్టంగా కన్పిస్తోంది.

## ఎలాంటి మార్పులేకుండా 14న 'కళ్యాణం కమనీయం' రిలీజ్..

సంతోష్ శోభన్, ప్రియ భవానీ శంకర్ జంటగా నటించిన సినిమా కళ్యాణం కమనీయం.. ఈచిత్రాన్ని యూవీ కాన్సెప్ట్స్ సంస్థ నిర్మించింది.. సకుటుంబంగా చూసే ఆహ్లాదకర కథతో నూతన దర్శకుడు అనిల్ కుమార్ ఆళ్ల రూపొందించిరు. కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈసినిమా సంక్రాంతి కానుకగా ఈనెల 14న ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతుంది.. ఈసందర్భంగా **దర్శకుడు అనిల్‌కుమార్ ఆళ్ల** మీడియాతో మాట్లాడారు.. ఆయన మాటల్లోనే. నేను పుట్టి పెరిగింది గుంటూరులో చిన్నప్పటి నుంచి సినిమాల మీద ఆసక్తి ఉండేది.. చదువులు పూర్తయ్యాక హైదరాబాద్ వచ్చి ప్రయత్నాలు ప్రారంభించారు.. వారాహి సంస్థలో తుంగభద్ర చిత్రానికి పనిచేశాను.. ఈ లైన్ అనుకున్న తర్వాత నా స్నేహి తుడు అజయ్‌కుమార్ రాజు ద్వారా యూవీ క్రియేషన్స్ లో పరిచయం ఏర్పడింది.. అలా ఈసినిమాకు అవకాశం దక్కింది. పెళ్లయ్యాక భర్తకు జాబ్ లేకుంటే భార్య ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొంటుంది అనేది ఈచిత్రంలో చూపిస్తున్నాం.. అయితే అదొక్కటే కాదు ట్రైలర్‌లో రివీల్ చేయని చాలా అంశాలు సినిమాలో ఉంటాయి... కళ్యాణం కమనీయం అనేది ఒక కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. సకుటుంబంగా చూసేలా సినిమా చేసినందుకు సంతోషంగా ఉన్నాం.. ఇందులో ప్రేమించి పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్న యువ జంటగా సంతోష్ శోభన్, ప్రియ భవానీ శంకర్ నటించారు. శివ శృతి పాత్రల్లో వారి నటన మిమ్మల్ని ఆకుట్టుకుంటుంది. ఈ ఇద్దరికీ యాప్ట్ క్యారెక్టర్ ఇవి.. శ్రుతి పాత్రలో ఫ్రెష్‌ఫేస్ అయితే బాగుంటుందని ప్రియ భవానీశంకర్‌ను తీసుకున్నాం.. ఎందుకంటే ఈ క్యారెక్టర్ టీనేజ్ హీరోయిన్ బాగుండదు.. కొంత పరిణితి గల అమ్మాయిలా కన్పించాలి.. శ్రుతి క్యారెక్టర్‌ను ప్రియ పర్ఫెక్ట్‌గా పెర్ఫార్మ్ చేసింది. తమ చుట్టూ జరిగే ఈగో గేమ్స్‌ను ఈ యువ జంట ఎలా ఎదుర్కొన్నారనేది ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది.. యూవీ లాంటి పెద్ద సంస్థలో తొలి చిత్రానికి దర్శకత్వం వహించటం అదృష్టంగా భావిస్తున్నాను. సంక్రాంతికి స్టార్స్ సినిమాలు విడుదల అవుతున్నాయి. అయినా మా కంటెంట్ మీద నమ్మకం ఉంది. సినిమాచూసిన సెన్సార్ వారు కూడ మీరు క్లీన్ యూ సర్టిఫికెట్ తీసుకోమని సజెస్ట్ చేశారు.. వాళ్లకూ అంత బాగా నచినంచది..క్లీన్ యు సినిమా చేసినందుకు గర్వపడుతున్నాం.. పెళ్లైన తర్వాత మన జీవితాల్లో జరిగే ప్రతి సందర్భం కొత్తదే.. అలా ఓ యువ జంట తమ వైవాహిక జీవితం ప్రారంభమయ్యాక ఎలాం టి కొత్త పరిస్థితులు ఎదుర్కొన్నారు.. వాటి నుంచే ఏం నేర్చుకున్నారు. మళ్లీ ఆ తప్పులు చేయ కుండా ఎలా సరిదిద్దుకున్నారు అనేది అన్ని ఎమోషన్స్‌తో సినిమాలో చూస్తారు.. మన సొసైటీలో అమ్మాయి ఫీలింగ్స్‌ను మా కథ ప్రతిభింభిస్తుంది.. నా దృష్టిలో సినిమా అంటే మనల్ని మనం పోల్చుకోవాలి. కళ్యాణం కమనీయం అలా రిలేటబుల్ మూవీ.. నా జీవితంలో జరిగిన కొన్ని వాస్తవ ఘటనలు కూడా కథకు స్ఫూర్తినిచ్చాయి.. అలా ఎవరి జీవితంలో నైనా ఇలాంటి సందర్భాలు ఎదురుకావొచ్చు.. మా చిత్రంలోని అన్ని పాటలకు మంచి స్పందన వస్తోంది..



## అందరం బాగుండాలనే ఆలోచిస్తా..

దళపతి విజయ్, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి భారీ అంచనాల చిత్రం వారసుడు.. తెలుగు, తమిళ భాషల్లో సంక్రాంతికి విడుదల కానుంది.. విజయ్ సరసన రష్మిక మందన్న హీరో యిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, పివిపి సినిమా పతాకాలపై ప్రముఖ నిర్మాతలు దిల్‌రాజు, శిరీష్, పరమ్.వి.పొట్లూరి, పెరల్.వి.పొట్లూరి ప్రతిష్టా త్మకంగా నిర్మిస్తున్నారు. సోమవారం వారసుడు తెలుగు విడుదల తేదీని ప్రకటించారు. ఈసందర్భంగా దిల్‌రాజు మీడియాతో మాటాడారు. ఈచిత్రాన్ని సంక్రాంతి వారసుడిగా జనవరి 14న విడుదల చేస్తున్నామని తెలిపారు. తమిళంలో ప్రపంచ వ్యాప్తంగా జనవరి 11న విడుదల అవుతుందన్నారు.. తన నిర్ణయం వెనుక ఉన్న కారణం. జనవరి 12న బాలకృష్ణగారి సినిమా వీరిసిం హారెడ్డి, జనవరి 13న చిరంజీవిగారి సినిమా వాల్తేరు వీరయ్య సినిమాలు విడుదల అవుతున్నాయని అన్నారు ప్రతి థియేటర్‌లో ముందు మన తెలుగు బిగ్గర్ స్టార్స్ సినిమాలు పడాలి.. అన్ని చోట్లా వారికి థియేటర్లు దొరకాలి తర్వాత నా సినిమా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకున్నానని అన్నారు.సంక్రాంతి సినిమా లకు మా వారసుడు పోటీ కాదని మొదటి నుంచి చెబుతున్నానని అన్నారు. మాది కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అని అన్నారు. ప్రేక్షకులకు సంక్రాంతి వారసుడు చేయాలనేదే నా ప్రయత్నం అన్నారు. బాలకృష్ణ, చిరంజీవిగార్ల సినిమాలు రెండు తెలుగు రాష్ట్రాల్లో పెద్ద రిలీజ్ కావాలని, తర్వాత నా సినిమా రావాలని పాజిటివ్‌గానే ఈనిర్ణ యం తీసుకున్నానని అన్నారు. ఈ నిర్ణయం పట్ల ఇండస్ట్రీ పెద్దలు చాలా ఆనందం వ్యక్తం చేశారన్నారు. అందరం బావుం డాలనే నేను ఎపుడూ ఆలోచిస్తుంటానని తెలిపారు. 11న తమిళంలో విడుదల అవుతున్న ఈసినిమా అక్కడ పెద్ద హిట్ కాబోతోందని అన్నారు. ఒక చోట విజయం సాధిస్తే ఆచిత్రాన్ని ఆదరించటానికి ప్రేక్షకులు ఎపుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు కాంతార, లవ్ టుడే చిత్రాలు ఇది నిరూపించాయన్నారు.. ఈచిత్రంలో అన్ని ఎలిమెంట్స్ ఉంటాయని, శరత్‌కుమార్, జయసుధ గార్లు తల్లిదండ్రులుగా నటించారన్నారు. విజయ్, శ్రీకాంత్ బ్రదర్స్‌గా కన్పిస్తారన్నారు. ఇది పక్కా ఫ్యామిలీ స్టోరీ అని, ఇందులో ఫ్యామిలీ కోణంలో ఒక కొత్త పాయింట్ చెబుతున్నామన్నారు.. సినిమా చూసి వచ్చేటపుడు ఆ పాయింట్ ప్రేక్షకులకు గుర్తుండిపోతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఎమోషనల్‌గా ఫీలవుతారని అన్నారు. ఒక మంచి సినిమా చూశామనే ఫీలింగ్‌తో ప్రేక్షకులు బయటకు వస్తారన్నారు. మా సంక్రాంతి వారసుడు మళ్లీ సంక్రాంతికి తెలుగులో కూడ ఒక మంచి హిట్ కాబోతోందన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్ మాట్లాడుతూ, వారసుడు యూనివర్సల్ సినిమా అన్నారు. ఫ్యామిలీ ఎమోషన్స్ అందరికీ కనెక్ట్ అవుతాయన్నారు. మన తెలుగు స్టార్స్‌కు గౌరవం ఇస్తూ, ఇన్ని కోట్లు ఖర్చుచేసి తీసిన సినిమాను 14కు వాయిదా వేయటం నిజంగా గ్రేట్ అన్నారు. దిల్‌రాజుగారికి హ్యాట్సాఫ్ అన్నారు. ఇంత సాహసం ఏ నిర్మాత చేయరని, వారసుడు నా తొలి తమిళ సినిమా అన్నారు. అలాగే దిల్‌రాజుగారి బ్యానర్‌లో చేయటం కూడ ఇదే తొలిసారి అన్నారు. విజయ్‌తో సినిమా చేయటం చాలా ఆనందాన్ని ఇచ్చిందన్నారు.. ఈచిత్రం సూపర్‌డూపర్ హిట్ అవుతుందని అన్నారు.

**ఈ సంక్రాంతికి ఫస్ట్ బిగ్గర్‌స్టార్ సినిమాలు., ఆ తర్వాతే నా సినిమా..అందుకే ఈ నిర్ణయం**

**కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా 'వారసుడు' 14న రానుంది: నిర్మాత దిల్‌రాజు**



## 'భూతద్ధం భాస్కర నారాయణ'

పురుషోత్తం రాజ్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ స్నేహా జంగాల, శశిధర్ కాశీ, కార్తీక్ మడుం బై సంయుక్తగా మిలియన్ డ్రీమ్స్ క్రియేషన్స్ , విజయ సరాగ ప్రొడక్షన్స్ బ్యానర్లపై నిర్మించిన చిత్రం 'భూతద్ధం భాస్కర్ నారాయణ'.. డిఫరెంట్ కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలను చేస్తున్న యంగ్ హీరో శివ కందుకూరి ఈసినిమాలో మెయిన్ లీడ్‌గా కన్పించబో తున్నారు. రీసెంట్‌గా ఈచిత్రానికి సంబంధించిన మోషన్ పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఓం నమశ్శివాయ అనే అద్భుతమైన బ్యాగ్రౌండ్ మ్యూజిక్‌తోస్టార్ట్ అయిన ఈ మోషన్ పోస్టర్ ఆసక్తినిపెంచేసింద.. ఒక కుర్చీలో ఒక మహిళను కట్టివేయటం, ఆమెకు తల లేకుండా కేవలం మొండెం మాత్రమే చూపించటం ఈసినిమాపై క్యూరియాసిటీని పెంటచటమే కాకుండా ఇది ఒక



వైవిధ్యమైన చిత్రంగా ఆకట్టుకుంటుంది.. ఈచిత్రం షూటింగ్ పూర్తి చేసుకుని ప్రస్తుతం ఎడిటింగ్ పనులు జరుపుకుం టోంది.. ఈచిత్రా నికి శ్రీచరణ్ పాకాల, విజయ్ బుల్గా నిన్ సంగీ తం అందిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు శర వేగంగా జరుగుతున్నాయి.. ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం రిలీజ్ డేట్‌ను యూనిట్ లాక్ చేసింది. జనవరి 11న విడుదల చేస్తున్నట్టు మేకర్స్ వెల్లడించారు.



# చిన్నారులకు గింజధాన్యాల స్నాక్స్

**తమ పిల్లలకు సహజ రుచులతో ఉండే ఆరోగ్యకరమైన చిరుతిళ్ల కోసం ఈ స్నేహితులిద్దరూ తిరగని దుకాణం లేదు. గింజధాన్యాలతో చేసే స్నాక్స్ చిన్నారుల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయని వీరిద్దరికీ వచ్చిన ఆలోచనే.. ఇప్పుడు వేలమంది తల్లుల మనసు దోచుకుంది. స్నాక్స్ తయారీని చిరువ్యాపారంగా ప్రారంభించి. రూ.లక్షల్లో వార్షికాదాయాన్ని అందుకొంటున్న అంచల్ అబ్రోల్, ప్రియా పూరిల స్ఫూర్తి తెలుసుకుందాం....**

సహజసిద్ధమైన పదార్థాలతో చేసే చిరుతిళ్లు రుచితో పాటు ఆరోగ్యాన్నీ అందిస్తాయని నమ్ముతారు ఆంచల్, ప్రియా పూరి, మార్కెట్‌లో దొరికేవి తీసుకున్నప్పుడు పిల్లల ఆరోగ్యం ప్రభావితం కావడం వీరిద్దరూ గమనించారు. దీంతో తమ పిల్లల కోసం స్నాక్స్ సొంతంగా తయారు చేసేవారు. వాటిని తెలిసిన వారికీ ఇవ్వడం మొదలుపెట్టారు. వాటి రుచికి చిన్నారులతో పాటు పెద్దలూ ఫిదా అయ్యేవారు. స్నేహితుల ప్రశంసలతో దీన్నే వ్యాపార మార్గంగా ఎందుకు మార్చుకోకూడదూ అని ఆలోచించారీ స్నేహితులు. తర్వాత ఈ తరహా వంటకాలు చేయడంలో అనుభవం ఉన్నవారిని కలిసి మరిన్ని మెలకువలు నేర్చుకున్నారు. దుకాణాల్లో ఇవి ఎలా అమ్ముడవుతాయో అధ్యయనం చేశారు. ఏయే ప్రాంతాల్లో ఎటువంటివి ఎక్కువగా సేల్ అవుతాయో కూడా పరిశీలించి, ఆ తర్వాత 2019లో 'స్నాకరీ' బ్రాండ్‌ని ప్రారంభించారు.

**దేశవ్యాప్తంగా...** సమోసా లేదా కచోరీ.. ఏదిచేసినా అందులో ఆరోగ్యకరమైన గింజధాన్యాలు లేదా ఆకుకూరలు వంటివి కలిపి చేయాలంటారీ మిత్రద్వయం. 'చిన్నప్పుడు నానమ్మ. అమ్మమ్మ చేసే వంటకాలు నిండైన ఆరోగ్యాన్ని అందించేవి. అప్పట్లో ఏది వండినా రకరకాల పప్పులనూ కలిపే వారు. పైగా అవి సేంద్రియపద్ధతిలో పండించేవి కావడంతో ఏ అనారోగ్యాలూ వచ్చేవి కావు. ఇప్పుడు పరిస్థితి మారింది. నూనె నుంచి పిండి వరకూ అన్ని పదార్థాల్లోనూ రసాయనాలు కలుస్తున్నాయి. దీంతో చిన్నాపెద్దా తేడాలేకుండా అందరికీ ఆరోగ్యంపై చెడు ప్రభావం పడుతోంది. ఈ సమస్యల్లేకుండా చేయాలనే 'స్నాకరీ' ప్రారంభించాం. మొదట రెండు మూడు రకాల స్నాక్స్‌తో మొదలుపెట్టాం. వాటిని మార్కెట్లో అలవాటు చేయడానికి దాదాపు ఏడాది పట్టింది. కొత్త బ్రాండ్ కావడంతో ఎవరూ ఆసక్తి చూపేవారు కాదు. రుచి చూపించి నచ్చితేనే తీసుకోమనే వాళ్లం. మేం వాడే ఆర్గానిక్ పదార్థాల గురించి వివరించే ఆళ్లం. మైదా స్థానంలో గోధుమ పిండి వినియోగించడం, నూనెలో వేయించకుండా దాదాపు అన్నింటినీ బేక్ చేసే విధానాలను చెప్పాం. అలా మెల్లగా, వీటి రుచి, నాణ్యతలను వినియోగదారులకు చేర్చగలిగాం. రెండేళ్లలోనే మా వంటకాలు 35కు పెరిగాయి. మేం చేస్తున్న క్లాసిక్, బేక్ట్ స్నాక్స్, రోస్టెడ్ స్నాక్స్, సాస్‌లు, డిప్స్ వంటివి అన్ని వయసుల వారికీ నచ్చుతున్నాయి. ఇవన్నీ ఆరు నెలలు నిల్వ ఉంటాయి. ఇందుకు ఎలాంటి రసాయనాలూ వాడం. దుకాణాలకు పంపిణీతోపాటు ఆన్‌లైన్ ఆర్డర్లకూ సరఫరా చేయగలుగుతున్నాం. ఇప్పుడు మాకు దేశవ్యాప్తంగా 50వేల మందికిపైగా వినియోగదారులున్నారు. విదేశాలకూ ఎగుమతి చేస్తున్నాం' అని చెప్పుకొస్తున్నారీ ముంబయి మామ్స్. ❑



# 25వ పాశురం

**ఒరుత్తి మగనాయ్ ప్పిఱన్దు ఓరిరవిల్**
**ఒరుత్తి మగనాయ్ ఒళిత్తు వళర**
**తరిక్కి లానాగి, త్తాన్ తీజ్ఞనినైన్ద**
**కరుత్తై ప్పిఱ్ఱైపిత్తు, కఞ్జన్ వయిణ్‌జ్ఞల్**
**నెరుప్పెన్న నిన్ఱ నెడుమాలే! ఉన్నై**
**అరుత్తిత్తువన్దోం, పఱై తరుదియాగిల్**
**తిరుత్తిక్క శెల్వముం శేవగముంయామ్పాడి**
**వరుత్తముం తీర్న్దు మగిణ్ న్దేలో రెమ్బావాయ్!**

**ఇరవై ఐదవ పాట**

**ఒకామె (దేవకీ) గర్భాన జన్మించి నీవు నాడే,**
**ఒకామె(యశోద)వడిచేరి మురిపించినావు**
**గోపెమ్మ ఒడిలోన గోప్యముగ ఒదిగి**

## తిరుప్పావై



**ముద్దుముద్దుగ దినదినము పెరుగుచుండ**
**దుష్టకంసుడు పంప దూతలొచ్చి**
**నీచేత చచ్చె, కంసుని కడుపు కాలునట్లు,**
**శ్రీలక్ష్మి మెచ్చిన శౌర్య సంపద నీవు**
**ఆశ్రితుల రక్షించ అవతరించితివి**
**నీ దివ్యనామములు పాడిపాడి**
**సేదతీర నిన్ను సేవించ వచ్చితిమి**
**అలుపు తీరమ్మ ఆదుకోనాథా!**

నేడు నోచిన మానోము పంట పండ.

**భావం:** కృష్ణుడు దేవకి కుమారుడై పుట్టి అదేరాత్రి యశోదకు బిడ్డడై పెరిగినాడు. కంసుడు చెడు ఆలోచనతో నీకు కీడు తలపెట్టగా అతని ఆలోచనను వ్యర్థము చేసిన, నిన్ను ఆశ్రయించిన వానికి మేలు చేయువాడా నిన్ను కోరటానికి వచ్చినాము. 'పర'యను వాయిద్యమును మాకు ఇమ్ము. లక్ష్మీదేవికి పొందిన ఐశ్వర్యము. చరిత్ర పాటలుగా గానము చేసి శ్రమను తీర్చుకొని ఆనందిస్తున్నాము.

**ఫలం:** సత్ సంతాన ప్రాప్తి. ❑

# సమయపాలన అవసరం

**సమయాభావం అనేది పరీక్షల సమయంలో చాలా పెద్దగా కనిపిస్తుంది. సాధారణంగా ఎక్కువ సమయంలో తక్కువ పనులు చేస్తున్నప్పుడు ఏమీ అనిపించకపోవచ్చు. గానీ తక్కువ సమయంలో ఎక్కువ పనులు చేయాల్సి వచ్చినప్పుడు మాత్రం చాలా కష్టమనిపిస్తుంది. కాలాన్ని అటూఇటూ తిప్పే శక్తి మనిషికి ఎలాగూ లేదు.**

కాబట్టి, వ్యూహాత్మకంగా సమయాన్ని పొదుపు చేసుకోవాలి. ఒక్కో పనికి రోజూ కేటాయించే వ్యవధిని కొద్దికొద్దిగా తగ్గించుకుంటూ రావడం ఒక్కటే అందుకు ఒక మార్గం. ఉదాహరణకు అప్పటిదాకా స్నానానికి అరగంట సమయాన్ని కేటాయించిన వాళ్లు, పరీక్షల సమయంలో దాన్ని 10 నిమిషాలకే కుదించాలి. రెడీ అవ్వడానికి 10 నిమిషాలు కేటాయించేవారు దాన్ని 5 నిమిషాల్లోనే ముగించాలి. సులభంగా జీర్ణమయ్యే పదార్థాలు తీసుకోవడం ద్వారా భోజనం సమయం తగ్గించాలి. ఇలా ఒక్కో పనిలో ఐదు పది నిమిషాలు తగ్గిస్తూ వెళితే రోజు మొత్తంలో అటు ఇటుగా కనీసం రెండు గంటల సమయమైనా మిగులు తుంది. పరీక్షల వేళ రెండు గంటలంటే చాలా ఎక్కువే. అదేవిధంగా అంతకు ముందులా ప్రతి సబ్జెక్టును మొదటి పేజి నుంచి చివరి పేజీ దాకా చదివేయడం కాకుండా, ఆయా పాఠాల ఆధారంగా సంక్షిప్తంగా రాసుకున్న సినాప్సిస్‌లు. చదువుకోవాలి. ఇది సమయం మిగిలేలా చేస్తుంది. అయితే, అప్పటికే సినాప్సిస్‌లు సిద్ధం చేసుకున్నారా లేదా అన్నది వేరే ప్రశ్న. ఒకవేళ సిద్ధం చేసుకుని ఉండక పోతే, అప్పటికప్పుడు సిద్ధం చేసుకోవడం కూడా పెద్ద కష్టమేమీ కాదు. సబ్ హెడింగ్‌కూ సబ్ హెడంగ్‌కూ మధ్య అండర్‌లైన్ చేసుకున్న వ్యాక్యాల్ని కూడా జతచేసి మెరుగైన సినాప్సిస్ తయారు చేసుకోవచ్చు. ఏమైనా సినాప్సిస్ చూడగానే చాప్టర్‌లోని కీలకాంశాలన్నీ జ్ఞప్తికి వచ్చేలా సిద్ధంచేసుకోవాలి. అలా అయితే అహోరాత్రులూ, నిద్రాహారాలు మానేసి పుస్తకాల్లో తలదూర్చాల్సిన అవసరం ఉండదు. మధ్య మధ్యలో రిలాక్స్ అయ్యే సమయం చిక్కుతుంది. ఎటు తిరిగి పరీక్షల సమయంలో సమయపాలన అనేది పిల్లలకు చాలా అవసరం. దాన్ని నెమ్మది నెమ్మదిగా వారికి నేర్పితే చదువుకు నేందుకు సమయం సరిపోవడం లేదనే కంప్లయింట్ రాదు. ❑



# సంక్రాంతి సకినాలు..

తెలంగాణలో సంక్రాంతి పండుగకు ముందే సకినాలు (చక్కిలాలు) చేస్తారు. అవి ఎలా చేయాలంటే..

**కావలసిన పదార్థాలు :** కొత్త బియ్యం : రెండు కప్పులు
నువ్వులు : పావు కప్పు వోమం : రెండు టీ స్పూన్లు
మంచినూనె, ఉప్పు : తగినంత

**తయారీ విధానం :** ముందుగా బియ్యాన్ని కడిగి నాలుగు గంటల పాటు నాన బెట్టుకోవాలి. తర్వాత వడగట్టి తడిసిన బియ్యాన్ని వేరుచేసి.. మెత్తగా రుబ్బుకోవాలి. రుబ్బేటప్పుడు కొద్దిపాటి నీటిని చిలకరించుకోవాలి. అయితే పిండి అతి గట్టిగాను అతి పలుచగా కాకుండా చూసుకోవాలి. తర్వాత చేతుల్ని శుభ్రం చేసుకుని. నువ్వులను పొడిచేసి వోమను తగినంత ఉప్పును బియ్యం పిండిలో కలపాలి. తర్వాత



ఒక శుభ్రమైన వస్త్రంపై పిండితో గుండ్రంగా మెలితిప్పుతూ చక్రాల మూడుకాని నాలుగు చుట్టూకాని చుట్టాలి. ఒక గంట సేపు ఆ చక్రాల్లోని తడిని ఆ చక్రం పీల్చుకుంటుంది. ఆ తర్వాత ఆ సకినాలను నూనెలో దొరగా వేయించి తీయాలి. అంతే రుచకరమైన కరకరమనింపించే చకినాలు రెడీ. ❑

**చెలి చిట్కా**

నిమ్మపండ్లు ఎక్కువ రోజులు నిల్వ ఉండాలంటే. అవి ఉంచిన కవర్లో తొడిమ తీసిన పచ్చిమిర్చి ఒకటి వేసి ఫ్రిడ్జ్‌లో పెట్టండి. ❑

# జాగ్రత్తగా దాచుకోవలసినవి ..

- పలు రకాల గృహోపకరణ వస్తువులను కొంటుంటాం. వీటిలో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ వస్తువులు వుంటాయి. ఇటువంటి వస్తువులు గ్యారంటీ కార్డులు తప్పని సరిగా ఉంటాయి.
- కొన్ని వస్తువులకు గ్యారంటీకాదు. లేకపోయినా తప్పనిసరిగా రశీదు తీసుకోవాలి. తర్వాత వస్తువు సరిగా పనిచేయక పోయినా మరమ్మత్తు వచ్చినా గ్యారంటీకార్డులేదా రశీదు చూపాల్సి వస్తుంది.
- ముఖ్యమైన వస్తువుల రశీదులను గ్యారంటీ కార్డులను జాగ్రత్తగా దాచి వుంచాలి.
- ముఖ్యమైన వస్తువులకు వాటిడిజైన్, పనితీరును వివరించే మాన్యువల్స్ కూడా



# పచ్చని కానుక.. ఇవ్వండి




శుభాకాంక్షలు చెబుతూ.. స్నేహితులకు, తోబుట్టువులకు మంచి కానుక ఇవ్వాలనుకుంటున్నారా? పుట్టినరోజుకి వారికి నచ్చిందేదైనా అందించాలనుకుంటున్నారా. అలాగైతే స్వయంగా మీరే చేసివ్వండి. అవతలి వారు మొక్కల ప్రేమికులైతే.. మీరిచ్చిన కానుకలో పచ్చదనానికి ప్రాముఖ్యతనిస్తే చాలు.

ఏ తరహా మొక్కను కానుకగా ఇవ్వాలనుకుంటున్నారో ముందుగా ఎంచుకోవాలి. వెదురు, మనీప్లాంట్, టేబుల్ రోజ్ వంటి ఇండోర్ ప్లాంట్‌కు ప్రాముఖ్యతనిస్తే మంచిది. ఎందుకంటే మీ కానుక నిత్యం వారెదురుగానే ఉంటుంది. తొట్టె పరిమాణంబట్టి దానికి తగిన జూట్‌బ్యాగ్‌ను తీసుకోవాలి. దానిపై వారి పేరు లేదా అభినందనలను అక్షరరూపంలో వర్ణభరితమైన దారాలతో కుట్టాలి. ఆ తర్వాత తొట్టె చుట్టూ గమ్‌రాసి దానిపై బ్యాగును అతికించి అంచులను మడవాలి. బ్యాగు లోపల కానుకలా కనిపించే మొక్కను అమర్చి వారికి అభినందనలు చెబుతూ అందించేయండి.




**బర్త్‌డేకు...** మట్టి తొట్టెకు సరిపడా ముదురువర్ణం ప్లాస్టిక్ లేదా సెరామిక్ తొట్టెను తీసుకోవాలి. ఇందుల మొక్క ఉన్న తొట్టె నుంచి మొక్కకు రెండు వైపులా మట్టిలో చివర్ల మెరిసే నక్షత్రాలను అంటించిన రెండు పుల్లలను గుచ్చాలి. వీటి చివర్లను కలుపుతూ.. హ్యాపీ న్యూఇయర్ అనో బర్త్ డే అనో అక్షరాల తోరణాన్ని కడితే చాలు. ఈ తోరణాలను అందమైన గాజు తొట్టెలో ఉంచిన పుల్లలకు కూడా ఏర్పాటు చేయొచ్చు. ఇది వారి మనసు కచ్చితంగా దోచుకుంటుంది.

**జంటకు....** ప్రేమికుల జంట లేదా భార్యాభర్తలకు కలిపి కానుకివ్వాలంటే ముందుగా వారి ఫొటోను హృదయాకారంలో కట్‌చేసి అందమైన ఆకారంలో ఉండే లేతవర్ణపు పింగాణీ తొట్టెకు అంటించాలి. దానికి చుట్టూ లేత గులాబీ వర్ణంలో హార్ట్‌లా డిజైన్స్ వేయాలి. లేందంటే కాఫీ కాప్పులపై ఫొటోలుండేలా చేసి ఇస్తున్నారు. అలా ముందుగా తయారు చేసి కూడా దీనికి సిద్ధం చేసుకోవచ్చు. ఇప్పుడీ తొట్టెలో మట్టి నింపి వారికిష్టమైన మొక్కనుంచి ఇస్తే చాలు. అలాగే చిన్న చిన్న పింగాణీ లేదా సెరామిక్ తొట్టెల్లో మట్టి నింపి కాక్టస్ లేదా టేబుల్



ప్లాంట్స్‌ను వేయాలి. ఈ తొట్టెపై మీ మనసులోని మాటలను పెయింట్‌తో రాసి అందించేయండి. ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు చెప్పడానికి కూడా ఈ తొట్టెలు అందంగా ఉంటాయి. ❑


మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్),
396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.
మెయిల్ : cheli@vaartha.com


# ఊలు దుస్తులను..

**చలి నుంచి తిప్పించుకునేందుకు రక్షణ కవచంలా ఉపయోగపడే ఊలు దుస్తుల విషయంలో ఏం జాగ్రత్తలు తీసుకోవాలో సూచిస్తున్నారు నిపుణులు.**

శీతకాలంలో మాత్రమే వాడే స్వెట్టర్లు, షాల్స్ వంటి వాటిని మిగిలిన రోజుల్లో కప్‌బోర్డులో ఉంచుతాం. దాదాపు ఆరేడు నెలలు ఒకేచోట ఉండటంతో వీటి నుంచి దుర్వాసన వస్తుంది కంటికి కనబడని బ్యాక్టీరియా ఊలు పోగుల్లో చేరే ప్రమాదమూ ఉంటుంది. వీటిని అలాగే ధరిస్తే దురద, ఎలర్జీ వంటి సమస్యలు మొదలవుతాయి. అందుకే స్వెట్టర్ల వాడకం ప్రారంభించాలి. అనుకున్నప్పుడు ఓ అరగంట ఎండలో ఆరనిచ్చి, మృదువుగా బ్రష్ చేసి దులిపితే వీటిపై చేరిన చిన్నచిన్న పురుగులు పోతాయి. వీటి నుంచి వచ్చే వాసనను దూరం చేయాలంటే మెత్తని కాటన్ వస్త్రంలో రెండు చెంచాల వంట సోడా లేదా కాఫీ పౌడర్ మూట కట్టి మడతల మధ్య ఉంచాలి. ఆరేడు గంటల తర్వాత దుర్వాసన దూరమవుతుంది. స్వెటర్లను ధరించి తీసిన తర్వాత హ్యాంగర్లకు తగిలించద్దు. అలా చేస్తే సాగిపోయి వదులుగా అవుతాయి.



**ఆయిల్‌తో..** స్వెట్టర్లను వేసుకొనే ముందు ఒకసారి ఉతకాలి. మిగతా దుస్తులతో కలిపి వీటిని వాషింగ్ మిషన్‌లో వేస్తే ఊలు పాడవడం, పీచులా రావడం, వదులై సాగిపోవడం జరిగే ప్రమాదం ఉంది. వీటిని ప్రత్యేకంగా మిషన్‌లో ఊలు దుస్తుల ఆప్షన్ వాడుతూ తక్కువసేపు ఉతకాలి. చివరిసారి వాష్ అయ్యేటప్పుడు ఆ నీటిలో నాలుగు చుక్కల ఎస్సెన్షియల్ ఆయిల్ కలిపితే, దుస్తుల నుంచి మంచి పరిమళం వస్తుంది. పావు కప్పు నిమ్మరసం కలిపిన బకెట్ నీళ్లల్లో ఊలు దుస్తులను ముంచి ఆరబెట్టినా చాలు. దుర్వాసన పోయి, మంచి వాసన వస్తుంది. ఊలు దుస్తుల మీద కాఫీ లేదా టీ మరకలు పడితే.. గోరువెచ్చని నీటిలో మైల్డ్ క్లెన్సర్‌ను కలిపిన మిశ్రమంలో ఉతకాలి. ❑

# ముత్యాల ముగ్గు

15 చుక్కలు
5 వరుసలు
5 వచ్చు వరకు






కాసర లక్ష్మీసరోజారెడ్డి
జంగారెడ్డి గూడెం



సింధూరెడ్డి
జంగారెడ్డి గూడెం



17 చుక్కలు
7 వరుసలు
7 సరిచుక్క

# బుమ్రా ఎంపికపై బిసిసిఐ యుటర్న్!



**న్యూఢిల్లీ:** భారత పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా విషయంలో బిసిసిఐ మరోసారి యూటర్న్ తీసుకుంది. శ్రీలంకతో వన్డేసిరీస్‌నుంచి బుమ్రాను తప్పిస్తూ బోర్డు నిర్ణయించింది. వాస్తవానికి ఇంతకు ముందు శ్రీలంకతో వన్డేసిరీస్‌కు బుమ్రా లేకుండానే బిసిసిఐ జట్టును ప్రకటించింది కానీ టి20 సిరీస్‌ప్రారంభానికి కొద్దిసేపటిముందు బుమ్రాను జట్టులోకి తీసుకుంది. కానీ అనూహ్యంగా వన్డేసిరీస్‌ప్రారంభానికిముందురోజు జట్టునుంచి తప్పిస్తున్నట్లు ప్రకటించింది. నేషనల్‌క్రికెట్ అకాడమీ సూచనలతోనే బోర్డు ఈనిర్ణయం తీసుకుంది. శ్రీలంకతోమూడు వన్డేలసిరీస్‌నుంచి బుమ్రా వైదొలిగాడు. గువాహతి వన్డేకోసం జట్టుతో చేరాల్సిన బుమ్రా బౌలింగ్‌చేయడానికి మరికొంత సమయం కావాలి. ముందు జాగ్రత్తచర్యగా ఈనిర్ణయం తీసుకున్నామని, బుమ్రాకు రీప్లేస్ మెంట్‌గా సెలక్షన్ కమిటీ ఎవరినీ ఎంపిక చేయలేదని బిసిసిఐ వెల్లడించింది.

శ్రీలంకతో సిరీస్‌కు బుమ్రాను ఎంపికచేసినట్టేచేసి తిరిగ ఇపక్కనబెట్టడం అభిమానులను నిరుత్సాహానికి గురిచేసింది. బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీకి ముందు లంకతో సిరీస్ బుమ్రాకు ప్రాక్టీస్‌లా ఉపయోగపడుతుందని భావించారు. కానీ స్టార్‌పేసర్ నేరుగా ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌లోనే బరిలో దిగనున్నాడు. గవాస్కర్‌ట్రోఫీ ముగియగానే ఐపిఎల్ ప్రారంభం అవుతుంది. ప్రీమియర్‌లీగ్ ముగిసినవెంటనే వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఉంటుంది. నాలుగునెలలపాటు విరామంలేకుండా క్రికెట్ ఆడాల్సి ఉంటుంది. ఈ ఏడాది సెప్టెంబరులో ఆసియాకప్, అక్టోబరులో వన్డే వరల్డ్‌కప్‌సైతం ఉంటుంది. బుమ్రా విషయంలో అనవసరమైన రిస్క్ తీసుకోవద్దనే ఉద్దేశ్యంతోనే బోర్డు లంకతో సిరీస్‌నుంచి తప్పించిందని అంచనా. సిరీస్ ప్రారంభానికి ముందు వెనక్కితగ్గడంచూస్తే సమన్వయ లోపం ఉందని తెలుస్తోంది. గాయం తిరగబడి టి20 వరల్డ్‌కప్ ఆడలేదు. ఈభయంతోనే ఇపుడు బోర్డు వెనక్కితగ్గిందని సమాచారం. బుమ్రాను చాలాకాలంగా గాయాలు వెంటాడుతున్నాయి.

2018లో ఎడమ బొటనవేలికి ఫ్రాక్చర్‌కావడంతో ఇంగ్లండ్‌తో వన్డే, టి20 సిరీస్‌కు బుమ్రాదూరం అయ్యాడు. 2019 వరల్డ్‌కప్ తర్వాత వెన్నుగాయం కారణంగా సొంత గడ్డమీద దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌కు దూరం అయిన బుమ్రా యుకెలో చికిత్స పొందాడు. ఆసీస్‌పర్యటనలో అబ్డోమినల్ స్ట్రెయిన్‌కారణంగా గబ్బాటెస్టుకు దూరం అయ్యాడు. ఇంగ్లండ్‌కప్‌లో గాయపడిన బుమ్రా ఆసియాకప్‌కు దూరం అయ్యాడు సొంతగడ్డపై ఆసీస్‌తో రెండు టి20ల సిరీస్‌లో ఆడి గాయం తిరగబడటంతో వరల్డ్‌కప్ మిస్సయ్యాడు.



## శ్రీనాథ్‌ను తలపిస్తున్న పేసర్ ఉమ్రాన్

**ముంబయి:** టీమిండియా ఎక్స్‌ప్రెస్ పేసర్ ఉమ్రాన్‌మాలిక్‌తన బౌలింగ్ స్కిల్స్‌తో అందరినీ ఆకట్టుకుంటున్నాడు. స్వదేశంలో శ్రీలంకతోజరిగిన టి20 సిరీస్‌లో ఉమ్రాన్ అదరగొట్టాడు. ఈ సిరీస్‌లో ఏడు వికెట్లతో ఉమ్రాన్ సత్తాచాటాడు. అంతేకాకుండా ఈ సిరీస్‌లో అత్యధిక వికెట్లు పడేసిన భారత బౌలర్ కూడా మాలిక్‌కావడం విశేషం. లంకసిరీస్‌లో అదరగొట్టిన ఉమ్రాన్‌పై భారత మాజీ అటగాడు అజయ్ జడేజా ప్రశంసల వర్షంకురిపించాడు. భారత దిగ్గజబౌలర్ జవగళ్ శ్రీనాథ్‌తో ఉమ్రాన్‌ను పోల్చాడు. ఉమ్రాన్ మాలిక్ వంటి బౌలర్లు చాలా అరుదుగా ఉంటారు. భారత్‌లో మాత్రం చాలా కాలం తర్వాత ఉమ్రాన్ వంటి స్పీడ్‌స్టార్‌ను చూసాను. గతంలో శ్రీనాథ్‌కూడా ఇదేవిధంగా స్పీడ్‌తో బౌలింగ్‌చేసాడు. ప్రస్తుతం మాలిక్‌నుచూస్తే శ్రీనాథ్ గుర్తుకొస్తున్నాడు. ఉమ్రాన్‌లో ఏదో ఒక ప్రత్యేకత ఉంది. అతడిలాంటి ఆణిముత్యాన్ని సరిగ్గా ఉపయోగించాలి. డెత్‌ఓవర్లలో కూడా బౌలింగ్‌చేసే సత్తా ఆతడికి ఉంది. టెయిలెండర్లు క్రీజులో ఉన్నపుడు ఆతడిని బౌలింగ్‌కు తీసుకురండి. ఉమ్రాన్‌స్పీడ్‌కు వాళ్లు తట్టుకోలేరు. ఆతడిని పదిసార్లు తీసుకువస్తే ఎనిమిదిసార్లు వికెట్ తీస్తాడని జడేజా పేర్కొన్నాడు. ఉమ్రాన్‌మాలిక్ లంకతో వన్డేసిరీస్‌కు కూడా ఎంపికయ్యాడు.

## పంత్‌కు బిసిసిఐ రూ.21కోట్లు చెల్లింపు



**న్యూఢిల్లీ:** రోడ్డుప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వికెట్‌కీపర్‌బ్యాటర్ రిషబ్‌పంత్‌కు బిసిసిఐ వరాలు కురిపించింది. ఈ ఏడాది ఐపిఎల్‌లో ఆడకపోయినా ఆతడి ఏడాది వేతనం రూ.16 కోట్లు చెల్లించనున్నది. అంతేకాకుండా ఐదుకోట్లతో సెంట్రల్‌కాంట్రాక్ట్ ఉన్న పంత్‌కు బోర్డు మొత్తం వేతనం చెల్లించాలనినిర్ణయించింది. బిసిసిఐ నిబంధనలప్రకారం ఐపిఎల్ ఆడే ఆటగాళ్ల గాయం కారణంగా టోర్నీకి దూరం అయితే ఆమొత్తం ఫ్రాంఛైజీలు చెల్లించవు. బోర్డే ఆమొత్తం చెల్లిస్తుంది. అనంతరం బీమా కంపెనీ ఆడబ్బుని బిసిసిఐకి చెల్లిస్తుంది. చికిత్సకు అయ్యే ఖర్చు బోర్డుభరిస్తుందని గతంలోనే ప్రకటించినబోర్డు వార్షికవేతనం మొత్తం ఇస్తామని ప్రకటించింది. ఐపిఎల్‌వేతనం, ఇటు బోర్డు వార్షికవేతనాలు మొత్తంచెల్లించాలనినిర్ణయించింది. అయినా బిసిసిఐ ఖజానానుంచి ఒక్కపైసా తీయాల్సిన పనిలేదు. సెంట్రల్‌కాంట్రాక్టులో ఉన్న ఆటగాళ్లకు బీమా ఉంటుంది. అందువల్ల ముందు బిసిసిఐ చెల్లించినా బీమాకంపెనీలు ఆమొత్తం బిసిసిఐకి చెల్లిస్తాయి.

## యోయో టెస్ట్‌కంటే ఫిట్‌నెస్ ముఖ్యం



న్యూఢిల్లీ: బిసిసిఐ కొత్తప్యానెల్ వచ్చాక టీమిండియా సెలక్షన్‌పై కీలక నిర్ణయాలు చేపట్టారు. జట్టుకు ఎంపిక వ్వాలంటే యోయోటెస్టు క్లియర్ చేయకతప్పదని తేల్చారు. దీనితోపాటు డెక్సా టెస్టుకూడా చేస్తామని ఈ ఫలితా లతోనే ఎంపికచేస్తామన్నారు. అయితే ఈ నిర్ణయంపై మాజీ లెజెండ్ సునీల్‌గవస్కర్ అభ్యంతరం చెప్పాడు. ఆటగాళ్లకు కావాల్సింది యోయో టెస్టుకాదని ఆటగాళ్ల మ్యాచ్ ఫిట్‌నెస్‌సాధించారా లేదా అనేది మాత్రమే చూడాలన్నాడు. ఫాస్ట్ బౌలర్లకు అవసరమైన ఫిట్‌నెస్ వేరే ఉంటుంది. వికెట్‌కీపర్లకు మరింత ఫిట్‌నెస్ అవసరం అన్నాడు. బ్యాటర్లు అంత ఫిట్‌నెస్ లెవెల్ మెయింటెన్ చేయాల్సిన అవసరం లేదు. అందరినీ ఒకే గాటన కట్టేస్తే ఎలా అని గవాస్కర్ ప్రశ్నించాడు. ఒక్కొక్కరి స్పెషాలిటీతో సంబంధంలేకుండా అందరికీ ఒకేస్థాయి నిర్దేశిస్తే ఇబ్బందులు తలెత్తుతాయని గవాస్కర్ అన్నాడు. ఆటగాళ్లక్రికెట్ ఫిట్‌నెస్ అన్నింటికన్నా ముఖ్యమని చెప్పిన ఈమాజీ లెజెండ్ ఇందుకు సంబంధించిన టెస్టుఫలితాలను పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని అప్పుడు ఆటగాళ్లయోయోనా లేక నోనోనా అనేది అందరికీ తెలుస్తుందని చెప్పాడు. సెలక్షన్‌కమిటీ ఎంపికపైనా అసంతృప్తి తెలిపాడు.

## 'స్వర్ణా'ల విజేత అక్షత

**బెళగావి:** మారుమూలగ్రామంనుంచి వచ్చిన బెళగావి యువతి బసత్వంత్‌కామతి ఇపుడు వెయిట్‌లిఫ్టింగ్‌లో సత్తా చాటుతోంది. నాగర్‌కోయిల్‌లో జరిగిన జాతీయ వెయిట్‌లిఫ్టింగ్‌పోటీల్లో 87 కిలోల విభాగంలో పోటీపడిన అక్షత క్లీన్ అండ్ జర్క్ విభాగంతోపాటు స్నాచ్‌విభాగంలోను స్వర్ణపతకం సాధించింది. పూణెవేదికగా జరిగిన ఖేలో ఇండియా పోటీల్లోకూడా అక్షత 76 కిలోల విభాగంలో 176 కిలోలు ఎత్తి రికార్డుసాధించింది. బీహార్‌లోని బోధ్‌గయలో 32వ మహిళల జాతీయ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లోకూడా 81 కిలోల విభాగంలో స్వర్ణపతకం సాధించింది. పదోతరగతినుంచే అక్షత జాతీయపోటీల్లో స్వర్ణపతకం సాధించింది. ప్రస్తుతం అక్షత శిక్షణ ఆహారం తదితర అవసరాలన్నీ ప్రభుత్వమే చూస్తున్నప్పటికీ ప్రత్యేక డైట్‌ప్రొటీన్లు వంటి ఇతర ఖర్చులే ఆకుటుంబానికి నెలకు 25 వేల వరకూ ఖర్చవుతున్నాయి.

## బిసిసిఐకి స్టార్‌స్పోర్ట్స్ ఝలక్!

**ముంబయి:** బిసిసిఐకి స్టార్‌స్పోర్ట్స్ ఝలక్ ఇచ్చింది. ప్రస్తుతం భారత్‌శ్రీలంకమధ్యజరిగే ద్వైపాక్షిక సిరీస్‌లతో స్టార్‌స్పోర్ట్స్‌కు కోట్లలో నష్టం వచ్చినట్లు సమాచారం. ద్వైపాక్షిక సిరీస్‌లకు సంబంధించిన యాడ్ ఇన్వెంటరీ అమ్ముడుకాలేదదని, కేవలం మూడునాలుగు బ్రాండ్స్ మాత్రమే వచ్చాయని ఒక క్రీడా వార్తా సంస్థప్రకటించింది. స్టార్‌స్పోర్ట్స్ అధికారే భారత శ్రీలంక ద్వైపాక్షిక సిరీస్‌లద్వారా 200 కోట్లనష్టం వాటిల్లినట్లు చెప్పాడని ఆకథనంలో ఉంది. స్టార్‌నెట్‌వర్క్ ఓటిటి ప్లాట్‌ఫామ్ డిస్నీ హాట్‌స్టార్‌కు ఒక్కయాడ్ కూడా రాలేదు. దాంతో స్టార్‌స్పోర్ట్స్ తమపూర్తి డీల్‌లో రూ.130 కోట్లు డిస్కౌంట్ అడిగినట్లు బిసిసిఐ వర్గాలుతెలిపాయి. మరోవైపు జెర్సీ స్పాన్సర్ ఎడ్యుటెక్కీ బైజూస్‌కూడా తమ ఒప్పందాన్ని రద్దుచేసుకుంటామని బిసిసిఐకి సమాచారం ఇచ్చింది. మార్చి 2023వరకూ కొనసాగాలని బైజూస్‌ను బిసిసిఐ కోరినట్లు తేలింది. ఒప్పోస్థానంలో రూ.300 కోట్లకు బైజూస్ టీమిండియా జెర్సీ స్పాన్సర్‌షిప్‌తీసుకుంది. నవంబరు 2023వరకూ కొనసాగాలి. కానీ మార్కెట్‌లోని ప్రతికూల పరిస్థితు లతో 2500 మంది ఉద్యోగులను తొలగించిన బైజూస్ ఖర్చులు తగ్గిస్తోంది. జెర్సీ స్పాన్సర్‌షిప్‌ను వదులుకోవాలని భావిస్తోంది. ఈ డీల్‌బ్యాంక్ గ్యారంటీకింద రూ.140 కోట్లు బిసిసిఐకి చెల్లించిన బైజూస్ మిగిలిన 160 కోట్లు వాయిదాల్లో చెల్లిస్తుంది. ఐదేళ్లకాలానికిగాను స్టార్‌గ్రూప్‌సంస్థ 6138.1కోట్లకు ఒప్పందంచేసుకుంది. ఈమొత్తం డీల్‌నుంచి తమకు 130 కోట్లు డిస్కౌంట్ ఇవ్వాలని స్టార్ నెట్‌వర్క్ డిమాండ్‌చేస్తున్నట్లు సమాచారం. మీడియారైట్స్‌ద్వారా బిసిసిఐ 48,390 కోట్లు రాబడులు సాధించింది. ఈసారి ఐపిఎల్‌కు కూడా అంతకుమించిన రాబడులుసాధించేలక్ష్యంతో ఉంది.

# చందా కొచ్చర్‌కు బెయిల్



**ముంబై, జనవరి 9:** విడియోకాన్ ఫ్రాడ్ కేసులో ఐసిఐసిఐబ్యాంకు మాజీ సిఇఒ చందా కొచ్చర్‌కు భారీ ఊరట లభించింది. చందాతో పాటు ఆమె భర్త దీపక్ కొచ్చర్‌ను కూడా రిలీజ్ చేయాలని బాంబే హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు సోమవారం బెయిల్ మంజూరు చేసింది. అరెస్టచట్టానికి లోబడి జరగలేదని చందా కొచ్చర్ తరపు న్యాయవాదులు వాదనతో ధర్మాసనం ఏకీభవించింది. విడియోకాన్ సంస్థకు అక్రమరీతిలో రుణాలు మంజూరు చేసిన కేసులో చందా కొచ్చర్‌ను అరెస్టు చేసిన విషయం విదితమే. చందా కొచ్చర్‌తో పాటు ఆమె భర్త దీపక్ కొచ్చర్‌ను డిసెంబర్ 23వ తేదీన సిబిఐ అరెస్టు చేసింది. విడియోకాన్ గ్రూప్‌సంస్థకు 2012లో సుమారు రూ.3,250 కోట్ల మొత్తాన్ని అక్రమరీతిలో లోన్ ఇప్పించినట్లు ఆరోపణలు ఉన్నాయి. కుటుంబ లబ్ధి కోసం కొచ్చర్ ఫ్యామిలీ చీటింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. విడియో కాన్ రుణాన్ని ఎన్‌పిఎగా భావించి, దాన్ని బ్యాంకు ఫ్రాడ్‌గా ప్రకటించారు. బాంబే హైకోర్టులో జస్టిస్ రేవతి మోహితే దేరే, జస్టిస్ పికె చావన్‌లతో కూడిన ధర్మాసనం తాజా తీర్పును ఇచ్చింది. క్రిమినల్ కోడ్‌లోని 41ఏ సెక్షన్‌ను ఉల్లంఘించి ఆ ఇద్దరిని అరెస్టు చేసినట్లు కోర్టు తెలిపింది. జ్యూడీషియల్ కస్టడీలో ఉన్న ఇద్దరినీ లక్ష రూపాయల బెయిల్ బాండ్‌పై విడిచిపెట్టనున్నారు. కొచ్చర్‌ల పేరుతో పాటు విడియోకాన్ గ్రూప్ ఛైర్మన్ వేణుగోపాల్ దూత్ పేరును కూడా సిబిఐ ఇందులో చేర్చింది. క్విడ్ ప్రోకోలో భాగంగా ఇదంతా జరిగిందని అభియోగాలు నమోదు చేసింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, జనవరి 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమ వారం భారీ లాభాల్లో ముగిసాయి. ఉదయమే సానుకూలంగా ప్రారంభమైన సూచీలు రోజంతా అదే ధోరణిలో కొనసాగాయి. గత వారపు భారీ నష్టాల నుంచి తేరుకున్న మార్కెట్లు ఇన్వెస్టర్లకు లాభాలను తెచ్చిపెట్టాయి. అమెరికా ఉద్యోగ గణాంకాలు, అంతర్జాతీయమార్కెట్ల ర్యాలీ, చైనా ఆంక్షల సడలింపు, రూపాయి బలం అందుకు దోహదం చేశాయి. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎస్ఇ లోని నమోదిత సంస్థల మార్కెట్ విలువ సోమ వారం ఒక్కరోజే రూ.3 లక్షల కోట్లకుపైగా పెరిగింది. ఉదయం సెన్సెక్స్ 60,147.07 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై ఇంట్రాడేలో 60,889.41 పాయింట్ల వద్ద గరిష్టానికిచేరింది. చివరికి సెన్సెక్స్ 846.94 పాయింట్లు పెరిగి 60,747.31 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 17,952.55 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 241.75 పాయింట్లు పెరిగి 18,101.20 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.33 వద్ద స్థిరపడింది. మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టిసిఎస్, భారతీ ఎయిర్‌టెల్, టెక్‌మహీంద్రా, విప్రో,ఇన్ఫోసిస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్‌కంపెనీ, మారుతి సుజుకి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అమెరికాలో డిసెంబరులో కొత్తగా 2.23లక్షల ఉద్యోగాలు వచ్చాయి. గత రెండేళ్లలో అత్యల్ప నెలవారీ వృద్ధి గతనెలలోనే నమోదైంది. దీంతో మొత్తం మీద సెంటిమెంటు బలహీనంగానే కొనసాగనుందని భావిస్తున్నారు. ఫలితంగా ఫిబ్రవరి ద్రవ్యవిధాన సమీక్షలో వడ్డీరేట్లను ఫెడ్ 25 పాయింట్లు మాత్రమే పెంచే అవకాశం ఉందని ఇన్వెస్టర్లు బలంగా విశ్వసిస్తున్నారు. సాధారణ బడ్జెట్ సమీపిస్తున్న తరుణంలో బడ్జెట్ ఆధారిత రంగాలపై ఇన్వెస్టర్లు దృష్టిసారించారు. ఐటి దిగ్గజం టిసిఎస్ ఫలితాలతో మూడోత్రైమాసిక ఫలితాల సీజన్ ప్రారంభం కానుంది. కంపెనీలపై విదేశాల్లోని మాంద్యం ప్రభావం, యాజమాన్య వ్యాఖ్యలపై ఇన్వెస్టర్లు దృషిపెట్టారు. టిసిఎస్ షేర్లు ఈ రోజు 3శాతానిపైగా లాభపడ్డాయి. మరోవైపు ఐటి సూచి కూడా 2.53శాతం పెరిగింది. కెనరా బ్యాంకులో ఝున్‌ఝున్‌వాలాలు తమ వాటాను డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో 2.07శాతానికి పెంచుకున్నాయి. దీంతో బ్యాంకు స్టాక్ 2.01 శాతం పెరిగి రూ.326.90 వద్ద నిలిచింది. రూ.510 కోట్లతో యుపిలో ఉక్కు తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు హైటెక్ పైప్స్ తెలిపింది. ఈ మేరకు ఆ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో కంపెనీ స్టాక్ సోమవారం 0.88 శాతం మేర పెరిగి రూ.859వద్ద నిలిచింది.

# మార్కెట్‌కు మహీంద్రా ఐకానిక్ 'థార్'



**న్యూఢిల్లీ, జనవరి 9:** దేశీయ వాహన పరిశ్రమలో అత్యంత ఆదరణ కలిగిన ఆఫ్‌రోడ్ మోడల్‌గా ఉన్న మహీంద్రా థార్ కొత్త వెర్షన్‌ను మార్కెట్లో విడుదల చేసింది. మహీంద్రా థార్ ఆర్‌డబ్ల్యూడి పేరుతో తెచ్చిన ఈ సరి కొత్త వెర్షన్ ప్రారంభ ధరను రూ.9,99 లక్షలుగా నిర్ణయించినట్లు సంస్థ వెల్లడించింది. అయితే ఈ ధర కేవలం మొదటి 10 వేల యూనిట్లకు మాత్రమే వర్తిస్తుందని కంపెనీపేర్కొంది. ఈ నెల 14వ తేదీ నుంచి కంపెనీ ఈ కిత్త వెర్షన్ వాహనాలను వినియోగదారులకు డెలివరీ చేయనున్నట్లు వెల్లడించింది. ఈ మోడల్ మూడు వేరియంట్లలో అందుబాటులోఉంటుంది. హార్డ్ టాప్ రూఫ్‌తో వచ్చే ఈ వాహనం డీజిల్, పెట్రోల్ ఇంజిన్ ఆప్షన్లలో లభిస్తుంది. కంపెనీ వివరాల ప్రకారం, ఎక్స్(ఒ) ఆర్‌డబ్ల్యూడి డీజిల్ మాన్యువల్ రూ.9.99 లక్షలు కాగా, ఎల్ఎక్స్ ఆర్‌డబ్ల్యూడి డీజిల్ రూ.10.99 లక్షలు, ఎల్ఎక్స్ ఆర్‌డబ్ల్యూడి పెట్రోల్ వేరియంట్ రూ.13.49 లక్షల ధరలో అందుబాటులో ఉన్నాయి. ఈ వాహనం అధునాతన ఎలక్ట్రానిక్ బ్రేక్ లాకింగ్ ఫీచర్‌తో వస్తుంది. ఆఫ్‌రోడ్ ప్రయాణాన్ని ఇష్టపడే వారికి ఈ ఫీచర్ ఎంతో ఉపయోగపడుతుంది. కొత్త థార్ బ్లేజింగ్ బ్రాంజ్, ఎవరెస్ట్ వైట్ రంగుల్లో లభిస్తుందని కంపెనీ పేర్కొంది.

# మెటా ఇండియా హెడ్‌గా పురోహిత్



**ముంబై, జనవరి 9:** ప్రముఖ సోషల్ మీడియా దిగ్గజం మెటా ఇండియాలోని ఓ విభాగానికి హెడ్‌గా వికాస్ పురోహిత్‌ను నియమించింది. మెటా ఇండియా గ్లోబల్ బిజినెస్ గ్రూప్ డైరెక్టర్‌గా వికాస్‌ను ఎంపిక చేసినట్లు అధికారికంగా ప్రకటించింది. ఆయన స్ట్రాటజీ, డెలివరీ విభాగాలకు నాయకత్వం వహిస్తూ అడ్వటైజింగ్, ఏజెన్సీ పార్ట్‌నర్స్‌పై దృష్టిసారించనున్నారు. భారత్‌లోని దిగ్గజ కంపెనీల్లోని ఏజెన్సీ ఎకో సిస్టంపై వికాస్ పనిచేస్తారు. తద్వారా సంస్థ వ్యూహాల్ని అమలు చేస్తూ ఆయా కంపెనీల ఎదుగుదలకు దోహదపడుతూనే, మెటాకు చెందిన అన్నీ ఛానల్స్ ద్వారా ఆదాయం పెంచనున్నారు. ఈ సందర్భంగా మెటా ప్రతినిధులు మాట్లాడుతూ వికాస్ మెటాలో జాయిన్ అవ్వడం సంతోషంగా ఉంది. మెటా ప్లాట్ ఫామ్ సాయంతో వ్యాపారాలు ప్రారంభించడం, ఇండియా ఎకానమీ వృద్ధికి పాటుపడతారనే అభిప్రాయం వ్యక్తం చేశారు. వికాస్ పురోహిత్ బెంగళూరు అలుమినస్‌లో ఐఐటి పూర్తి చేశారు. టాటా క్లిక్, అమెజాన్, రిలయన్స్ బ్రాండ్స్, ఆదిత్య బిర్లా గ్రూప్, టమ్మీ హిల్ ఫైగర్ వంటి సంస్థల్లో 20యేళ్లకుపైగా సీనియర్ బిజినెస్, సేల్స్ అండ్ మార్కెటింగ్ విభాగాల్లో కీలకంగా వ్యవహరించారు.

## బెంగళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్‌వేకు గ్రీన్ సిగ్నల్

**న్యూఢిల్లీ, జనవరి 9:** కేంద్ర బడ్జెట్ 2023 మరికొద్ది రోజుల్లో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. అయితే సాధారణ బడ్జెట్‌పై దేశ ప్రజలు భారీ అంచనాలతో ఉన్నారు. అలాగే 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు ఇదే చివరి పూర్తి బడ్జెట్. అదే సమయంలో 2024 లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ఈ సారి బడ్జెట్ చాలా ప్రత్యేకంగా ఉంటుంది. అయితే బడ్జెట్‌కు ముందు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఒక ముఖ్యమైన ప్రకటన చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రజలు దాని బహుమతిగా అందుకోబోతున్నారు. వచ్చే యేడాది నాటికి బెంగళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం కానుంది. బెంగళూరు-చెన్నై మధ్య దాదాపు 300 కిలోమీటర్ల దూరాన్ని ప్రయాణికులు తక్కువ సమయంలో చేరుకోగలుగుతారు.



బెంగళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్‌వే నగరాల మధ్య ప్రయాణ సమయాన్ని 2-3గంటలు తగ్గిస్తుందని, వచ్చే యేడాది నాటికి ఇది సిద్ధం అవుతుందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఇది ప్రజలకు చాలా ఉపశమనం కలిగించనుంది. దీని నిర్మాణం కారణంగా సుదీర్ఘ ప్రయాణాన్ని తక్కువ సమయంలో కవర్ చేయవచ్చు. బెంగళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణంలో ఉన్న 262 కిలోమీటర్ల కర్ణాటక సెక్షన్‌ను బెంగళూరు- చెన్నై గడ్కరీ పరిశీలించారు. రూ.9వేల కోట్ల ప్రాజెక్ట్‌లో 52 కిలోమీటర్ల గ్రీన్‌ఫీల్డ్ అలైన్‌మెంట్ కూడా భాగం. 16,730 కోట్ల రూపాయలతో కొత్త గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్ట్-బెంగళూరు నుంచి చెన్నై ఎక్స్‌ప్రెస్‌వే మార్చి 2024 నాటికి సిద్ధం అవుతుందని గడ్కరీ చెప్పారు. ఫిబ్రవరి 2023 నాటికి బెంగళూరు-మైసూరు హైవే ప్రాజెక్టును పూర్తిచేస్తామని పేర్కొన్నారు.

# వాణిజ్యం

## ఈ నెల 11 నుంచి ఆటో ఎక్స్‌పో

**న్యూఢిల్లీ, జనవరి 9:** ఆటోమొబైల్ ఎక్స్‌పో దాదాపు మూడేళ్ల విరామం తర్వాత ఈ యేడాది మళ్లీ కనువిందు చేయనుంది. జనవరి 11న ప్రారంభం కానుంది. 11-12 తేదీల్లో మీడియాకు, 13-18 వరకు సందర్శకులకు అనుమతి ఉంటుంది. రెండేళ్లకోసారి జరిగే ఆటో ఎక్స్‌పో వాస్తవానికి 2022లో నిర్వహించాల్సి ఉన్నప్పటికీ కరోనా మహమ్మారి పరిస్థితుల కారణంగా నిర్వహించలేదు ఈ సారి షోలో మారుతి సుజుకీ, హ్యుండాయ్, టాటా మోటార్స్, కియా ఇండియా, టయోటా కిర్లోస్కర్, ఎంజీ మోటార్స్ తదితర సంస్థలు పాల్గొననున్నాయి. అలాగే కొత్త అంకుర సంస్థలు, ప్రధానంగా ఎలక్ట్రిక్ వాహనాల సంస్థలు కూడా వీటిలో ఉండబోతున్నాయి. అందుకు అంతర్జాతీయ లాంచింగ్‌లతో పాటు 75 పైచిలుకు కొత్త ఉత్పత్తులను ఇందులో ఆవిష్కరించనున్నారు. 2020 ఎడిషన్‌తో పోలిస్తే ఈ సారి అత్యధికంగా 46




వాహన తయారీ కంపెనీలతో పాటు 80కిపైగా సంస్థలు పాల్గొంటున్నట్లు ఆటోమొబైల్ తయారీ సంస్థల సమాఖ్య సియామ్ తెలిపింది. ఈ సారి ఆటో షోలో కొన్ని సంస్థలు పాల్గొనడం లేదు. మహీంద్రా అండ్ మహీంద్రా, స్కోడా, ఫోక్స్‌వ్యాగన్, నిస్సాన్, లగ్జరీ కార్ల తయారీసంస్థలు మెర్సిడెస్-బెంజ్, బిఎండబ్ల్యూ, ఆడి మొదలైనవి వీటిలో ఉన్నాయి. అటు హీరో మోటోకార్స్, బజాజ్ ఆటో, టివిఎస్ మోటార్ వంటి ప్రధాన ద్విచక్ర వాహనాల తయారీసంస్థలు కూడా కేవలం ఫ్లెక్స్ ఫ్యుయల్ ప్రొటోటైప్ వాహనాలకే పరిమితం కానున్నాయి. తమలాంటి లగ్జరీ బ్రాండ్స్‌పై ఆసక్తి ఉండే కస్టమర్లు ఈ తరహా ఆటో ఎక్స్‌పోలకు వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటున్నాయని గమనించిన నేపథ్యంలో ఈ సారా షోలో పాల్గొనరాదని నిర్ణయించుకున్నట్లు మెర్సిడెస్ బెంజ్ ఇండియా ఎండి సంతోష్ అయ్యర్ తెలిపారు. దానికి బదులుగా కస్టమర్లకు మరింత మెరుగైన అనుభూతిని అందించడంపై దృష్టిపెడుతున్నట్లు ఆయన వివరించారు. అటు స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్ సోల్స్ కూడా భారత్‌లో కొత్త ఆవిష్కరణలను ప్రవేశపెట్టడంపైనే ప్రాధాన్యం ఇస్తున్నామని వివరించారు. వేదిక చాలా దూరంగా ఉండడం, వ్యయాలు తడిసి మోపెడవుతుండడం వంటి అంశాలు ఆటో షోలో పాల్గొనడానికి ప్రతికూలాంశాలుగా ఉంటున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.